


ఆంధ్ర సచిత్రవార పత్రిక

13-2-70


40.పై.

[illegible]

ప్రతి సంవత్సరం ఆంధ్ర సచిత్ర వారపత్రిక సినిమా బాలట్ నిర్వహిస్తున్న విషయం పాఠకులకు తెలిసినదే. ఈ సంవత్సరం సినిమా బాలట్ నిర్వహణలో 'సింథాల్' టాయిలెట్ సబ్బు తయారుచేసే గోద్రెజ్ సోప్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు కూడా పాల్గొంటున్నారు

అంతేకాక బాలట్ నిర్వహణ మరింత ఆకర్షణీయంగా ఉండటానికని ఒక పోటీని కూడా నెలకొల్పడం జరుగుతోంది. పోటీలో నెగ్గినవారికి ఎన్నో బహుమతులు యివ్వబడుతాయి: వాటి వివరాలను ఈ పేజీలలో చూడవచ్చు. ఈ పోటీలో పాఠకు లందరూ ఉత్సాహంతో పాల్గొని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

ఆంధ్రసచిత్రవార పత్రిక సింథాల్ పోటీ



మొదటి బహుమతి 2000

రెండవ బహుమతి రూ 750

మూడవ బహుమతి రూ 500

ఇంకా ఆకర్షణీయమైన 25 కన్సొలేషన్ బహుమతులు

పోటీ నిబంధనలు

● ఈ పోటీలో పాల్గొనడానికి ప్రవేశరుసుము లేదు ఒకరు ఎన్ని ఎంట్రీలనైనా పంపవచ్చును కానీ ఒక పోటీదారునికి ఒక బహుమతికి మాత్రమే అర్హత ఉంటుంది ● ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంచికలలో ప్రచురించిన బాలట్ పత్రాన్నే ఉపయోగించాలి ● పూర్తిచేసిన ప్రతి బాలట్ పత్రంతో ఒక సింథాల్ సబ్బు (పెద్దది లేక మీడియం) రేపర్ని జతపరచి పంపాలి ● పోటీకి గడువు తేది 20-2-1970. ● గోద్రెజ్ సోప్స్ ప్రయివేట్ లిమిటెడ్, వారి వ్యాపార ప్రకటన సంస్థలు, ఆంధ్రసచిత్రవారపత్రికలలోని ఉద్యోగులు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు కారు ● న్యాయ నిర్ణేతల సంఘం ని

(మూడవ ఆట పేజీ చూడండి)

ఈ 25 కన్సొలేషన్ బహుమతులు పొందిన వారిలో పదిమందికి ఆంధ్రసచిత్రవారపత్రిక మూడు నెలలపాటు ఉచితంగా పంపబడుతుంది. మిగతా పదిహేను మందికి గోద్రెజ్ సబ్బులు, అలంకరణ సామగ్రిగల ఆకర్షణీయమైన బహుమతి పొట్లాలు అందజేయబడుతాయి.



తప్పక చూడండి!
B.కృష్ణారావు సమర్పించు
మిత్రా ప్రొడక్షన్స్
మళ్ళీ పెళ్ళి
దర్శకత్వం
సంగీతం
C.S.రావు.B.A.(Lit)
K.V.మహదేవన్
నిర్మాత: T.సూర్యనారాయణ
ఆంధ్ర: జ్యోతి పిక్చర్స్, సీడెడ్: జయలక్ష్మి పిక్చర్స్
నైజాం: ఉషా ఫిలింస్
JOTHEE


15
సార్లు
లండనుకు
LONDON

గమనిక

6-2-70 సంచికలోని 56వ పేజీలో 'కౌసల్య' సీరియల్ నవల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురితమైనట్లు పొరపాటున ప్రచురింపబడినది. 'కౌసల్య' సీరియల్ నవల ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురింపబడింది. పాఠకులు గమనించ కోరుతున్నాము. పొరపాటుకి చింతిస్తున్నాము.—సం॥

కథలు

"తీరని బాధ" కథ చదివాను. నిజంగా ఆ బాధ అనుభవించిన వాళ్ళకు కాని తెలియదు. ఇలా ఎంత మంది నిజ జీవితంలో బాధ పడుతున్నారో అనిపించింది.

ఉమారాణి గౌరిదేవి, క్రిష్ణవేణి,
కొక్కిరాపల్లి, యలమంచిలి.

* * *

ఈ వారం ఆంధ్ర సచిత్రవారపత్రికలో ప్రచురించబడిన కె. గౌరిసుందరి గారి "తీరని బాధ" కథ చదివాక నాకు ఉత్తరం వ్రాయాలనిపించింది. తల్లి మరణిస్తే అంటే పుట్టింటికి పంపవనే అత్తగారు గాని, భర్త గాని ఉంటారంటే ఎవ్వరూ నమ్మలేరని నేననుకోను.

కాపుగంతి నాగేశ్వరరావు గారి "ఆశ" వాస్తవానికి దూరంగా ఉండి, ఎంతో రమ్యంగా ఉండి మనల్ని అలరించలేదు.

రంగనాథకుమార్, సిర్పూర్.

వ్యాసాలు

"కథా—చిత్ర కథ" చిత్రంలో తెలంగాణా సమస్యకి సంబంధించిన పాట గురించి చదివాను.

ఉత్తరాలు

(30-1-70 ఆం. స. వా. ప.) చదివాను.

సమైక్యతని బలపరిచేపాట 'ఆంధ్ర' ప్రాంతంలో మాత్రం చూపించటం దురదృష్టకరం.

ఎందుచేతనంటే, ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ఎంత తీవ్రమయినదో, తెలంగాణా ప్రాంతం ప్రజలలో ఎంత సంచలనం ఏర్పడిందో ఆంధ్రప్రాంతం వారికి చాలా మందికి తెలియదు. ఇదంతా ఎప్పుడో తగ్గిపోతుందనే అపోహ ఉంది. విడిపోతామనేవారితో సమైక్యత గురించి మాట్లాడితే వారు మరీ వెర్రెక్కుతారు. 'అన్యాయాల, మిగుళ్ళ' పరిమాణాలు తదనుగుణంగా పెరిగిపోతాయి!

ప్రత్యేక తెలంగాణా వచ్చిన తర్వాత కూడా తెలంగాణావారు తెలుగు సినిమాలు చూడటం పూర్తిగా మానరు (హిందీ సినిమాల ప్రాముఖ్యత మరింత పెరిగినప్పటికీ)

నేటి పరిస్థితులలో సమైక్యతకోసం ప్రచారం చెయ్యటం వ్యర్థం.. ఆంధ్రప్రాంతంలో మాత్రం చెయ్యటం ప్రమాదకరం, అవమానకరమూ కూడా ..

(ఆంధ్రాభిమాని)
(మదరాసు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 13—2—'70

శ్రీ సౌమ్యనామసం॥ మాఘ శు॥ అష్టమి శుక్రవారం

సంపుటము : 63 సంచిక : *22*

స్థాపితము.
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	**26.00**
6 మాసముల చందా	**13.00**
3 మాసముల చందా	**6.50**

విషయానుక్రమణిక

ముఖచిత్రం.
'అక్కాచెల్లెలు' లో నాగేశ్వరరావు


ఓహో
పాలిచ్చేది ఏడ్చేవాళ్లకే నన్నమాట..!
పంజాబ్
పంజాబ్ ని సంతృప్తి పరిస్తే హర్యానా ఎగిరిపోతుంది
బలవంతం!
కాంగ్రెసు రాజకీయ నాయకులు
జెక్ లో రష్యాకి అనుకూల వ్యక్తి ఎన్నిక
జెక్ ప్రజాస్వామ్యం శవపేటిక మీద
జెక్ ప్రజాస్వామ్యం

20వ రిపబ్లిక్ దినోత్సవాలు: దేశపరిస్థితి

భారతదేశం 20వ రిపబ్లిక్ దినం ఉత్సవాలు జరుపుకుంది. ఈ సందర్భంలో 'సెల్యూట్' తీసుకున్న రాష్ట్రపతి తన పరంపరలో నాలుగవవారు... వారికి స్వాగతం చెప్పిన ప్రధానమంత్రి తన పరంపరలో మూడవవారు.

భారతదేశం మొదటి రాష్ట్రపతిగా బాబూ రాజేంద్రప్రసాద్ ఉండటానికి శ్రీ నెహ్రూ ఇష్టపడ లేదని అందరికీ తెలుసు. సిలాసీలో జరిగిన ఒక సభలో బాబూజీ గారిని ఎన్నుకుని తర్వాత 10 సంవత్సరాలా అయినని శ్రీ నెహ్రూకీ, దేశానికీ జంటుట్నదం జరిగింది. కాని పండిత నెహ్రూ తన ఓటమిని సహృదయంతో స్వీకరించారు. సహృదయంతో స్వీకరించే గొప్పదనం ఆయనకి ఉంది. ఆయన కీర్తి అంతర్జాతీయమయినది. ఒక రాష్ట్రపతి ఎన్నిక వల్ల ఆ కీర్తికి వచ్చే పెద్ద నష్టం ఏదీ ఉండదని ఆయనకి తెలుసు. ఈ విషయమును, ఎందరో ఎంతో రాశారు. విస్తృతంగా ఎందరో పత్రికారులు ఇంకా రాస్తున్నారు.

నెహ్రూ — గాంధీ

పోయిన సంవత్సరం గాంధీ శతజయంతి ఉత్సవం. ఈ సంవత్సరమే కాంగ్రెసుపార్టీ రెండుగా చీలిపోయింది. ఈ చీలికకి కారకులు గాంధీ పేరు ధరించే ఒక నెహ్రూ కుటుంబ వ్యక్తి. అధికార యుద్ధంతో బాటు అస్థిరమైన పరిస్థితి కూడా ప్రారంభం అయింది.

ప్రధానమంత్రిగారు కొన్ని రాష్ట్రాలని పర్యటిస్తున్నారు. ఈ రాష్ట్రాలలోని ప్రభుత్వాలు ఎన్నికల ద్వారా ఏర్పడినవి. ప్రధానమంత్రి అను గ్రహం వల్లకాదు.

బెంగాలు?

నాకు స్వాతంత్ర్యం ఒక చెంప—సి. వి. గుప్తని పదకొండుగంటలు అనీ, మరొక చెంప—పదకొండుటంలో ఆయనకి ఆశక్తి లేదనీ, అంటున్నారు. అయితే, శ్రీ గుప్త మీద వారు మొదలుపెట్టిన యుద్ధం యొక్క అర్థం ఏమిటి?

వారు గుజరాత్ కూడా వెళ్ళారు. మొత్తం మీద గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లో రెండూ శాంతి భద్రతలు నెలకొన్న రాష్ట్రాలే. కేరళలో పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్నటువంటి అంతర్యుద్ధం లేదు. పశ్చిమబెంగాల్‌లో జీవితం, ఆస్తి రెండూ అపాయంలో ఉన్నాయి. పోలీసువారు తటస్థంగా చూస్తూ ఉండగా సి. పి. ఎం. ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ మీద కొందరు విద్యార్థులు దెబ్బ తీసుకున్నారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు తెలియని పక్షంవారు. వీరు ముఖ్యమంత్రి శ్రీ ముఖర్జీకి రాసిన ఉత్తరంలో మాజీ గవర్నరు శ్రీ ధర్మవీరాకి పట్టిన గతిని గురించి ఎంతో గర్వంగా చెప్పుకున్నారు... ఇది ఒకవిధంగా ప్రధానమంత్రి మేడమ్ గాంధీకి మందలింపే. ఎందుకంటే, కొత్త గవర్నరు శ్రీ ధవన్‌ని నియమించింది. వీరే శ్రీధవన్ పదవి స్వీకరణ ముందు కాంగ్రెసు వారికన్నా కమ్యూనిస్టులే ఎక్కువ నిజాయితీ కలవారన్నారు. కాంగ్రెసు పార్టీ నాయకు లెవరు? ప్రధానమంత్రే!

శ్రీ బాసు రాజ్యాంగాన్ని ఉదహరిస్తూ ముఖ్యమంత్రి కూడా తక్కిన మంత్రులతో సమానమయిన వారేనని, 'మొదటివారుగా' ఉండటమే వారి ప్రత్యేకత అనీ అన్నారు.

ఈ సిద్ధాంతాన్ని ఖండిస్తూ, శ్రీ ముఖర్జీ ఏడు పేజీల ఉత్తరం ఒకటి రాశారు. అంతేకాక, తమ ప్రభుత్వం 'ఐక్య సంఘటన' అనే మిషతో ఈ సమానత్వాన్ని కూడా తగ్గిస్తున్నారని అదే ఉత్తరంలో రాశారు.

రాజ్యాంగంలోని సూత్రాలని ఉదహరిస్తూ, శ్రీ ముఖర్జీ ముఖ్యమంత్రి మంత్రివర్గానికి నాయకులన్నారు. అందరు మంత్రులూ సమానులు కారన్నారు.

శ్రీ బాసు "ప్రభుత్వం నిర్వహణలో నాయకత్వం ఒక పార్టీకి మాత్రం ఒప్పచెప్పబడలేదు, అన్నారు. ఒక్కొక్క పార్టీ అధికార కర్తవ్యాలు దాని హద్దులూ స్పష్టంగా నిర్వచించబడ్డాయన్నారు ఏ ఒక్క మంత్రీ తాము ఎక్కువ అనటానికి, వీలు లేదన్నారు. ముఖ్యమంత్రి తమకి సంబంధించని వ్యవహారాలలో జోక్యం చేసుకోకూడదన్నారు. ఈ సిద్ధాంతాలని ఖండిస్తూ శ్రీ ముఖర్జీ, "ఈ వాదాన్ని స్వీకరించినట్లయితే రాజ్యాంగమే నాశనం అవుతుంది." అన్నారు. ఐక్య సంఘటన ప్రభుత్వం నిర్మాణం జరిగినప్పుడు ముఖ్యమంత్రి హోదా ఎటువంటిదో తేటతెల్లంగా చెప్పబడిందన్నారు.

14 ముఖ్యమంత్రులు

"ఈ వాదం అర్థం ఏమిటి? 14 పార్టీలు కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేస్తే ముఖ్యమంత్రి ఉండటానికి వీలులేదు. లేదా 14 మంది ముఖ్యమంత్రులు ఉండాలి. అంటె (మీరు చెప్పిన దాని ప్రకారం) ఐక్య సంఘటన ఏర్పాటు ఫలితంగా రాజ్యాంగం సవరణ జరిగిందన్న మాట, ముఖ్యమంత్రి పదవి రద్దు అయిందన్న మాట. భారతదేశం రాజ్యాంగాన్ని సవరించటానికి మీరు కొత్త పద్ధతిని చెప్తున్నారు. కొందరు పార్టీలు కలిసి ఐక్య సంఘటన ప్రభుత్వం ఏర్పాటుచేస్తే రాజ్యాంగంలో భాగం 163 తనంతట తానే రద్దు అయిపోయి ముఖ్యమంత్రి పదవి కూడా ఉండదన్న మాట." అన్నారు శ్రీ ముఖర్జీ తమ ఉత్తరంలో.

"ఈ వాదాన్ని స్వీకరించటం కష్టం. చరిత్రలో ఇది మొదటి ఐక్య సంఘటన ప్రభుత్వం కాదు. కాని, ఇటువంటి విచిత్రమయిన వాదాన్ని ఎవరూ ప్రతిపాదించలేదు. 1940 లో శ్రీ చర్చిల్, బ్రిటన్‌కి ప్రధానమంత్రి అయినప్పుడు వారిది ఒక ఐక్య సంఘటనే కాని ఏ పార్టీ వారూ 'ఆయన, మనవారు కారు' అనలేదు. ఇంకా కొన్ని దేశాలకి సంబంధించిన ఉదాహరణలు కూడా ఇవ్వగలను....

"ఐక్య సంఘటనలో పార్టీల అధికార కర్తవ్యాలు పూర్తిగా పరిమితం అవుతాయన్న మీ వాదం సరయినది కాదు. కొంత దాకా పరిమితంగా ఉంటాయి కాని పూర్తిగా కాదు. ప్రతి మంత్రి కర్తవ్యం (లేక కర్తవ్యాలూ) పరిమితం అయి ఉంటాయి కాని అందరి మీద అధికారమూ ముఖ్యమంత్రిదే.. పరిపాలకుల నాయకుడు ముఖ్యమంత్రే. ఐక్య సంఘటన ప్రభుత్వం ఏర్పరచిన ఒప్పందం జరిగినప్పుడు ముఖ్యమంత్రి పదవి రద్దు కాలేదు. రద్దు కాకపోను సరికదా 14 పార్టీలు కలిసి ఏర్పరచిన ప్రభుత్వంలో ఈ పదవి మరెంత ముఖ్యమయినది అవుతుంది..

ముఖ్యమంత్రి హక్కు

"ముఖ్యమంత్రికి చెందని శాఖ దేనిలో నయినా కలగజేసుకోవటానికి హక్కు లేదని మీ వాదం. రాజ్యాంగం ఈ వాదం నిజం కాదని నిరూపిస్తోంది. భాగం 163 ప్రకారం గవర్నర్ ప్రతి మంత్రినీ ముఖ్యమంత్రి సలహా మీదనే నియమిస్తాడు. ఏ మంత్రి శాఖనయినా తీసివేసే హక్కు ముఖ్యమంత్రికి ఉంది. శాఖ (పోర్ట్‌ఫోలియో) మార్చే హక్కు ఉన్నప్పుడు ఆ శాఖలో విషయాన్ని గురించి కలుగజేసుకునే హక్కు ముఖ్యమంత్రికి ఉండాలి. ఇదంతా శ్రీ ముఖర్జీ ఉత్తరం నుంచి తీసిన పాఠమే.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "ఐక్య సంఘటన ప్రభుత్వంలోని పార్టీలు చేసుకున్న ఒప్పందాలు ఈ రాజ్యాంగంలోని అతిముఖ్యమయిన భాగాలని రద్దు చెయ్యాలనే ఉద్దేశంతో చేసుకుని ఉండవు. ఎందుకంటే, ఇది రాజ్యాంగ విరుద్ధం, ద్రోహకరం, న్యాయవిరుద్ధమయిన ఉద్దేశం అవుతుంది. అందుచేతనే, ఈ ఒప్పందాన్ని వ్యాఖ్యానించేటప్పుడు రాజ్యాంగానికి అనుగుణంగా కాని స్వభావానికి విరుద్ధం కాకుండా, అందులోని ముఖ్యాంశాలకి విరుద్ధం కాకుండా వ్యాఖ్యానించాలి. ఈ ఒప్పందం కింద వివిధ శాఖలని ఐక్య సంఘటనలోని వివిధ పార్టీల వారికి పంచారు" ప్రతి పార్టీ ప్రతినిధి ఒప్పందంలో ఇవ్వబడిన అధికారాన్ని న్యాయబద్ధంగా వినియోగించాలని తెలుస్తూనే ఉందని శ్రీ ముఖర్జీ

అన్నారు,

"ఒప్పందం భంగం అయినప్పుడు దానికి తగిన చర్యలకీ, సర్దుబాట్లకీ వీలు ఉండటం సామాన్యం. కాని, ఒకపార్టీ లేక ఆ పార్టీకి చెందిన ఒకమంత్రి ఒప్పందాన్ని భంగం చేసినప్పుడు, తన అధికారాన్ని దుర్వినియోగం చేసినప్పుడు ఏమి చెయ్యాలో ప్రత్యేకంగా పేర్కొనటం కష్టం. ఇటువంటి లోటుని రాజ్యాంగాన్ని అనుసరించి తీర్చాలి ఒప్పందం భంగం అయినప్పుడు మంత్రి వర్గానికి నాయకుడయిన ముఖ్యమంత్రి ఊరికే ఉండలేదు అయిక్య సంఘటన శ్రేయస్సుని మనస్సులో ఉంచుకుని, ఏ పార్టీకి చెందిన మంత్రి చేతా (తనపార్టీ అయినాసరే) అధికార దుర్వినియోగం లేకుండా, రాజ్యాంగానికి ద్రోహం జరగకుండా, రాజ్యాంగానికి అనుగుణంగా ఉండే ప్రభుత్వం నడిచేట్లు చూసే బాధ్యతని తన మీదవే వేసుకుంటాడు మీ వాదాన్ని అంగీకరించినట్లయితే అది రాజ్యాంగానికి ద్రోహం తలపెట్టే ప్రతి పార్టీకీ, అయిక్య సంఘటనకి స్పష్టించిన ఒప్పందాన్ని చెడగొట్టటానికి వీలు అవుతుంది."

బాసు—మొరార్జీ

శ్రీ ముఖర్జీ వేసిన ప్రశ్నలు కేంద్రప్రభుత్వానికి, కూడ వర్తిస్తాయి రాజ్యాంగం ప్రకారం ప్రధాన మంత్రి తక్కిన మంత్రులతో కేవలం సమానులు కారు. వారికి నాయకులు ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి—వీరి సలహా మీదనే మంత్రులు నియమించబడుతారు. కొంతకాలం క్రితం శ్రీ మొరార్జీదేశాయి వద్ద ఆర్థికశాఖని నిర్మొహమాటంగా ప్రధానమంత్రి తీసుకొనటం గమనించ తగ్గది. మేడమ్ గాంధీగారు చేసినట్లే శ్రీ ముఖర్జీ కూడా శాఖలని ఎందుకు మార్చరాదు? బాబూ జ్యోతిబాసు శాఖని ఎందుకు వశం చేసుకొనరాదూ? గవర్నర్ ధవన్ శ్రీ ముఖర్జీ మాట వింటారా, అంటే అది వేరే సంగతి. శ్రీగిరి మేడమ్ గాంధీగారు ఆజ్ఞాపించినట్లే నడుచుకున్నారు రాజ్యాంగాన్ని గౌరవించినట్లయితే నివారి. కాని, శ్రీ బాసు కమ్యూనిస్టు, శ్రీ ముఖర్జీ కాంగ్రెసువాది, శ్రీధవన్ ప్రకారం కాంగ్రెసు వారికన్నా కమ్యూనిస్టులే మంచివారు. ఇక రాజ్యాంగం సాఫీగా పని చేసేది ఎలాగ?

ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లో పర్యటించి ప్రధాన మంత్రి తమ వర్గం కాంగ్రెసువారికి మద్దతు ఇచ్చారు. పశ్చిమబెంగాల్‌లో ఇంకా పర్యటించలేదు.

ఉత్తరప్రదేశ్ వెనుకబడి ఉండటానికి శ్రీ సి బి. గుప్త కారకులు అన్నారు. గుజరాత్ పట్ల ద్వేషం చూపిస్తున్నారనటం నిజం కాదన్నారు.

శ్రీ గుప్త బాధ్యత


శ్రీ గుప్త ఉ. ప్ర ముఖ్యమంత్రి అయి ఎక్కువ కాలం కాలేదు. ఆ రాష్ట్రం మొదటి ముఖ్యమంత్రి

(63వ పేజీ చూడండి)

జోడెద్దుల కుమ్ములాట

జోడెద్దులు కుమ్ముకుంటున్నవి
కాడి విరిగేటట్టు
బండి ఒరిగేటట్టు
బండిలోని ధాన్యం బస్తాలు
బజారులో చెరిగేటట్టు.
ఆసామి మొత్తుకుంటున్నాడు
అదమాయించి చూస్తున్నాడు
పంట ఇంటికి చేరేదాకా
పదిలంగా పొమ్మని
కాళ్ళూ కడుపులూ పట్టుకున్నాడు
తోకలూ మూపులూ నిమురుతున్నాడు.
మొండికేసినవి జోడెద్దులు
మండు టెండలో పిడిగుద్దులు.
శపథాలు సీత్కారాలు
దురహంకారాల ఫూత్కారాలు.
ఆసామి మాటల్ని
వసేమీ ఆలకించేటట్టు లేవు.
ఎక్కుపెట్టిన కొమ్ముల్ని
ఏమాత్రం దించేటట్టు లేవు.
డీడీ డీడీ డీడీ
మందలించే నాథుడేడీ?
ఐనా బొత్తిగా కొత్త కాదు
ఈ కుమ్ములాట
ఒక్క రోజున ఊడిపడలేదు
ఈ కీచులాట.
తరతరాలుగా వుంది
నరనరాల్లో జీర్ణించింది.
పుర్రెతో పుట్టింది
పుడకలతో గాని పోదు.
దంకెల హోరు శ్రుతిమించింది
లంకె పుటుక్కుమని తెగిపోయింది.
మెడలమీద మిగిలింది విరిగిన కాడి.
నడి బజారులో ఒరిగింది ధాన్యం బండి.

—డా॥ సి. నారాయణరెడ్డి



క్షేమేంద్రుని బృహత్కథా మంజరి

వీరవరుని గుప్తసాహసం

అనువాదం: తిరుమల రామచంద్ర

త్రివిక్రమసేనుడు అట్టహాసం చేస్తున్న వేతాళుణ్ని మళ్ళీ చెట్టుకొమ్మమీదనుంచి దింపి భుజంమీద వేసుకొని, మౌనంతో అడుగులు వేయసాగాడు. క్రమంగా వేగంతో నడిచేవాడు భుజంమీద ఉన్న వేతాళుడు ఇలా అన్నాడు :

'క్షితిపతీ, నీవంటివానికి కూడా కలిగే మోహం? మోహం నీ మనసులో విజృంభిస్తున్నది. మోహం లేకపోతే ఆ దుష్టుడయిన శ్రమణుని సంబంధంతో ఈ శ్మశానభూమికి వచ్చేవాడివా? మనం చాలదూరం వెళ్ళాలి. వినోదంగా నడక సాగడానికి ఈ కథ చెబుతాను, విను యథాలాపంగా చెప్పే మాటలు అనాయాసంగా లభించిన పాథేయం వంటివి.'

శోభావతి అనే పట్టణం వుంది. అది సంపదలకు నిధానం. భూదేవికి రత్నాల ఒడ్డాణంలాగ అనర్ఘరత్నాలతో విరాజిల్లేది. దానిని శూద్రకుడనే భూపతి ఏలేవాడు. అతడు గొప్ప యశస్వి, అతని పరాక్రమగాథల ముందు భార్గవాదుల పరాక్రమకథలు తీసికట్టు. అసి నల్లని ఖడ్గలత, అతని ప్రతాపాగ్ని పొగ తీగలాగ భ్రాంతి కలిగిస్తూ శత్రువుల కళ్ళనుండి నీరు కురిపించేది. కర్పూరంలాగ తెల్లనయిన అతని దండకు రత్నాల దండ కడియం వుంది. దానిని చూడగా, భూమి శేషుడనే భ్రాంతితో వచ్చి కూర్చున్నాడా, అన్నట్టు వుంది. అతని మనస్సు చతుర్గుణ సముపేతమయిన గొప్ప బలానికి నెచ్చెలి. అతని ఐశ్వర్యం త్యాగయుక్తమయింది. అతని పరాక్రమం సాటిలేనిది.

అతని భార్యపేరు సోమప్రభ. ఆమె లావణ్యామృతశాలిని. ఆమె మనస్సు కలువల కొలనులాగ ఆహ్లాదకరమయినట్టిది. ఆమె అంటే రాజుకు చాల ప్రీతి.

ఒకమారు అతడు రెండవ ఇంద్రుడిలాగ కొలువుతీరి వుండగా, ప్రతీహారి తలమీద అంజలి ఘటించి, 'దేవా మాలవదేశంనుంచి ఒక వీరుడయిన బ్రాహ్మణుడు ద్వారం వెలుపల వేచి వున్నాడు. అతడు మహాబలవంతుడుగా కనిపిస్తున్నాడు కత్తి అతనికి నెచ్చెలిలాగ కనిపిస్తున్నది. పేరు వీరవరుడు. మీ సేవకోసం మీ దర్శనం కోరుతున్నాడు' అని మనవి చేశాడు రాజు సరే ప్రవేశపెట్టు అన్నట్టు కనుబొమలు కదిలించి ముద్దలి ఇవ్వగానే, రాజసింహుని గుహవంటి ఆ సభలో అతనిని ప్రవేశపెట్టాడు.

వీరవరుడు రాజును దర్శించాడు. రాజు తెల్లటి వస్త్రాలు ధరించివున్నాడు. అది చూడగా, పాలసముద్రపు తరగల మధ్య వున్న మందరగిరి అనిపించింది. ఆయన తెల్లటి తలపాగా జయలక్ష్మి అట్టహాస

మెరిపించింది. ఆ అట్టహాసం ఆకాశంలో వ్యాపించిన యశస్సును ఇనుమడింపజేస్తున్నట్టు తోచింది. ఉష్ణీషానికి అలంకరించిన నీలాల కాంతి తరగలు తరగలుగా దూరప్రాంతాల వరకు వ్యాపించింది. దానిని చూడగా నాలుగు దిక్కుల లోను వున్న రాజులముఖాలకు మసి పూస్తున్నదా అనిపించింది. చెక్కులమీద నల్లని అలకలు పడుతున్నాయి; కదలాడుతున్నాయి. అవి రణశీలలతో కలిగిన లోహాంచమని అనిపించింది. తారహారాలతో బంగారు సింహాసనంపై కూర్చున్న ఆ రాజు తారకాహారాలతో అమావాస్యనాడు చంద్రమండల సహితుడయిన మార్తాండుని లాగ కనిపించాడు. పాదాలు ఇంద్రనీలాల పాదపీఠంపై ఉంచుకున్నాడు. దానితో కరాళ కాళీయనాగుని తలపై పాదాలు పెట్టిన కృష్ణునిలాగ కనిపించాడు.

వీరవరుడు మహీపతిని చూచి, తన పేరు మొదలయినవి చెప్పి, నమస్కరించి, 'దేవా, ఈ ఖడ్గమే సహాయంగా మీ సేవ చేయాలనే ఉన్నతాశయంతో వచ్చాను. నాకు ఐదువందల రూపాయలు వేతనం ఇప్పించండి. భార్య, పుత్రుడు, పుత్రిక– ఇది నా పరివారం', అని విన్నవించాడు

రాజు దానికి అంగీకరించి 'ఇంత ధనంతో ఏమి చేస్తాడో కనిపెట్టండి' అని చారులకు రహస్యంగా ఆజ్ఞాపించాడు.

చారులు అలాగే చేశారు. వీరవరుడు రెండువందలరూపాయలతో హరిహరులకు పూజాభిషేకాలు చేశాడు. రెండువందల రూపాయలు బ్రాహ్మణులకు, పేదలకు దాన మిచ్చాడు మిగిలిన వంద ఇంటిలో వెచ్చాలకు ఇచ్చాడు రాజద్వారంలో పగలు, రాత్రి సోమరితనం లేకుండా కాపలా ఉన్నాడు— ఈ సంగతిని చారులు రాజుకు తెలిపారు.

చారులవల్ల ఈ సంగతి విని రాజు ఆశ్చర్యపడ్డాడు. ఇతడు రత్నం వంటి వాడు. ఇతనికి నిజంగా పృథివి అంతా మూల్యమే—అని అనుకున్నాడు.

వర్షాకాలం వచ్చింది. ఆకాశాన్ని మేఘాలు కమ్ముకున్నాయి కరాళమయిన కాలుని మహిషం ఆవేశాన్ని ఆక్రమించి పట్టింది. ఎగురుతున్న కొంగలు తెల్లటి పుర్రెముక్కలుగానో, మెరుపులు చితిమంటలుగాను శ్మశానమే దిగివడిందా అన్నట్టు భయంకరమయిన దుర్దినం. మేఘాలనే పిశాచాలు పరస్పరం కుమ్ములాడుతూ గర్జిస్తూ పళ్లు కొరుక్కోగా, ఆ పళ్లు ఊడిపడుతున్నట్టు వర్షధారలు పడుతున్నాయి. దూరంగా పడుతున్న వర్షధారలు మంచు శలాకలు అయి దిక్కులను బిగించివేస్తున్నట్టు ఉంది జనసంచారం శూన్యమయి, కల్పాంతం దాపురించింది అన్నట్టుంది.

అలాటి దుర్దినాలలో ఒకరాత్రి రాజు సుధాధవళమయిన మేడలో ఉన్నాడు. 'సింహద్వారంలో ఎవరక్కడ?' అని గట్టిగా పిలిచాడు.

'దేవా, నేను, వీరవరుణ్ని. ఏమి ఆజ్ఞ?' అని వీరవరుడు మనవి చేశాడు.

రాజు మరల అర్ధరాత్రి సమయంలో అలాగే పిలిచాడు. వీరవరుడు ఆ సమాధానమే చెప్పాడు

అప్పుడు రాజుకు మేఘ రాక్షసులు చంద్రుణ్ని కప్పివేయగా రజనీకాంతే విలపిస్తున్నదా అన్నట్టు పెద్ద రోదన ధ్వని వినబడింది. 'హా నాథా! కమలాదేవి విలాసాలకు ఆలయమైన కమలవంటి విశాలనేత్రుడా! హా! ప్రచండ దోర్దండ ఖండిత అరాతిమండలా! హా! దిక్కులనే కామినులకు కర్ణావతంసమయిన కీర్తి కలవాడా!' అంటూ ఏడుపు వినబడింది.

రాజు ఆ విలాపం విని 'ఎవరక్కడ?' అని మరొకమారు ప్రశ్నించాడు 'నేనే నండి' అన్నాడు వీరవరుడు 'ఎవరు ఏడ్చేది? కనుక్కో' అన్నాడు రాజు.

సంతతధారగా వర్షం కురుస్తున్న ఆరాత్రి ఆ వీరవరుడు ఆ ఏడుపు ఎక్కడి నుండి వస్తున్నదో కనుక్కోడానికి వెతుక్కుంటూ బయలుదేరాడు రాజుకూడా అతనివెంట అతనికి కనిపించకుండా ఖడ్గహస్తుడై బయలుదేరాడు. వానతుంపరలు అతని ముఖంమీద పడుతుంటే, నక్షత్రాలు చంద్రుడనే భ్రాంతితో ముద్దు పెట్టుకుంటున్నట్టు అనిపించింది. అతని మెడలోని ముత్యాలహారాలను అనుసరించే వర్షధారలు అతనిచేతి కత్తిమీదపడి, నీటి బిందువులు అంటుకున్నాయి. అది ఏనుగు కుంభస్థలాన్ని భేదిస్తే అంటుకున్న ముత్యాల సొగసును చేకూర్చింది.

వీరవరుడు ఆ ఏడుపుధ్వనిని అనుసరించే వెళ్లాడు అక్కడ ఒక స్త్రీ కనిపించింది. 'ఏమిటమ్మా నీ దుఃఖానికి కారణం?' అని ప్రశ్నించాడు.

ఆమె తామరకొలను మధ్యలో అతనికి కనబడకుండా ఉంది. కలహంసలకు మాటల తియ్యదనం నేర్పుతున్నదా అన్నట్టు మాట్లాడింది: 'నేను శూద్రక మహీపతి పెద్దభార్యను అతడు నేటికి మూడవనాడు ఆయుష్షు పూర్తయి స్వర్గానికి వెళ్లుతాడు అందుకోసమని ఏడుస్తున్నాను ఆదివరాహుని కోరలమీద ఎంత సుఖంగా ఉన్నానో అలాటి విలాస సుభగసుఖం ఆయన భుజాల పడకపై పొందాను. ఆ సుఖం చాలకాలం లేకపోయిందే అని చింతపడుతున్నాను '

వీరవరుడు ఆ మాటలు విన్నాడు అంజలిఘటించి 'దేవీ, ఈ క్షాత్రపాలుణ్ని రక్షించడానికి ఉపాయమేమైనా ఉందా? చెప్పమ్మా' అని కోరాడు.

ఆ పృథ్వీమాత అన్నది: —'ఉంది నీవు నీ పుత్రుడు శక్తిధరుణ్ని చండికాదేవికి బలియిస్తే సాధ్యమవుతుంది. నీవే ఆ బాలుని తలనరికి సమర్పించాలి అప్పుడు రాజు బ్రతుకుతాడు'

వీరవరుడు, ఆ మాటలు విని ఆరాత్రే తన యింటికి వెళ్లాడు రాజు అతనికి కనిపించకుండా వెంట వెళ్లాడు ఆశ్చర్యపడుగా వీరవరుడు ఇల్లు చేరి తన భార్యను పిల్లవాడిని మేల్కొల్పాడు పృథ్వీదేవి చెప్పిన మాటలను వారికి స్పష్టంగా సంకోచించకుండా చెప్పాడు

ఆ మాటలను బాలుడు శక్తిధరుడు విని సంతోషించాడు. 'ప్రభువును రక్షించడానికి వినియోగపడుతున్నాను. ఎంత ధన్యుణ్ని ప్రభువు అన్నం తినే వారికి ప్రభుప్రయోజనం మరణించడం పండుగ. నిజమయిన భృత్యులు తమ దేహవిక్రయానికి ఇలాటి మూల్యమే ఎదురుచూస్తారు?' అని ఆ బాలుడన్నాడు

వీరవరుడు తన కుమారుణ్ని భుజం మీద కూర్చోబెట్టుకున్నాడు. వెంట కుమార్తె, భార్య వచ్చారు చండికాలయానికి బయలుదేరారు.

...బృహత్కథామంజరి

దేవాలయంలో దీపాలు వెలుగుతున్నాయి. వాటి పచ్చని కాంతిలో యోగినీగణం ధ్యానపరాయణమయి ఉంది. వీరవరుడు తన పుత్రుని తల బలియిచ్చి, 'రాజుకు శ్రేయస్సు చేకూరుగాక!' అని ఎలుగెత్తి అన్నాడు.

చండికాదేవి అతని త్యాగానికి సంతోషించింది. నేను సంతృప్తి పడ్డాను. రాజకుమారి వంద సంవత్సరాల ఆయుస్సు కలిగింది.' అని ఆకాశంలో చండికాదేవి మాట వినబడింది.

భూమిపతి ఇదంతా మరుగునుంచే చూచాడు. ఆకాశవాణి మాటలూ విన్నాడు. ఆశ్చర్యపడ్డాడు. 'ఆహా ఎంత ధైర్యం! ఎల్లలులేని ధైర్యం! ఈ బ్రాహ్మణుడు ఎంతగొప్ప సత్యశాలి!' అని అనుకున్నాడు.

రాజు ఇలా అనుకుంటూండగానే, ఆ వీరవరుని కుమార్తె వీరమతి, అన్న బలి కావడం చూచి వెంటనే మరణించింది. వారిద్దరినీ దహనం చేయడానికి రగిల్చిన చితిలో అతని భార్య పడి మరణించింది. ఆమె ధర్మవతి, తన సంతాన మరణ శోకం సహించలేక పోయింది. చితిలో పడి ప్రాణాలు కోల్పోయింది.

వీరవరుడు తను ధన్యుడయ్యానని తలచాడు. తనను దుర్గాదేవికి ఉపహారంగా సమర్పించుకొందామని దేవిని ఇలా స్తుతించాడు: 'దేవీ నీకు జయమగుగాక! నీవు జగజ్జనని జరామరణకారిణి. యుద్ధంలో దైత్యరాజుల హృదయపద్మ విదారిణి. నీ నోరు పాతాలబిలంవలె వెడల్పయినది. నీవు ఒక్క కేక పెట్టే వేళకు బ్రహ్మాండాలు భయంతో వడికి పోతాయి. నీవు తాండవం చేస్తుంటే వీచే ఉద్దండ ప్రచండ వాయువాయుపుకు కొండలు ఊగిసలాడుతాయి. నీ మెడలోని కంకాళమాలల రాపిడికి నీ నాగకుండలాలు కదులుతూ భయం కలిగిస్తుంటాయి. నీవు దానవుల హృదయకమలాలను తెంపి దండ గూర్చి అలకరించుకుంటే వాటి రక్తంతో నీచేతి విలాసపారిక మునిగి, తడిసి ఆనందిస్తుంది. నీవు రాక్షసులను సంహరించినప్పుడు ఎగసిన రక్తంతో అకస్మాత్తుగా సంధ్యాకాలమయినట్టు కాగా, భూత భేతాళులు మదించి నాట్యం చేస్తారు. నీ విద్యుత్కత్తి నల్లటి కాంతులకు దిగంతరాలు నల్లనవుతాయి. మహిషాసురుణ్ణి సంహరించి, వాని చర్మాన్ని కప్పుకొన్నావు. నీకు జయం కలుగనీ.

వీరవరుడు దేవిని ఇలా స్తోత్రం చేసి తన కత్తితో శిరస్సు నరుక్కొని, దేవికి నివేదించాడు. ఇంతటిసాహసంచేసిన ఆ సత్యసముద్రుడు భూమి మీద పడిపోయాడు.

రాజుకు ఈ గొప్పపనులు చూచి ఆశ్చర్యోత్సాహంతో దేహం గగుర్పొడిచింది. 'ఇలాటి భృత్యుడు లేని సంపద, జీవితం ఏం చేయను? దేవి నా జీవితంతో ఈ వీరవరుడు సకుటుంబంగా బ్రతుకనీ!' అని అంటూ సర్రున ఒరనుంచి కత్తి దూసి తల నరుక్కోబోయాడు

అప్పుడు దేవి సాక్షాత్కరించి, 'నాయనా, ఇంతటి సాహసం చేయవద్దు. నీ మహిమవల్ల, నా వరంవల్ల ఈ వీరవరుడు వెంటనే సకుటుంబంగా బ్రతికి లేవనీ!' అని అనుగ్రహించింది.

వీరవరుడు సకుటుంబంగా బ్రతికి నిలబడ్డాడు. రాజు వారు అందరూ జీవించే లోపుగా, వారికి కనిపించకుండా తన అంతఃపురానికి తిరిగివెళ్లాడు.

వీరవరునికి ఆశ్చర్యం కలిగింది. కుటుంబసమేతంగా ఇంటికి తిరిగి వెళ్లాడు. వారిని ఇంట్లో విడిచి రాజద్వారం చేరుకొన్నాడు.

రాజు అంతఃపురం చేరిన తర్వాత,

డాక్టర్ శబుప్ల

కాల్షియమ్ స్వభావాలలో ఒకటి

కాల్షియం మత్తుమందులాగ ఉపశమనం ఇస్తుంది, తెలుసా?

ఈ లోహం దేహంలో తక్కువ అయితే బెరుకుగా ఉండవచ్చు, చికాకు హెచ్చు కావచ్చు. బాగా తక్కువ ఐతే



మూర్ఛరోగం వంటి లక్షణాలు కనిపించవచ్చు.

కాల్షియం లేకపోతే గాయం నెత్తురు కారటం ఆగకపోవచ్చు. బొమికలు మెత్తపడి పోవచ్చు. ఒక ఎముకలోని కాల్షియమ్‌తీసివేస్తే అది తాడులాగ మెత్తపడి పోతుంది.

పాలు, అందులోనుంచి తయారయిన వస్తువులు—వీటిలో కాల్షియమ్ అధికం. కాని మాంసకృత్తులలోనే ఇదిఎక్కువ. వీటిని తినటం వల్లనే కాల్షియమ్ బాగా వంట పడుతుంది.

ఒక దినం ఆహారంలో కావలసినంత పాల పదార్థాలు, మాంసం ఉంటే కాల్షియమ్ తినటం అధికం అయినట్లే బొమికల ఆరోగ్యం అధికం అయినట్లే. రక్తం బాగుపడినట్లే.

నెత్తురులో కాల్షియమ్ ఎంత ఉండాలో థయిరాయిడ్ గ్రంథి దగ్గరే ఉన్న కొన్ని చిన్నవి నిర్ణయిస్తాయి. వీటినే పారా థయిరాయిడ్ గ్రంథులు అంటారు.

కొన్ని సమయాలలో వీటిని చికిత్స చేసి ఆరోగ్యం పెంపొందించటం అవసరం.

హెచ్. ఎల్. హెర్షెన్‌సోన్
(కాపీరయిటు)

రాణికి ఈ సంగతంతా సంతోషంతో తెలియజేశాడు. తర్వాత మళ్ళీ పిలిచాడు. 'ఎవరక్కడ మహాద్వారంలో!' అని.

'దేవా, నేనే, వీరవరుణ్ని. మీ ఆజ్ఞతో ఏడుపు వినబడేచోటికి వెళ్ళాను. అక్కడ ఒక స్త్రీ కనిపించింది. రాక్షసీ ఎవ్వరూ లేరు. రాత్రి ఏదో మాయగా ఏడ్చింది' అని వీరవరుడు ఏమీ జరగనట్టే మనవి చేశాడు.

రాజు అతని ధైర్యానికి, అరికట్టిన గుణానికి మెచ్చుకొన్నాడు.

మరునాటి ఉదయం ఎప్పటిలాగే కొలువు తీర్చాడు మహారాజు. మంత్రులకు రాత్రి జరిగినదంతా చెప్పాడు. వీరవరునికి సాగరతీర సహితమయిన లాట రాజ్యాన్ని, నర్మదా తీరాస్పదమయిన గౌడ ఇచ్చాడు. కుమారుడు శక్తివరునికి రాజ్యాన్ని, దక్షిణాంధ్రాన్ని ఇచ్చి, రాజును చేశాడు. అతడు చేసిన ఉపకారంలో ప్రత్యుపకారం శతాంశం చేశానని అనుకున్నాడు.

వేతాళుడు ఈ కథను చెప్పి 'ఈ సత్యవంతులలో శ్రేష్ఠుడా వీరిలో ఎవరు గొప్పవాడు?' అని ప్రశ్నించాడు.

రాజు తన మౌనం సంగతి మరచిపోయి 'అందరూ వీరులే ఏమి చెప్పగలం? అయినా వీరవరుడు వీరవ్రతుడు. అతనికి ధైర్యలక్ష్మి కులవ్రతం. అతడు భృత్యుడు. అతడు త్యాగం చేయడంలో ఆశ్చర్యమేమిటి? సేవ అంటే ప్రాణవిక్రయమే అతనికుమారుడు అతనితో సమానుడు. అతనిపనీ ఆశ్చర్యకరం కాదు. బంగారు కొండ కొననుంచి గాజు ముక్క పుడుతుందా? అతని భార్య సత్కులప్రసూత. కనుక సత్య సంపన్నురాలు. ఇందులోను విచిత్రం లేదు. కల్పవృక్షానికి అల్లుకొన్న తీగ బంగరుతీగ కాక మరేమవుతుంది? వీరందరిలో సత్యవదగ్రేసరుడు శూద్రక మహారాజే. తన జీవితం విక్రయించిన భృత్యుని కోసం ప్రాణాలు ఒడ్డి ప్రత్యుపకారం చేశాడు,' అన్నాడు.

రాజుకు మౌనభంగం కలుగగానే వేతాళుడు అదృశ్యమయిపోయి, శింశుపా వృక్షం చేరి, మునుపటిలాగే, అధోముఖుడై కొమ్మకు వ్రేలాడసాగాడు.

(ఇంకా ఉంది)

మగువగా మారిపోయిన మగవాని అనుభవాలు! 3



రచయిత కాంటర్బరీ ఆర్చి బిషప్ డా. ఫిషర్‌తో.

డా॥ పెపీటా సిమ్మన్స్

[గతసంచిక తరువాయి]

మగవానిగా మిస్టర్ గార్డన్ లాంగ్లీహాల్ పేరు పొందిన జర్నలిస్టు, రచయిత; ఇప్పుడు మిసెస్ డాన్ పెపీటా సిమ్మన్స్ మరొక రకం రచనచేసి పేరు పొందుతోంది — తను ఏవిధంగా మారిపోయిందో వర్ణిస్తూ...

నిజంగా ఆడమనిషినేనని తెలిసి నప్పటికీ, ఒకరోజు డాక్టరుదగ్గరికి వెళ్ళి — 'నేను మారిపోతున్నాను' అని చెప్పటానికి కొంత ధైర్యం కావాలి.

ఒక ఆదివారం నాటి సాయంకాలం చార్లెస్టన్ లోని డా. డంకన్ ప్రింగిల్ దగ్గరికివెళ్ళి నా జీవిత చరిత్రని క్లుప్తంగా చెప్పాను. ఆడమనిషి భావాలతో మగవాని జీవితం ఎలా గడిపానో చెప్పాను.

డా. ప్రింగిల్ నన్ను ఎంతో దయతో ఆదరించి డా. ఆలివర్ విలియమ్సన్ అనే అతని దగ్గరికి పంపించాడు. ఆయన నాతో ఎంతో చక్కగా ఆదరంతో మాట్లాడాడు.

'నువ్వు ట్రాన్స్ సెక్సువల్‌వి,' అన్నాడు నిదానంగా. ఆమాట అర్థం నాకు తెలీదు. ఆయన నాకు వివరించి చెప్పాడు. 'హోమో సెక్సువల్' అంటే (కనీసం నా విషయంలో) మగవారి సంపర్కమే కోరే మగవారిని వర్ణించే పదం. ట్రాన్ సెక్సువల్ అంటే (నా విషయంలోనే) ఆడదానిననే భావం కలగటం వల్ల మగవానిగా ఉండటానికి ఇష్టపడక పోని స్థితిని వర్ణించే పదం అని.

ఇటువంటి గుణాంకాల వ్యక్తులని మునుపటి కాలంలో స్కాండినేవియన్ దేశాలకి పంపవలసి వచ్చేది, ఆపరేషన్లకి; కొందరు లాటిన్ అమెరికాలోని కాసాబ్లాంకాకి వెళ్ళేవారు.

వెయిటింగ్ లిస్ట్

ఇప్పుడు అమెరికా సంయుక్త రాష్ట్రాలలోనే 'జెండర్ ఐడెంటిటీ క్లినిక్' అనేవి ఉంది. (లింగనిర్ణయం చేసే వైద్యశాల అన్నమాట.) అక్కడ ట్రీట్‌మెంట్‌కి ప్రయత్నిస్తానని డా. విలియమ్సన్ అన్నాడు. అయితే అక్కడ పెద్ద వెయిటింగ్ లిస్ట్‌కూడా ఉంటుందన్నాడు!

కొన్నివారాల నిరీక్షణ మొదలయింది. నా శరీరంలో మార్పులు తీవ్రంగా సాగాయి. నా వక్షస్థలంలో చికాకు అధికం అయింది: కేశసంపద మరింత పెరిగిపోవటం మొదలుపెట్టింది.

చివరికి, అక్టోబర్ 1967 లో జాన్స్ హాప్కిన్స్ ఆసుపత్రిలో నన్ను పరీక్షించారు. ఆపరేషన్ చేయించుకుని ఆడమనిషిగా మారిపోవటానికి నేను పెట్టిన దరఖాస్తుని అధికారులు పరిశీలించారు. నాకు ఎన్నో పరీక్షలు పెట్టారు. వైద్య, మానసిక పరీక్షలు పెట్టారు. ఇదంతా చూసి అనుకున్నాను, 'పార్లమెంటుకి ఎన్నిక కావటమే తేలికేమో!' అని.

శారీరక పరీక్షలు వచ్చినంతగా కలవర పెట్టలేదు. దిగంబరంగా ఫోటో తీయించుకోవాలన్నప్పుడు నేను అంతగా బాధ పడలేదు.

కాని, ఇంటర్వ్యూలు, పరీక్షలు కొంత విసిగించిన మాట నిజం. అనంతంగా చెప్పినదే చెప్పటం తేలికకాదు!

నా లైంగిక జీవితం గురించి ఎన్నో ప్రశ్నలు వేశారు. నాకు అసలు ఈ విషయంలో ఆసక్తి ఉండలేదు; నేను ఎవరితోనూ లైంగిక సంబంధాలు పెట్టుకోలేదు. ఇది నిజం. ఎంత గుచ్చి అడిగినా నిజం మారదు కదా! అసలు నా శరీరంలో కలుగుతున్న మార్పులు నాకు సంతోషం కలుగచెయ్యటంలేదు సరికదా నా వక్షస్థలంలో మార్పులు నాకు బాధగా కూడా ఉండేవి.

రహస్యం

ఒక డాక్టరుతో ఏదో మాట్లాడుతూ అన్నాను — చార్లెస్టన్‌లో ఎవరితోనూ నేను విశదయ్య నలంకరించలేదు కనుక నా దేహ స్వరూపం దిగంబరంగా ఎలాగ ఉంటుందో ఎవరికీ తెలీదు, అని. ఆయన నవ్వుకున్నాడు.

చివరగా నాపేరు ఏదయితే ఇష్టం, అని అడిగారు. నేను సమాధానం చెప్ప లేకపోయాను.

ఆడవారిలాగ వస్త్రధారణ చెయ్యగలవా, అని అడిగారు. ఇది అత్యవసరం అన్నారు.

అమ్మాయిగా మారిపోయిన అబ్బాయి స్వీయగాథ!

నేను ఆడపిల్లవేషం ఒకసారి, నా చిన్నప్పుడు స్కూలట్ నాటకంలో, వేశాను, అంతే. ఆ తర్వాత వెయ్యలేదు. 'ఎప్పుడో ఒకరోజు ని జీవిత భాగస్వామిని కలుసుకుంటావు అన్నారు డాక్టర్లు. తగిన పురుషునితో కలిసి తిరగటం అలవాటు చేసుకోమన్నారు. నువ్వు ఇంకా 'కన్యవే' కాబట్టి నాది ప్రత్యేకమయిన 'కేస్' అన్నారు

వారంరోజుల పరీక్షలు పూర్తి అయ్యాయి. 'జండర్ అయిడింటిటీ క్లినిక్' వారు నన్ను పేషంటుగా వప్పుకున్నారు! నేను ఎంతో సంతోషించాను.

ముందుగా నాకు 'స్త్రీ' హార్మోన్ మాత్రలు ఇచ్చారు దానివల్ల వక్షస్థలం బాగా పెరుగుతుందన్నారు. ఇతరంగా కూడా అవి తోడ్పడ్తాయి అన్నారు

ఈ కాలంలోనే నా జీవితంలో మలుపు తిరిగే సంఘటన జరిగింది. 'మీ అభివృద్ధిలో అత్యంత ముఖ్యమయినది' అని వర్ణించాడు దానిని ఒక డాక్టరు.

అదే, నేను ప్రేమలోపడటం.

చార్ల్‌స్టన్‌లో నా వస్త్రధారణ గురించి గుసగుసలు మొదలయ్యాయి. నేను ఆడవేషం వేసుకొనటం కొందరికి ఆశ్చర్యం కలిగించింది. ఈ ఊరు వదిలిపోవాలనుకున్నాను.

మన్మధుడి ఉద్దేశం

కాని, మన్మథుడి ఉద్దేశం వేరు జాన్‌పాల్ సిమన్స్ అనే అతను మా ఇంటికి రావటం తటస్థించింది. అతను మావంట మనిషిని కలవటానికి వచ్చాడు. తలుపుని నేనే తెరిచాను పొట్టిగా, బొద్దుగా చిరునవ్వు నవ్వుతూ నిలుచున్న ఒక నీగ్రో యువకుడిని చూశాను కొన్ని క్షణాలపాటు ఒకరినొకరు చూస్తూ నిలబడిపోయాము. మాకిద్దరికీ ఇంతకి ముసుపే పరిచయం ఉందనిపించింది. నా వళ్ళు జలదరించింది నా చెయ్యిని ముద్దుపెట్టుకున్నానని జాన్‌పాల్ ఇప్పుడు చెప్తాడు. నాకు గుర్తులేదు. హఠాత్తుగా, అతను అదృశ్యమయిపోయాడు. నేను గుమ్మంవద్ద వంటరిగా ఉండిపోయాను.

మర్నాడు అతను నా కోసం ఎన్నోసార్లు టెలిఫోన్ చేశాడు, తన స్నేహితునిద్వారా నాకు ఒక సందేశం పంపాడు

'నిన్ను సంతోషపెట్టటమే జాన్‌పాల్ ధ్యేయం అతను నిన్నెప్పుడూ బాధపెట్టడు' ఇదీ అతని సందేశం.

ఆ సాయంకాలం నేను టెలివిషన్ చూస్తూ భోజనంచేస్తూ ఉండగా జాన్—పాల్ స్వయంగా ప్రత్యక్షం అయ్యాడు. అతను మెకానిక్‌లు వేసుకునే 'ఓవరాల్స్' వేసుకుని ఉన్నాడు దానిమీదంతా నూనె మరకలు నా వళ్లో నేను తినే ఒకపళ్లెం ఉంది దానిని తీసివేసి ఒక పూలగుత్తిని అక్కడ ఉంచాడు!!

'నిన్నింక వదలను!' అన్నాడు...... వదలలేదు గాడా.

(ఇంకా వుంది)

బస్సుకి నిప్పు ప్రయాణీకులు బయటికి రాకుండా కాపలా

కేరళకు చెందిన కుతుపరంబ నుంచి బయలు దేరిన బస్సు కేనానూరు 18 మైళ్ళలో వస్తూ ఉండగా వుండుండి హఠాత్తుగా పూదిన శబ్దంతో డ్రయివరు బస్సు ఆపాడట. కన్నుమూసి, తెరిచే లోగా రోడ్డు అన్నివైపుల నుంచి సుమారు యాభై మంది బిలబిలా వచ్చి, గమ్మున ఆ బస్సుమీద పెట్రోలుపోసి, చూస్తూండగానే నిప్పంటించేశారట. బస్సులోని దాదాపు యాభైమంది ప్రయాణీకులు అంగుళ మైనా వదిలి పారిపోవడానికి వీల్లేకుండా కాపలా కాశారట. అప్పటికే మృత్యువుతోటి పోరాటంలో చాలామంది తెగ్గి బయటపడ్డారట. ఒక ప్రయాణీకుడు కాలి బూడిదై పోయాడట. మరో యిద్దరు ఆసుపత్రిలో చేర్చాక చనిపోయారట. ఈ పని చేసినవారు ఎవరో తెలియలేదట.



ధూమపానం-దుష్టగ్రహం

ప్రపంచ ఆరోగ్య సమాఖ్య సంఘం (డబ్ల్యు. హెచ్. ఒ.) జరుపనున్న మహాసభలలో ధూమ పానాన్ని నిషేధించాలని ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టారట. మానవుని ఆరోగ్యాన్ని నాశనం చేసి దుష్టగ్రహంగా వీరు ధూమపానాన్ని పేర్కొని, యీ సభల సందర్భంలో హాజరయ్యే వారెవరూ ధూమపానం చేయరాదన్నారట.

*   *   *

రాజమండ్రిలో వో మీటింగులో మాట్లాడుతున్న నీలం సంజీవరెడ్డిగారి మీద రాళ్ళ వర్షం కురిపించారట. సభలో కొంతమంది ''ఇందిరా డవున్ డవున్'' అంటే మరికొంతమంది ''సిండికేట్ డవున్ డవున్'' అని అరిచారని, ఈ అరుపుల వెనుక రాళ్ళవాన ప్రారంభమయ్యిందనీ తెలిసింది. మిస్టర్ సంజీవరెడ్డి వేదికమీద పడ్డ రాళ్ళు అన్నీ భద్రంగా ఏరి— అదేమంటే, ''ఈ రాళ్ళను శ్రీమతి గాంధికి పంపాలి'' అన్నారట— ఎందుకో!

ఒక వారం విపరీతం


శాలాక్షుడు

నిప్పుకి ఆహుతైన కుటుంబం

శ్రీనగర్ బల్‌బండ్‌పూరా అనే గ్రామంలో ఒక రొట్టెలు చేసే అతని యింట్లో చెలరేగిన నిప్పు ఆ కుటుంబాన్ని కాల్చి బూడిద చేసిందట. ఈ ఎనిమిదుగురిలోనూ ఇద్దరు స్త్రీలు, ఐదుగురుపిల్లలు ఒక పురుషుడు వున్నారట. వారు నిద్రపోతున్న మేడ క్రింది భాగంలో వున్న బేకరీలో నిప్పుపట్టి యీ దారుణం సంభవించిందట.

*   *   *

సిమ్లాలోని స్నోడెన్ హాస్పటలులో ఒక రైల్వే నౌకరు భార్య ముగ్గురు పిల్లల్ని కన్నదట. తల్లీ, ముగ్గురు పిల్లలు క్షేమమని, గత పది సంవత్సరాల కాలంలో ముగ్గురు పిల్లల పుట్టాక యిదే మొదటిసారని అధికార వర్గాలు ప్రకటించాయి.



వ్యాపారపు జంటలు

సినిమాలలో చాన్సులు లేని నటీనటులలో కొందరు బొంబాయిలో పగలంతా భార్యాభర్తల్లా వీధుల్లో తిరుగుతూ, రాత్రిపూట వ్యభిచార వ్యాపారానికి వలలు పన్నుతున్నారట. కన్నాట్ ప్యాలస్ ప్రాంతంలో యీ రకపు వ్యాపారపు జంటలను పోలీసులు పట్టుకున్నారట. కన్నాట్ ప్యాలెస్ లాడ్జీలలో కొన్ని యీ వ్యాపారాలకు స్థావరాలని తేలిందట. 21 వ తారీఖున కారోల్‌బాగ్‌లోని ఒక రెస్టారెంటు మీద, కన్నాట్ ప్యాలెస్‌లో ఒక లాడ్జీమీద పోలీసులు అతి తెలివిగా దాడి చేసి పట్టుకొన్నారట.

*   *   *

ఢిల్లీలో జయప్రకాష్ అనే పోలీసు కానిస్టేబుల్ తన యింటి పక్కనున్న స్కూలులో చదువుకుంటున్న 13 ఏళ్ళ పిల్లను ప్రేమించి, ఆమెకు తన ప్రేమ పాఠాలు వప్పజెప్పి, ఆమెను బలాత్కారంగా తన



ఇంటికి తీసుకుపోతుండగా కొంతమంది ప్రత్యక్షసాక్షులు చూశారట. ఆ పిల్ల తలిదండ్రులు యిచ్చిన రిపోర్టు ననుసరించి పోలీసులు ఆ జయప్రకాష్ యింటిమీద పడి ఆ పిల్లను కాపాడారట. పోలీసు కనిస్టేబుల్ జయప్రకాశ్ మాత్రం పారిపోయాడట. అయినా కూడాపడి అతన్ని పట్టేశారట— వాట్ ఐ మీటర్— ఈ మధ్య పోలీసు కానిస్టేబుల్స్ ప్రేమ లెక్కువయ్యాయి.

ఉత్సవ జనంపై విరుచుకుపడ్డ బస్సు

క్యొటా యానికి 36 కిలోమీటర్ల దూరంలో వో బస్సు 12 మందిని చంపి, 20 మందిని గాయపరచిందట. వుత్సవం జనాన్ని ఈ బస్సు అతి వుత్సాహంగా వెళ్ళి చంపిందట.

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

కె. ఎన్, బరంపురం

ఏదో చిన్న ఉద్యోగం చేస్తున్నాను వచ్చిన డబ్బుఅంతా యింటికే యిస్తున్నాను. అయినా ఇంకా డబ్బు యిమ్మంటున్నారు...

ఆడపిల్ల సంపాదిస్తూంటె అంతే—అణా పైసలతో సహా జవా ఖర్చు అడుగుతారు మీరు ముందే మీ ఖర్చు కని ఏదో ఏరవో అట్టే పెట్టుకుని మిగిలిన శాలరీ యిస్తూండండి. ఉద్యోగం చేస్తున్నది ఆడపిల్లే అయినా నో స్నేహితురాలికి కాసీ యిప్పించాలన్నా ముఖం చూసుకునే స్థితిలో ఉంచడం అన్యాయం, ఇది తల్లి తండ్రులూ, అన్నదమ్ములూ కూడా గ్రహించకపోవడం వరీ అన్యాయం మన పరిస్థితి గ్రహించి సహకరించనప్పుడు, పరిస్థితి తెలియచెప్పి మనం ఏర్పాటు చేసుకోవడంలో స్వార్థం లేదు న్యాయం ఉంది.

సి. హెచ్. ఎల్. ఆర్, భువనేశ్వరం

పునర్జన్మమీద నమ్మకం ఉందా మీకు ?

ఉంది. నేను తప్పకుండా తిరిగి జన్మించి నన్ను కష్టపెట్టిన వారిమీద కక్ష సాధిస్తాను!!

ఎ. కె. పి, మద్రాసు

అక్కయ్యగారూ, వేసిన కార్టూనులను తిరిగి తిరిగి వేస్తున్నారు వేరే కార్టూనులు లేకనా ? తెలియకనా ?

ఒక కార్టూను రెండు పత్రికలకి పంపించడం వల్ల యిలాంటి పరిస్థితి ఏర్పడుతూంది. సాదారణంగా ఒక కథనుగాని, కార్టూనునుగాని ఒక పత్రికకు పంపించి వారు వద్దంటే యింకొక పత్రికకు పంపించడం—బాగుంటుంది.

వి జి, ఎర్రగుంట

అక్కా మన సమాజములో ఇప్పుడు మన భారతీయ సంస్కృతి ఎంత పెర్సెంటు ఉన్నది ?

మాటల్లో అయితే నూటు పెర్సెంటు చేతల్లో అయితే రెండు పెర్సెంటు!

యం. ఎన్. ఆర్, కరీంనగరు

సెక్సు పత్రికలపై మీ అభిప్రాయం ?

వాటిని తిట్టుతున్నంత మందీ చదవకుండా ఉంటే—అవెప్పుడో కాలగర్భంలో కలిసిపోయేవి. మనం దేనిని ఎక్కువగా తెగనాడుతామో దాన్నే ఎక్కువగా వాంఛిస్తామన్న చేదు నిజాన్ని యీ పత్రికల ప్రచారం చాటి చెప్తూంది.

పి. కె. కె విజయనగరం

మీ పేరు నాలో ఎన్ని ఊహలు లేపిందో తెలుసా ? కె. రామలక్ష్మి అంటే రెండుజడలు వేసుకు కాలేజీకి పోయి వస్తూంటారు, ఎంతో చిలిపిగా ఉంటారని ఊహించాను. కాని స్నేహితులామెకు పిల్లలున్నారన్నారు. పాతికేళ్ల గృహిణి 5, 3, 1 సంవత్సరాల ముగ్గురు పిల్లల తల్లిగా ఊహించాను. అయితే ఈ మధ్య మీ వయస్సు ఎవరో అడిగితే మీరుచెప్పిన సమాధానం...నా ఊహలన్నిటినీ చెదరించి వేసింది.

అరంతా కాలంచేసే గారడి.. నే నొక్కటే నే అయినా నాలో కూచివారి రామలక్ష్మి రెండు జడల రామలక్ష్మి, స్వతంత్ర రామలక్ష్మి, ఆరుద్ర గారి భార్య రామలక్ష్మి మమ్మీ రామలక్ష్మి ఆంటీ రామ లక్ష్మి . ఎందరో ఉన్నారు.... కాని అందా కలిపి నాలో ఉత్సాహం పెంచారు. చిలిపితనం పెంచారు. వయస్సు పెరిగినా బాధ్యతల బరువు పెరిగినా—నాలో చిలిపితనం పోలేదు—సోదరీ !

డి ఎస్, రాకెట్ల

ఎప్పుడూ ఈ సమాజంలో ఎట్లు జీవించుట, అనే ప్రశ్న నన్ను పీడించు చున్నది. ఏమి చేయవలయును ?

జీవించుట ఎట్లు అని ప్రశ్నించుకోవడం మానేసి జీవించడం ప్రారంభించు చిట్టి చెల్లెలా... 'వంతెనలు వచ్చినప్పుడు దాటు' అని ఆంగ్ల సామెత.

కె. వి. ఎల్, మద్రాసు

చిన్నప్పటి నుండియే వచ్చు బాలనెరపునకు ఏమైన తైలము కలదా ?

ఉన్నాయని ప్రచారం. కాని అవి ఎలా పని చేస్తాయన్నది ఎవరికి తెలుసు? చిన్న తనంలో తల నెరిస్తే నిశ్చింతగా రంగు వేసుకొంటేసరి. దానికే సుందరావనాకూ ఉన్నట్లు కన్పించదు.

జి. వి. ఆర్, బరంపురం

పతివ్రతలేగాని పత్నీవ్రతు లుండరా ?

ఉంటారుట. వారి లక్షణాన్ని కందుకూరి వారిలా చెప్పారు.

"అతివలకు స్వేచ్ఛ భూషణమైన యట్లు
పురుషులకు లజ్జయే మహా భూషణంబు
సూర్య చంద్రులు మొగమైన జూడకుండ
పరమ పత్నీవ్రమండె పొందుబరచు గవులు"

.... అంతేకాదు. ఏ పురుషుడైతే 'స్త్రీ పాదసేవ ఎన్ని యేడులు ధరలో చేయునో ఆ పురుషుడు అన్ని యుగములు పాపములంటాసి మోక్ష పదవిని సుఖించును' అని చెప్పారు. ఇవి నా స్వంత వాక్యాలు కావు అనవసరంగా కోప్పడకండి ప్రభో!

ఎస్. ఎస్. ఎస్, పిఠాపురం


అక్కయ్యా, ప్రయివేటు డిటెక్టివుకు ఉండవలసిన లక్షణా లేమిటి ?

జేమ్సుబాండుకి ఉండే లక్షణాలన్నీ ఉండాలను కుంటాను తమ్ముడూ!

ఎన్. జె. హైద్రాబాదు

ఈ రోజుల్లో ఆవులు కాగితాలు తింటున్నాయి దీనికి కారణం ?

న్యూస్ కోసం!! మనం చదివి జీర్ణించుకుంటే అవి మేసి జీర్ణించుకుంటున్నాయి!! ●



జోరుగ కురిసే వానలో హోరుమంటున్న గాలి.

హోరుమంటున్న గాలిలో నవ్వడి చేస్తున్న చెట్లు.

అంతవానలో చిక్కు పడిపోయినందుకు తనని తనే తిట్టుకున్నాడు రంగ కనుచూపు మేరలో రిక్షా కనిపించక కళ్ళు చిట్లించాడు.

ఇంతలోనే రోడ్డుమీది దీపాలు, గాలి వానకి భయపడినట్టు గుప్పుమన్నాయి. గాఢాంధకారం అలుముకుంది 'ఊరంతా పోయి ఉంటుంది కరెంటు' సన్నగ గొణుక్కుంటూ కనిపించని ఆ చీకటిలో కళ్ళు పెద్దవి చేసుకుని మెల్లిగా అడుగులో అడుగు వేస్తున్నాడు రంగ

తన బిజినెస్ కిది నిజంగా మంచి సమయమే.

కానీ ఇప్పుడు మూడ్ లేదు:

తనకి కావల్సింది, తనకోరిక తీర్చగలిగేది ఈ సాయంత్రమే సంపాదించగలిగాడు. ఆ సంబరంలో ఉన్నాడు తను. ఎప్పుడు తెల్లవారుతుందా అని ఎదురు చూడాలి ఈ రాత్రి

రంగ పెదవులమీద చిరునవ్వు మెరిసింది.

చేయి జేబుమీదకి వెళ్లింది. జేబులో ఉన్న జాజిమొగ్గల నెక్లెసు బరువుగా తగిలింది.

ఆ సాయంత్రం జరిగిన సంఘటన రంగి కళ్ళముందు మెదిలింది.

శివాలయం, ఆ చిన్నపిల్ల, నెక్లెసు ఒక్కటొక్కటే కళ్ళముందు కదులుతున్నాయి. చెయ్యి మళ్ళీ జేబుమీదకి వెళ్ళింది.

ఆ పిల్లకి మూడు నాలుగేళ్ళుంటాయి. మాట్లాడించి చూశాడుకూడా తను ఇంకా మాటలు సరిగ్గా రావు. వాళ్ళమ్మతో గుడికి వచ్చినట్టుంది పాపం. తన దృష్టిలో పడింది మెళ్లో నెక్లెసుతో. చుట్టుపక్కల ఎవరూ లేరు. గుళ్లో ఇద్దరుముగ్గురు తప్ప

జేబులోంచి, రెడీగా ఉన్న చాక్లేట్ తీసి ఆ పిల్లకి చూపించి చెయ్యి ఊపాడు తను.

మెల్లగా ఆ పిల్లని దూరంగా నడిపించి తీసుకువెళ్లాడు మాటల్లో భుజంమీద చెయ్యివేసి మాట్లాడుతున్నప్పట్టే



మాట్లాడుతూ తన నైపుణ్యంతో మెళ్లో చూసి ఎప్పుడూకూడా ఎవరూ తనని నెక్లెసు ఊడదీసి జేబులో పడేసుకుని దొంగ అని అనుకోరు.
తనదోవ పట్టాడు. తను అందంగా దొరబాబులా ఉండ

అసలు తనస్టయిలూ, తన బట్టలూ బట్టే సరోజిని తనని ప్రేమించింది.

'దీని తస్సాదియ్యా! ఉన్నపళంగా ఇదెక్కడి వానొచ్చిపడ్డాది.

ఎలిమెంటరీస్కూలు వీధిలోకి వచ్చాడు రంగ.

పెద్ద తంగేడుచెట్టున్న పెంకుటింటి వసార్లోకి నడిచాడు, తలదాచు కుందుకు.

అంతా చీకటి. గాలిఈలలు తప్ప, నిశ్శబ్దం నాట్యం చేస్తోంది బయట.

ఆ పెంకుటింటిలోంచి గుడ్డి దీపం వెల్తురు పోతున్నప్రాణంలా ఉంది.

క్రాపులో వేళ్ళు దూర్చి విదిలించి, చలికి వణుకుతూ చేతులు కట్టుకుని గోడకానుకు నిలబడ్డాడు రంగ.

ఉలిక్కిపడ్డాడు మరుక్షణం.

ఇంట్లోంచి ఎవరిదో సన్నగా ఏడుస్తున్న ధ్వని. అనుమానంగా చెవులు రిక్కించి శ్రద్ధగా విన్నాడు.

ఔను సందేహం లేదు. ఎవరో ఏడుస్తున్నారు.

కిటికీలోంచి లోపలికి చూశాడు.

రెండు మంచాలు. ఒకదానిమీద ఇద్దరు పిల్లలు ఆదమరిచి నిద్రపోతున్నారు వాళ్ళపక్కనే కూర్చుందో స్త్రీ. ఏడుస్తున్న దామె

పక్కనే రెండో మంచంమీద పురుష ఆకారం.

ఆశ్చర్యమే వనిపించింది రంగకి.

పక్కనో మనిషి ఏడుస్తుంటే చీమ కుట్టినట్టయినా లేదా ఆ మహానుభావుడికి.

ఆవిడెందు కేడుస్తోందో పాపం!

జాలిలేని రంగ గుండెల్లో ఏదో చైతన్యం.

తళుక్కున మెరిసింది ఆకాశంలో మెరుపు

ఎక్కడో దూరాన పిడుగు పడింది.

నరాలు జివ్వుమంటున్న ఆ చలిగాలితో కలిసి ఏవేవో ఊహాలు మత్తెక్కిస్తున్నాయి రంగకి.

రేప్పొద్దునకల్లా సరోజిని మెళ్ళో తను ఈ నెక్లెసు అలంకరించడం, సరోజిని తనది కావడం అయిపోతాయి. లేకపోతే! ఏంటనుకుందో ఈరంగ అంటే!

'నాకో మంచి నెక్లెసోటి చేయించి పెడితే ని మాటేంటా! నీతోనే ఉంటా' అంటూ గునిసిందికాదూ!

జాజి మొగ్గలు

ఇపుడుచూడు నాతడాఖా లేకపోతేనంట ఆడెవడో వెంకట్రావుగాడు ఎగరేసుకు పోడానికి చూస్తున్నాడు నా సరోజిన్ని. ఎట్టా ఎగరేసుకుపోతాడో నేనూచూస్తాను. అసలు వాడెవడో వాడిముఖంకూడా ఇంత వరకూ తను చూడలేదు.

ఈ నెక్లెసు తీసికెళ్ళి దానిముందు పడేస్తే అయిపైపోదూ.

'నువ్వే నా దేవుడివి. ఇంకా వెంకట్రావు ముఖం చూడేచూడను నీతోనే ఉంటా!' అంటూ పెనవేసుకోదూ. అయినా ఈ నెక్లెసు పిచ్చేసిటా సరోజినికి.

దేవుడి దయవల్ల సరికొత్త నెక్లెసే కొట్టేశాడు తను.

ఇవాళే కొన్నట్టుగా మిలమిలా మెరుస్తోంది.

రంగమనసు ఊహల్లో బంగారు ఊయల లూగుతోంది.

రెక్కలుంటే బాగుండు సరోజిని దగ్గిర వాలచ్చు అనుకుంటున్నాడు.

అదృష్టవశాత్తూ నెక్లెసు మీద 'ఎస్' అనే అక్షరం చెక్కబడివుంది. సరోజిని దగ్గిర కోతలు కొయ్యచ్చు.

'నీ పేరులో మొదటి అక్షరం చెక్కించాను నెక్లెసుమీద' అని చెప్పచ్చు. మురిసిపోతుంది. మురిపిస్తుంది.

'ఇంకా ఏడుస్తూనే ఉన్నావా? చేసింది చాలక' విసుగుతో కూడిన మగ వాడి గొంతు విని కిటికీలోంచి లోపలికి దృష్టి సారించాడు రంగ.

'ఏవండీ' దీనంగా ఉందామె పిలుపు.

'ఏవండీ లేదు ఏమీలేదు. ఇంక నీకూ నాకూ ఏ సంబంధమూ లేదని చెప్పానా లేదా? తెల్లారగానే బట్టలు సద్దుకుని నీ దోవ నువ్వు చూసుకో.'

'అంత మాటనకండి. నేను చెప్పిన దాంట్లో కొంచెం కూడా అబద్ధం లేదండీ. నామాట నమ్మరా?' జాలిగా అర్థింపు.

'ఇదివరకునుంచె నేను నిన్ను అనుమానిస్తున్నాను. ఇవాళ దీంతో నా అనుమానం కాస్తా రూఢి అయింది. ఇంక నువ్వెన్ని చెప్పినా నేను నమ్మను' స్థిరమైన జవాబు.

'మిమ్మల్నే నమ్ముకుని, మీరే దైవంగా జీవితం గడుపుతున్న నామీద మీరసలనుమానం ఎలా పెంచుకోగలిగారు. పైగా ఇవాళ ఈ నెక్లెసు పోవడం ఒకటి...నా ముప్పుకే వచ్చింది.'

నెక్లెసు అన్నమాట విని ఉలిక్కిపడ్డాడు రంగ.


అప్రయత్నంగా చేయి జేబుమీదకి వెళ్ళింది.

మరింత శ్రద్ధగా వాళ్ళ మాటలు వినసాగాడు.

'అయినా ఈ నెక్లెసు చయించాక ఇప్పటివరకు మూడు నాలుగుసార్లయినా గుడికి వెళ్ళిఉంటావు. మరి ఇదివరకు ఎప్పుడూ దాని మెళ్ళో నెక్లెసుపెట్టి తీసికెళ్ళలేదే'ఏదో క్రాసుపరీక్ష చేస్తున్నట్టు పలికిందతని స్వరం

'అయ్యో శ్రీరామ!' నుదురు బాదుకుందామె.

'నేనేం చేస్నేది ఇవాళ పక్కింటి వాళ్ళమ్మాయి మెళ్ళో నెక్లెసు చూసి నాక్కూడా కావాలంటూ ఏడుపు మొదలు పెట్టిందిపిల్ల.ఏదో కాసేపు పెడితే దాని సరదా తీరుతుంది కదానని పెట్టాను. ఆ తర్వాత గుడికలాగే తీసుకుపోయాను. ఎప్పుడూ అది నాతోగుడికి వచ్చినపుడల్లా, బయట బొగడ పువ్వులో, గన్నేరు పువ్వులో ఏరుకుంటూ, బయటే ఆడుకుంటూ ఉంటుంది. అటువంటిది ఇవాళేమో నేను గుళ్ళోంచి బయటకి వచ్చేసరికి దూరంగా మామిడిచెట్టు కిందనించి మెల్లిగా వస్తోంది. 'ఆదేవిటే అంత దూరం పోయావ్! ఒక్కత్తివే! రాఇంటికి పోదాం' అంటూ నేను లాక్కొచ్చేసేగాని, దానిమెళ్ళో నెక్లెసు పెట్టేనన్న సంగతే మరిచాను తీరా ఇంటికొచ్చాక అపుడు దాని మెడమీదకి నాదృష్టి పోయింది. అపుడే మీరూ వచ్చారు. మీతో చెప్పాను. గుడిదగ్గిరే పడిపోయి ఉంటుంది లేకపోతే ఏమవ్వుతుంది. వెళ్ళి వెతుకుదాం రమ్మంటే మీరు రానన్నారు నన్ను నానా మాటలూ అన్నారు. నేను కాళ్లీడ్చుకుంటూ మళ్ళీ అంత దూరమూ వెళ్ళి ఆ చుట్టు పక్కలంతా వెతికొచ్చాను. ఎక్కడా లేదు.ఇంటకిరాగానే...మీరేమో...


అరిగిపోతున్నది వళ్లు!
కష్టించి పనిచేసే ప్రతినిమిషం
ఖర్చవుతుంటుంది
వంట్లో గ్లూకోస్.
అలుపు అనగా గ్లూకోస్ కొఱకు
శరీరము పెట్టు మొఱ.
గ్లాకోస్-డి, శుద్ధ గ్లూకోస్
పౌడర్, నిమిషాలమీద
తిరిగి శక్తి కలిగిస్తుంది.
మీ శరీరంలో శక్తిని పుట్టించే మూలధనమే గ్లూకోస్. శరీరంలో
గ్లూకోస్ తగ్గినకొలది మీరు బాగా డస్సిపోతారు. అప్పుడే వెంటనే
గ్లూకోస్ పుచ్చుకోండి. తియగనుండు గ్లాకోస్-డి పాలలోగాని,
పళ్ళరసాలలోగాని, మంచి నీళ్ళలోగాని, లేదా వట్టిగగాని తీసుకోవచ్చు.
గుర్తుంచుకోండి, అందరు కోరేది గ్లాకోస్-డి యే.
కొన్ని పైసలకే దొరకును తక్షణ శక్తి
గ్లాక్సోస్-డి
గ్లాక్సో యొక్క గ్లూకోస్ పౌడర్
GLAXOSE-D
dGA.GL 4a tel

ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి.' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥

జాజి మొగ్గలు

చెప్పడం ఆపి రెండు చేతుల్లోనూ ముఖం దాచుకుందామె.

ఒక్క ఉదుటున మంచంమీద లేచి కూర్చున్నాడాయన. 'నీ దొంగ ఏడుపులూ, నాటకాలూ కట్టిపెట్టు. పోయిందటపోయింది ఆ మాటవద్దని ఎన్నిసార్లు చెప్పాను ఇప్పటికి. తీసుకుపోయి నీ ప్రియుడికిచ్చుకున్నావు. రామంగాడు మొదటిసారి నీవైపు అదోలా చూసినప్పుడే నేననుకున్నాను, మీ ఇద్దరూ కలిసి నాకొంప ముంచుతారని. రోజూ మీ గురించిన కబుర్లు ఆనోటా ఈనోటా వింటూనే ఉన్నాను. కానీకి కొరగాని వెధవాయ్‌డు. ఏదో కొంచెం డబ్బు సర్దమని అడుగుతుంటాడు. గుడికి వెళ్లినట్టు వెళ్ళి కొత్త నెక్లెసు అందించి వొచ్చావు.'

'రామ! రామ ఎందుకు నన్నిలా చిత్రవధ చేస్తారు. అతనితో నేనెప్పుడూ మాట్లాడికూడా ఎరగనే మామీద లేనిపోని అనుమానంతో, ఎందుకిటువంటి మాటలు...' మరి మాట్లాడలేకపోయిందామె దుఃఖంతో.

ఆమెని చూస్తుంటే అమితంగా జాలి వేసింది రంగకి.

'ఛీ! దౌర్భాగ్యుడా! కట్టుకున్న భార్యమీదే కథలల్లుతావేందుకురా? ఆ బోడి నెక్లెసు నా దగ్గరుంది. సాయంత్రం నీ పిల్ల మెళ్లోంచి అది కొట్టేసింది నేనే' అని గట్టిగా అరవాలనిపించింది.

'తెల్లారి లేచి నీ ప్రియుడి దగ్గరకే పోతావో, నీ పుట్టింటికే పోతావో నీ యిష్టం. ఈ ఇంట్లో మాత్రం నీకు స్థానం లేదు' వచ్చి భర్త కాళ్ళమీద వాలిపోయిందామె.

'మన పిల్లమీద వొట్టు. నేనే పాపం ఎరగను. నన్ను అనవసరంగా అనుమానిస్తున్నారు. నలుగురిలో నవ్వులపాలు చెయ్యకండి. మిమ్మల్ని విడిచి నేనెక్కడికీ వెళ్లను. వెళ్లలేను. మీరే నా సర్వస్వం.'

'ఛీ!' కాళ్ళమీద పడి మొరపెట్టుకుంటున్న భార్యను కనికరం అన్నది లేకుండా విసిరికొట్టాడు. నిండా ముసుగు తన్ని పడుకున్నాడు.

'పిల్లలు పడుకున్న మంచం పట్టె మీద తల ఆన్చి వెక్కి వెక్కి ఏడుస్తోందామె.

రంగ గుండెల్లో ఏదో కదలిక.

జాలన్నది లేని ఆ గుండెల్లో కొత్త గుబులు.

ఏడుస్తున్న ఆమె ఒకవైపు, సరోజిని ఒకవైపు. ఎవరెక్కువో తేల్చుకోలేక పోతున్నాడు.

ఈ నెక్లెసు రేపు సరోజిని మెళ్లో అలంకరిస్తే సరోజిని తనదై పోతుంది. ఎన్నాళ్లనించో ఎదురు చూస్తున్న తన కోరిక పండుతుంది.

కానీ...కానీ... ఎలా? ఈ నెక్లెసు వెనుక వున్న అభాగ్యురాలి కథ తెలిసి కూడా, సరోజిని మెడలో రోజూ ఈ నెక్లెసు చూస్తూ మనశ్శాంతిగా బ్రతగ్గలడా తను. తల్చుకుంటే తను రేపీపాటికి మళ్లీ ఇంకో నెక్లెసు ఎక్కడైనా కొట్టెయ్యలేకపోడు. ఇటువంటప్పుడు ఈ అమాయకురాలి సంసారాన్ని ముక్కలు చెయ్యడమెందుకు?

తను పుట్టి బుద్ధెరిగాక ఇంతవరకూ ఒక్క మంచిపనికూడా చెయ్యలేదు. తను! అనవసరంగా నిందలు మోస్తున్న ఆ అమాయకురాలి నూరేళ్ళపంట నిలబడేటట్టు తను చెయ్యగలిగితే అదే పదివేలు. స్థిరంగా నిశ్చయించుకున్న రంగ తన ఆలోచనకి తనని తనే మెచ్చుకున్నాడు. నెక్లెసుని కిటికీలోంచి లోపలికి జారవిడిస్తే సరి. నెక్లెసు ఇంట్లోనే దొరికినందుకు సంతోషిస్తుందామె.

అది దొరికిపోయినందువల్ల భార్యని ఇంటినించి గెంటివేయడం ఆ మహానుభావుడితరం కాదు. ఇంకే ఏ కారణం చూపించి గెంటుతాడు?

వాన వెలిసింది. గాలి హోరుమాత్రం తగ్గలేదు.

మెల్లిగా కిటికీలోంచి లోపలికి నెక్లెసు జారవిడిచిన రంగ తృప్తిగా గాలి పీల్చాడు.

తను చేసిన మంచిపని సరోజినికి చెప్పుకోవాలనిపించింది. కాని చెప్పలేడు. తాను దొంగనని సరోజినికి తెలిస్తే ఎలా? ఈ కథ తనలోనే దాచుకోవాలి. మెల్లిగా రోడ్డుమీదకొచ్చి, ఆ

ఇంటివైపు ఒకసారి చూసి ముందుకి సాగి పోయాడు రంగి.

*　　　*　　　*

మర్నాడు సాయంత్రంగానీ సరోజిని దగ్గరకి వెళ్ళడానికి వీలవలేదు రంగకి.

గాజులు గలగలలాడుతుండగా, జడలో జాజిమొగ్గలు గుబాళిస్తుండగా తలుపు తీసింది సరోజిని.

నిండుగా ఉన్న సరోజిని మెడచూసి నెత్తిన పిడుగుపడింది రంగకి. అడుగు ముందుకి వెయ్యలేకపోయాడు.

'అదే! అదే జాజిమొగ్గల నెక్లెసు. ఇదెలా సంభవం.'

నవ్వు లొలకపోసింది సరోజిని. 'ఏం? అలా నిలబడిపోయావ్! నువ్వు నా ఇంటికి వచ్చినా మానినా ఇంక ఇవాళొక్కరోజే'

సరోజిని మాటల అర్థం కాలేదు రంగకి.

అప్రయత్నంగా లోపలికి నడిచాడు.

తలుపు గడియవేసి వెనకే నడిచింది సరోజిని.

'ఈ నెక్లెసు ఎక్కడిదని చూస్తున్నావు కదూ. నేను నీకు మొన్న చెప్పాను గా! నువ్వుగాని, ఆ వెంకట్రావుగానీ ఎవరు ముందు నాక్కావలసిన నెక్లెసు బహూకరిస్తే వాళ్ళకి నేను అంకితం అని. గుర్తుంది కదూ! నాకు నువ్వెంతో ఆ వెంకట్రావూ అంతే...' ఏమిటేమిటో చెప్పుకుపోతోంది సరోజిని.

రంగ మనసు ఇక్కడ లేదు.

రాత్రివాన, ఆ పెంకుటిల్లు, ఆ స్త్రీ, నెక్లెసు కళ్ళల్లో కదులుతున్నాయి. మనసంతా అవే ఆక్రమించుకుపోయాయి.

ఇన్నిటివెనకా ఏదో అనుమానం...

'రేపే మా ప్రయాణం. నన్ను హైదరాబాద్ తీసికెళ్ళి అక్కడ మకాం పెడతానన్నాడు వెంకట్రావు ఇలు చూసుకుని మద్రాసు వెళ్తాం. అవకాశం దొరికి నప్పుడు నన్ను సినిమాతారగా చేస్తానన్నాడు. నాకు సినిమాల్లో నటించాలని ఎప్పటినించో కోరికగా ఉంది. అదే చెప్పాను అతనితో. నేను సినిమాతారనయితే నావల్ల అతనికూడా పేరొస్తుందిగా. అందుకే గావును అవకాశం దొరికినప్పుడు తప్పకుండా సినిమాల్లో చేరమన్నాడు.'

జాజిమొగ్గల నెక్లెసు సవరించుకుంది సరోజిని.

బలవంతాన నవ్వు తెచ్చుకున్నాడు రంగ.

సరోజిని భుజంమీద చెయ్యి వేశాడు.

నెక్లెసు అందాన్ని చూస్తున్నట్టే చూస్తూ వెనకవైపు చూశాడు 'S' అన్న అక్షరం కొట్టొచ్చినట్టు కనిపించింది.

కాళ్ళక్రింద భూమి కంపించినట్టయింది.

నిలబడలేక పక్కనున్న బల్లమీద చెయ్యానుకున్నాడు.

'ఏవిటది? అలా అయిపోయావేం? కూర్చో కాసేపు పాపం. నీకు చాలా బాధగా ఉండి ఉంటుంది.' నిర్లక్ష్యంగా నవ్వింది.

'వెంకట్రావిల్లు ఎక్కడుందో నీకు తెల్సా?' నూతిలోంచి వచ్చినట్టుంది రంగ కంఠస్వరం.

'ఎలిమెంటరీ స్కూలువీధిలో పెద్ద తంగేడు చెట్టున్న పెంకుటిల్లే వాళ్ళది. ఏం అతనితో దెబ్బలాటకి వెళ్తావా?' విరగబడి నవ్వులోంచి సరోజిని.

'సరూ!' బాధతో మెలికలు తిరిగింది రంగహృదయం.

కళ్ళముందు ఎన్నోదృశ్యాలు కనపడుతున్నాయి.


తను పడేసిన నెక్లెసు ఆమె కంటే ముందు అతనే ఏరాత్రో, తెల్లారుజామునో చూసి తీసుకున్నాడన్న మాట. భార్యని ఇంటినించి తరిమి, ఆ నెక్లెసు సరోజిని మెళ్ళో అలంకరించి, సరోజినితో సహా ఈ ఊరినించి ఉడాయిస్తున్నాడు. ఊహించుకోగలిగాడు రంగ.

ఏమిటేమిటో చెప్పుకుపోతోంది సరోజిని.

వినే పరిస్థితిలో లేడు రంగ.

'నీకేం చెప్పినా అర్థం చేసుకునే స్థితిలో నువ్విప్పుడు లేవు సరూ. పైగా నేను నిన్ను పొందలేకపోయినందుకు ఆ వెంకట్రావుమీద కక్షకట్టి కట్టుకథ అల్లాననుకుంటావు. వద్దు! వద్దు నేనేం చెప్పలేను. నేనేం చెయ్యలేను' మనసులోనే అనుకుంటూ నీరసంగా అడుగులు వేస్తూ వెళ్ళిపోతున్న రంగవైపు ఆశ్చర్యంగా చూసింది సరోజిని.

'ఏవిటో ఈ మనిషి' సన్నగా గొణుక్కుంటూ కింద చీర అంచు సరిచేసుకుందుకు వొంగుంది. జడలో జాజిమొగ్గలు మెత్తగా, మత్తుగా మెడమీద తగిలాయి. లేవబోతుంటే మెడలో జాజిమొగ్గల నెక్లెసు సన్నగా, పదునుగా మెడమీద గుచ్చుకుంది. ●



వారఫలం

13-2-1970 శుక్రవారం మొదలు 19-2-1970 గురువారం వరకు

మేషం భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

వృషభం : వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది సాటివారిలో గౌరవం లభిస్తుంది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. అధికార్లవలన జరిగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మిధునం : అధికవ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి రాగలదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది వారం మధ్యలో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో వృత్తిలో శ్రమ కలుగుతుంది. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితులు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి

సింహం అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు. వారం ఆఖరులో మీరు ప్రయోజనంలేని శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరుతాయి. అధిక వ్యయం జరుగుతుంది.

కన్య . వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

తుల : లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం మధ్యలో అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలో కార్యభారం పెరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం · భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వారం మధ్యలో అధిక వ్యయం జరుగుతుంది. ఉద్యోగంలో చికాకులు యేర్పడతాయి వారం ఆఖరులో వృత్తివ్యాపారాల్లో అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు ప్రయాణాలోచనలు చేస్తారు. వారం ఆఖరులో నమ్మినవారివల్ల ఇబ్బందులకు గురి కాగలరు

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

మకరం · వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సాటివారితో మాట పట్టింపులు తగవు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది.

కుంభం : సామాన్యమైన పనులకు కూడా యెంతో కృషిచేయవలసి వస్తుంది. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో ఆదాయం వారం మధ్యలో పెరుగుతుంది. ఏ వ్యవహారంలోను ఇతరుల మీద ఆధారపడటం తగదు

స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మీనం : వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి మీకు ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి

—మహేష్


ఒకే ట్యూబుతో ఐదు రకాల ఫినిష్‌లు!
□ వివిధోపయుక్తమైనది—ఒక ట్యూబును వివిధ అప్‌కొలైట్ బేస్ పెయింట్లతో వాడవచ్చును. వెంటనే మీకు నచ్చిన ఫినిష్‌లు—అద్దము వంటి మెరుగు, మందమైన మెరుగు, మేట్ (తళతళలాడని) మెరుగు, హేమర్, మెటాలిక్ వంటి ఫినిష్‌లు—వస్తాయి.
□ వీటికి అప్‌కొలైట్ బేస్ పెయింట్లను ఎంచుకోండి: సింథెటిక్ ఎనామిల్, అక్రిలిక్ ఎమల్షన్, డెకోప్లాస్ట్ వాల్ ఫినిష్, సింథెటిక్ మేట్, హేమర్ మరియు మెటాలిక్ మరియు అక్రిలిక్ వాషెబుల్ డిస్‌టెంపర్.
□ కావలసిన రంగు తక్షణమే తెచ్చేది మేజిక్‌టచ్.
మేజిక్‌టచ్
కావలసిన రంగును తక్షణమే తెచ్చేది
Apcolite
majiktouch
ఎక్కడ రంగు కావలెనో
అక్కడ
ఏషియన్ పెయింట్స్
ఏషియన్ పెయింట్స్
LPE-AIYARS A 192A TEL



జరిగిన కథ

రాజ్యలక్ష్మమ్మగారి కొడుకు రాజశేఖరం అతనికి రాధతో వివాహమైంది కాని, కొన్నాళ్ళకే ఆమె అందరికీ దూరమైపోయింది రాజశేఖరం రాధ తలపుల్లో పిచ్చివాడైపోయాడు భరించుకోలేక తనకి సాయంగా వుంటుందని రాధ చెల్లెలు మాధవిని రమ్మని రాసింది రాజ్యలక్ష్మమ్మ. రాజశేఖరానికి మాధవిలో రాధ కనిపించింది అతనికి కొంత శాంతి కల్గింది. మాధవి అన్నగారు సారథి. అతనికి అరుణతో పెళ్లవుతుంది. మాధవిపై సారథి ఎక్కువ అనురాగం కనబరచడం అరుణకి ఇష్టముండేది కాదు. ఫలితంగా యిదరి మధ్య వివాదాలు వస్తుండేవి. శ్రీకాంత్ తనని ప్రేమించాడని మాధవికి తెలుసు కాని, అనురాధ మనసు తెలిసిన మాధవి తనపైన ఆశలు పెట్టుకోవద్దని శ్రీకాంత్‌కి చెప్పేస్తుంది శ్రీకాంత్‌కీ అనురాధకీ దగ్గరుండి పెళ్లి చేయించేస్తుంది మాధవి ఆమె పిల్లలతో ఎక్స్‌కర్షన్‌కి వెళ్లినప్పుడు రాజశేఖరం కనిపిస్తాడు. అతనికి టి. బి అని విని చాలా బాధ పడుతుంది.

14

'ప్రిన్సిపాల్'తో చెప్పి తన సామానంతా సర్దుకుని బయల్దేరింది. మాధవిని చూడగానే నిర్ఘాంత పోయాడు రాజశేఖరం. బొమ్మలా చూస్తూండిపోయాడు.

'ఏం? అలా తెల్లబోయి చూస్తున్నావ్? చెప్పా పెట్టకుండా వచ్చాననా!' అన్నది మాధవి.

'ఊహూ!'

'మరి?! ఈ మాధవిని తప్పించుకుని పారిపోదామనుకొన్నావా?'

'ఎందుకూ?'

'అబద్ధాలాడడం కూడా నేర్చుకున్నావా బావా!'

'అబద్ధాలా?! ఏమన్నాను?'

'జ్యోతిష్యం అని నమ్మించావే? మరో అమ్మాయి నీ జీవితంలోకి వస్తే మరణిస్తుందని అందమైన అబద్ధం ఆడావే?'

'అవును నిజమేగా మరి?'

'ఎవరా జ్యోతిష్కుడు?'

'ఈ క్షయరోగే!'

'ఎంతకాలం యిలా దాచుకుందామని రోగాన్ని?'

'ఇక ఎంతోకాలం సాగదులే' నిట్టూర్చాడు.

'అందుకే నువ్వంటే అత్తయ్యకు భయం. ప్రతిదాన్నీ కొండంత జేస్తావు— విచారంతో కుమిలిపోతావు.'

అతడు మాట్లాడకుండా వుండిపోయాడు—అతడు వుండడానికి ఆ గదే బావుంటుందని నిశ్చయించుకుని శుభ్రం చేసింది. పక్క దులిపి వేసింది—వెలుతురు బాగా వచ్చే చోటుకు మార్చింది పడకను కంటికి కింపుగా వుండే విధంగా తీర్చి దిద్దింది.

అన్నింటినీ పొందికగా అమర్చి ఫలానా చోటికని చెప్పకుండా ఆ డాక్టరు దగ్గరికి బయల్దేరింది.

మాధవి ఆ డాక్టర్ని ఏమేమి ప్రశ్నించిందో గానీ బయటికి వచ్చేసరి కామె వదనాన పరుచుకున్న కాంతిరేఖల్లో నీలి నీడలు తొంగిచూస్తున్నాయి. రాజశేఖరం స్నేహితుడు ఆమె ముఖాన్నిచూసి ఏదో అడగబోయి ఆగిపోయాడు.

'ఎక్స్‌రే తీస్తానంటున్నారు' అన్నది.

'మళ్లీ ఎందుకు?'

'లంగ్స్ బాగా దెబ్బతిన్నాయంటున్నారు, అని బావకు చెప్పకండి.' తల వూపాడతడు. ఇరువురూ కలిసి యింటికి వచ్చారు మౌనంగా.

'ఏమన్నాడు? డాక్టరు? ఇంకా ఎంత కాలం బ్రతుకుతానంటున్నాడు?' — ప్రశ్నించాడు రాజశేఖరం నవ్వుతూ. ఆ నవ్వులో విరక్తి అలలా లేచి పడుతోంది.

'ఆ సంగతి నే నడగలేదు.'

'మరెందుకు వెళ్లావు? నిజం దాచినా కొన్నాళ్లకు బయట పడుతుంది. ఏమైనా నాకేం భయంలేదు కానీ అమ్మే బాధపడుతుంది. అందుకే విచారంగా వుంది..... ఈ మందులన్నీ అనవసరం మాధవీ! నేనూ డాక్టర్నే ఇక లాభంలేదు. అమ్మ దగ్గరికి వెళ్లిపోదాం. కొన్నాళ్లయినా అమ్మఒడిలో ప్రశాంతంగా విశ్రాంతి తీసుకుంటాను. నువ్వున్నావు. అమ్మ వుంది. ఇంకా భయం ఎందుకు? మీ యిద్దరికన్నా ఆత్మీయు లెవరున్నారు? ఆత్మీయుల చేతుల్లో శాశ్వతంగా నిదురపోతాను ..ఏం! మాధవీ!'

'ఇంకా బ్రతికే వున్నాను బావా!'

'అదే మాట మాధవీ!'

'నే నెంత మొండిదాన్నయినా హృదయం వుందని మరిచిపోకు.'

'లేదని నేనన్నానా?'

'మరి అంత ఘోరాన్ని ఎలా విన్పించావిపుడు? నేను మనిషినిగాననుకున్నావా? బాధలకీ, బంధాలకీ అతీతురాల్ని అనుకున్నావా? చీకూ, చింతా లేకపోవడానికి శిల ననుకున్నావా?' బాధతో వొందిరిగిపోయిందామె స్వరం.

'ఇందులో ఘోరమేముంది?! ఉన్న నిజాన్ని చెప్పాను. అంతేగా! నిజమే.

నిజం వినడానికి కఠినంగానే వుంటుంది. కానీ ఏం చేస్తాం?'

'అవును ఏం చేయగలరెవరైనా? నన్ను 'వద్దు' అని దూరంగా జరిగి కూర్చునే వాళ్ళని.'

'మాధవీ! నేనెందుకు మీ అందర్నీ వదులుకుని యిలా బ్రతుకుతున్నాననుకుంటున్నావ్? ఇది అంటువ్యాధి అని నీకు తెలియదూ? ఇంకా ఎంతమందిని బలి తీసుకోను? మరీ అంత కఠినుడుగాదు నీ బావ' ఆవేదనతో విలవిలలాడి పోతోందతని హృదయం. అంతరాన దాగివున్న బాధ కెరటంలా ఎగసిపడుతోంది.

'అమ్మమాట తలుచుకుంటేనే గుండె తరుక్కుపోతోంది. ఈసంగతి తెలిస్తే ఏమైపోతుందో నీకు తెలియదా? అణుమాత్రమైనా సుఖమెరుగని అమ్మని జీవిత సంధ్యాకాలంలో యింకా బాధపెట్టనులే మాధవీ! నాకర్మకు నన్ను వదిలి వెయ్యి తుది ఘడియల్లో కబురంపుతాను'

'బావా! నువ్వసలు మనిషివేనా? ఎందుకిలా మాట్లాడుతున్నావ్? తల బ్రద్దలు కొట్టుకుంటేగానీ నీ ధోరణి ఆగదా?'

'వద్దు మాధవీ! వద్దు దయచేసి ఈక్షయ రోగికోసం నీ నిండు జీవితాన్ని బలిచేయవద్దు నన్నేమైనా అను. కానీ నేను ఒప్పుకోలేను. వాడు ... రంజిత్ ఓ నర్సును పెట్టాడు. ఆమె చూసుకుంటుంది అన్నీ. ఇంకా కొన్నాళ్ళ టైముంది. ఆరోజున నిన్ను తప్పక పిలువనంపుతాను. నీ ఒడిలోనే ఆఖరి శ్వాస విడుస్తాను. అమ్మ అంత ధైర్యంగా వుండలేదు ఎంతైనా కన్నబిడ్డను గదా! ఆ స్థితిలో చూసి నిలబడలేదు'

'అవును బావా! నిజం చెప్పావు. ఈ మాధవి మనిషిగాదు' పెద్దరాయి. నేనేమీ బాధపడటంలేదులే చెప్పు! వూ! ఆగిపోయావే? కానీ ఒకటి గుర్తుంచుకో ఈమాధవి నీకంటే చిన్నది'

నవ్వాడతడు ప్రక్కకు వత్తిగిలుతూ.

'అందుకే చెబుతున్నాను హైదరాబాదు వెళ్ళిపొమ్మని.'

'వెళ్ళనంటే...'

'మళ్ళీ నీకు కన్పించదీ బావ'



'నువ్వా పని చేయలేవు.'

'పిచ్చిపిల్లా! నన్నెవరాపుతారు' నిరాశ నిండుకొచ్చిందతని నేత్రాలలో.'

'చూద్దువుగాని! ఎవరాపుతారో!' అని ఆమె లేచి వెళ్ళిపోయింది.

ప్రతిరోజూ డాక్టరు వుదయమూ, సాయంత్రమూ వచ్చి పరీక్షించి మందులు వ్రాసియిచ్చి వెళుతున్నాడు. ఇంజక్షన్లు టాబ్లెట్లు వాడుతున్నాడు. బలమైన ఆహారం పెట్టించు తున్నాడు.

వద్దనేవాడు రాజశేఖరం నిరాశనిండిన స్వరంతో. మాధవి తల్లిలా, ఆప్త మిత్రుడిలా లాలించి తినిపించుతోందో రోజున, శాసించుతుంది మరోసారి, ధైర్యం నింపుతుంది అనుక్షణమూ. ఆ క్షయరోగి హృదయాన నిరాశాబీజం మొలకెత్తి వూడలు వేయకుండా అహర్నిశలూ కంటికి రెప్పలా కాపాడుతోంది.


ఏమాత్రం నిరుత్సాహం తొంగి చూసినా వెంటనే పరిహాసాలతో మధురాను రాగపూర్ణ వాక్కులతో మనోవ్యథను మాయం జేస్తోంది. ఆశాదీపాన్ని వెలిగించ డానికి అహరహం శ్రమించుతోందా అను రాగమయి

'ఆశ మానవుణ్ణి జీవింపజేస్తుంది. కానీ మానవుడే లేడిక్కడ' అన్నాడా రోజున.

'ఒక్కమాట విను బావా! ఏం జరుగు తుందో అన్నభయం ముందుకు పోనీయదు. భవిష్యత్తును ముందుగానే భయంకరంగా వూహించుకో గూడదు. ఆత్మవిశ్వాసం వుండాలి మనిషిలో. అదే అన్నింటినీ జయించుతుంది. జరిగేదాన్ని బట్టుకుని నిరాశతో క్రుంగిపోవడం కూడా ఓరకం బలహీనతే. నన్నడిగితే అది పిరికివాళ్ళ లక్షణమంటాను. ఏమైనా సరే! ఎన్ని అవాంతరాలు ఎదురు వచ్చినా సరే! వెను దిరిగి రాగూడదు. ముందుచూపే వుండాలి. సాగిపోతూనే వుండాలి.'

'ఏమిటో మాధవీ! నిన్ను చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోంది. ఇంకా ఏ ధైర్యంతో, ఎంతటి ఆత్మవిశ్వాసంతో ఈ క్షయ రోగికి సేవ జేస్తున్నావోగానీ, నాకు మాత్రం నమ్మకం లేదు, నీ ప్రార్థన ఆ పరంధాముడు వింటాడని. అయినా నీ కెందుకీ బాధ?!' చివరి మాటల్ని ఒత్తి పలికాడు.

ఆమె సమాధానం చెప్పనేలేదు ఎప్పటిలా. మౌనంగా దిక్కులు చూస్తూండి పోయింది.



మాధవి పరిచర్య ప్రారంభమై నెల రోజులు దాటిపోయింది. రాజశేఖరం పరి స్థితిలో ఏ మార్పూ లేదు. రోగం పెర గనూ లేదు. క్షీణించనూ లేదు. డాక్టరు కూడా ఏ మాత్రం ఆశాజనకంగా మాట్లాడటం లేదు.

'ఏమంటారు? డాక్టరుగారూ! బావ కోలుకుంటాడా?' ప్రశ్నించింది మాధవి ఆరోజున.

'ఏమాటా చెప్పలేనమ్మా! నీ పరిచర్యే యిన్నాళ్ళ రోగాన్నలా నిలబెట్టింది. కానీ అతని మనస్సున మనో వ్యథ ఎక్కు వైపోతోంది.. 'నేనున్నాను. నీ కోసమే' అని అర్పించుకునేవాళ్ళు కావాలి. అపుడే మైనా మార్పు రావచ్చు. నాతో వోసారి అన్నాడు—డాక్టరుగారూ! నా కోసం విచా రించేవాళ్ళు లేరు. ఒక్క అమ్మే వుంది. అమ్మకోసం బ్రతకాలన్పించినా ఏదో నిరాశ నన్ను ముందుకు పోనీయడం లేదు. ప్రాణంలో ప్రాణమైన ఓ స్నేహితుడు కావాలన్పించుతోంది డాక్టర్! మనస్సున మనస్సైన వో మధురహృదయం అండ వుంటే చాలు. నా కింకేమీ అక్కర్లేదు. కానీ నా కంత అదృష్టం లేదులెండి. నేనసలు రానీయనెవర్నీ అంత సన్ని హితంగా. నా కోసం మరొకర్ని బలిజేయ లేను' అని. ఎంతో ఆవేదనచెంది అలా కన్నీరు పెట్టుకున్నాడమ్మా! కానివ్వు! ఇంకా కొన్నాళ్ళు చూద్దాం' అన్నాడు డాక్టరు.

నిశ్శబ్దంగా వుండిపోయిందామె. ఆ డాక్టరు సెలవు దీసికొని వెళ్ళిపోయాడు.

అయినా మాధవి అక్కడే నిలబడి వుందింకా. ఎన్నో వూహలు తరంగాల్లా లేచి పడుతున్నాయి మనస్సున. ఆలోచన లతో, అంతులేని వూహలతో అలాగే చూస్తూండిపోయింది ఎంతోసేపు

'మాధవీ! మంచినీళ్ళిచ్చి వెళ్ళు! మందు వేసుకుంటాను' లోపలినుంచి రాజ శేఖరం పిలిచాడు.

'వస్తున్నాను' అన్నదామె ఆలోచన ల్లోంచి తేరుకుని. ఎప్పటిలా ఏదో వో సంగతి చెబుతూ అతనితో వాదన వేసుకో లేదామె. మౌనంగా గ్లాసు అందించి కిటికీ దగ్గరకువెళ్ళి నిల్చుంది. రాజశేఖరం ఆశ్చర్యపోయాడు. సెలయేరులా గలగలా


పనిలో విశ్రాంతిలో
ఆనందం పొర్లనీయండి
గొప్ప రుచికి A-1 డస్ట్
సువాసన మారితం—
డబ్బు ఆదాచేస్తుంది !
Brooke Bond Tea
Brooke Bond
A-1 Dust Tea
బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్యాకెట్టుకు
హెచ్చు కప్పుల మంచి టీ
BB 5380

మాట్లాడుతూ, నవ్వుతూ, నవ్విస్తూ విరిసిన పూవులా, మెరిసే తారకలా, వుత్సాహాన్నందించే ఆ అనురాగమయి నిశ్శబ్దంగా వుండిపోయింది.

కారణం అతని వూహ కందడం లేదెంత ప్రయత్నించినా. ఆమె దేనినో చూస్తోంది. ఆ సువిశాల నయనాల్లో ఏవో వూహలు మెరుపుల్లా విరిసిపోతున్నాయి. ఏదో నిర్ణయం వ్రాయల లాగుతోందా కన్నులలో — ఆమెనే చూస్తూండిపోయాడు.

దగ్గు వూపిరి సలపనీయకుండా వచ్చింది ఒక్కసారే. మాధవి గభాలున దగ్గరకువచ్చి పట్టుకుంది గుండెలమీద చేయివేసి రాసింది ప్రశాంతంగా వుంటుం దన్న వూహలో. నాలుగైదు నిమిషాల వరకూ దగ్గుతూనే వున్నాడతడు. ఆవేగం తగ్గిన తరువాత ఆయాసంతో పడుకున్నాడు కళ్ళు మూసికొని.

మాధవి అతనివంకే చూస్తూండి పోయింది. కానీ ఎప్పటిలా 'నువ్వెందుకు లేవావు? ఎన్నిసార్లు చెప్పాలి ఆలోచించవద్దని' అని వారించనూ లేదు విసుగుదల ప్రకటించనూ లేదు అనురాగపూర్ణమైన ఆగ్రహాన్ని ప్రదర్శించనూ లేదు. యంత్రంలా దగ్గు వెరరాగానే దగ్గరకు వచ్చింది పరిచర్య చేసింది. కానీ అక్షరమైనా వెలువడలేదా పెదవులనుంచి.

ఆయాసంతో, నీరసంతో ఆలోచించ లేక నిర్వ్యాణగా పడుకున్నాడతడు. కొంత సేపటికి కదిలి వెళ్ళిపోతూండగా అన్నాడతడు—

'అలా వున్నావేమిటి? మాధవీ! ఒంట్లో కులాసాగా లేదా?'

'ఉహ్హ! ఏం లేదు బావా! బాగానే వుంది' అంటూ వెళ్ళిపోయింది ఆగకుండా. లదివరలో అయితే అతడలా పెదవి విప్పగానే వుత్సాహం పొంగిపోయే కబుర్లు చెప్పేది వోపికగా గంటలకొందీ కూర్చుని.

ఆ ఆలోచనలలోనే నిదురలోకి జారి పోయాడతడు.

పిలిమేఘాలు వూసులాడుకుంటున్నాయి. ఉండివుండి గర్జిస్తోందో మేఘం. తుంపరలు ఆరంభమయ్యాయి సన్నగా. సన్నని జల్లు వచ్చి చెంపల్ని తడిపిపోయింది.

మనుషులరా ...

మెలుకువ వచ్చిందతనికి — చల్లని గాలి పరుగులు పెడుతోంది. క్రిందవున్న తోటలోనుంచి మల్లెల పరిమళాలు గాలి తెరల్లో లీనమై పరుగులెత్తుతున్నాయి. సన్నని తుంపరే, చిన్న జల్లులా మరోసారి మర్యాదచేసి వెళ్ళింది. మనస్సుకు ఏ వూహా లేదతనికా చల్లని వేళలో.

కనులు తెరిచి ఆ జల్లులవంకే చూస్తూండి పోయాడు. నుదుటిమీది నుంచి నీటిబిందువులు ముత్యాల్లా జారి పడుతున్నాయి. అతనికా వాతావరణం ఎంతో హాయిగా వుందనిపించింది. నీటి తుంపరలు ముఖాన పడుతున్నా రవ్వంతైనా కదలలేకపోయాడు. ఆరోగ్యానికది కూడని దని తెలిసి కూడా నిర్లక్ష్యంగా వుండి పోయాడు.

అంతలో తలుపులు తెరుచుకున్నాయి.

'అరె! అదేమిటి బావా!! వర్షం పూర్తిగా తడిపివేస్తోందిగా! అలా కదల కుండా పడుకున్నావేమిటి? నన్ను పిలవ కూడదూ? ఏమిటిలా తడిసిపోయింది ముఖమంతా! అరే! తలగడా, దుప్పటీ కూడా తడిసి పోయాయిగా! ఇలా అయితే నాకేం బావుండదబ్బాయ్! లే! కొంచెం జరుగు ఆ! మరోసారి యిలా చేశావంటే వూరుకోను' ఆశ్చర్యపడించి ఆజ్ఞాపించింది బెదిరించి లాలనగా ఆవలికి జరిపింది.

అపుడే విరిసిన మల్లియలా స్వచ్ఛంగా మెరిసి పోతోందామె. ఉదయాన కమ్ముకున్న నీలితెరలు మచ్చుకైనా లేవు. నవ్వులో వుత్సాహంతో నిండి వూగి పోతున్నదామె. రాజశేఖరం ఆశ్చర్యంగా చూస్తూండి పోయాడు.

'ఏమిటో విశేషం? దేవకన్నె మించి పోతున్నావు! అందంలో. అనూరాధ వాటు వ్రాసిందా? శ్రీకాంత్ మళ్ళీ నిన్ను కలలో వూహించుకుని మహా చిత్రం వ్రాశాడా??'

'ఆ వూహలన్నీ ప్రత్యేకంగా నిమాట్లాడకుండా పడుకోండి దొరగారూ! అంటు నిన్నిలా వదిలి వేయలేనూ.'

'ఏం చేయాలో?'

'ఆలోపలున్న హృదయాన్ని బావా తీసి పెట్టెలో దాచివేయాలి. శుభ్రంగా వుంటుందపుడు. ఏ ఆలోచనా రాకుండా హాయిగా చెప్పినమాట వింటావు.' అనురాగం వరదలై పొంగి వస్తోంది. అంత మధురాతి మధురంగా విన్పించుతోందతనికి పిలియలా.

'ఇంకానయం! టీచరువై పోయావ్! బతికిపోయాను డాక్టరివైతే అంతపని జేశ్శేదానివే!' భయం నటించాడతను నవ్వుతూ.

'ఇపుడుమాత్రం నీ హృదయం నీ దగ్గరే వుందని నమ్మకమేమిటి బావా!'

'అది రహస్యం. చెప్పగూడదు' అన్నాడతను.

'అలా దాచుకోవడం అసంభవం యిక. ఈ మాధవి నీ గుండెల్లో కదులుతూన్న ప్రతి వూహాని పట్టేస్తుంది. జాగ్రత్త'

'అంత అదృష్టం నాకులేదు మాధవీ!' నిట్టూర్చాడు

'అయినా నెందుకింత శ్రమ మాధవీ! హాయిగా వెళ్ళి నీ వుద్యోగం సుప్ప చేసుకో ఏదో నాలుగునాళ్ళుండి రాలిపోయేవాణ్ని. నన్ను పట్టుకుని వ్రేలాడినా లభించేది శూన్యమే. సెలవు అయి పోయాయిగా? లేపో, ఎన్నాళ్లో దొరకవు దేవు'

'నీ సలహాలకు సంతోషించుకున్నాం గానీ పడుకోవయ్యా మహానుభావా! నీ కెందుకంత తాపత్రయం నా వుద్యోగం గురించి? నే నసలు వుద్యోగం చేయను. రిజైను యిచ్చేశాను.'

'ఏమిటీ? రిజైను నిచ్చేశావా? ఎందుకూ? ఎప్పుడూ?!' ఆవేగం దగ్గుతో వూపిరి లేపిందతణ్ణి. దగ్గు తూనే లేచి కూర్చున్నాడు ఓపిక జేసికొని దగ్గు తెరలు తెరలుగా వస్తూనే వుంది.

వెంటనే మాధవి లేచివచ్చి గోడకి ఆనిన గడ ఆన్చి దానిమీద వాలి పడుకునేట్లు అమర్చింది. ప్రక్కనే కూర్చుని మంచినీళ్ళు త్రాగించింది ఆయాసపడుతూనే వున్నాడింకా. అయినా ఏదో మాట్లాడ బోయాడు—

'అబ్బ! వూరుకో బావా! నీకు పుణ్యముంటుంది. నీ కోసం వుద్యోగంగాదు ప్రాణాలైనా వదులు కుంటాను నీ వాలు... ఈ మాధవికి

తోబుట్టువని గుర్తుంచుకో. బావని వదులుకుని మాధవి నవ్వుతూ, బ్రతుకుల్లతూ తిరుగుతుందనుకోకు.

నువ్వెంత దూరంగా విసిరి వేద్దామనుకున్నా సాధ్యంగాదిక. నన్ను బలవంతం చేయవద్దు'

'మాధవీ !!...'

'మాట్లాడవద్దిక' అతని నోటిపై చేయివుంచి ఆపింది.

అతడు కనులుమూసికొని పడుకున్నాడు. నుదుటిమీద పడివున్న జుత్తును సరిజేసింది. అతడు మాట్లాడకుండా అలాగే గోడకు ఆనుకుని వుండిపోయాడు

అంతలో నౌకరువచ్చి 'ఎవరో బాబుగారు వచ్చారమ్మా! మీకోసం!' అన్నాడు.

కళ్ళు తెరిచాడతడు చలిగాలి వీస్తోందని. పైన దుప్పటి కప్పి వెళ్ళింది హాల్లో కూర్చున్నాడని చెప్పాడు నౌకరు

ఆ అతిథిని చూడగానే ఆ అనురాగమయి నేత్రాలలో ఏదో భావసారేఖలు విద్యుత్తునలదుకొని మెరుపుల్లా మెరిసిపోయాయి.

'చూస్తోండి అనూరాధ ఎక్కడుంది?' శ్రీకాంత్ నివ్వెరపోయాడు. ఎంతో ఆప్యాయంగా ఆహ్వానిస్తుందని అనుకున్నాడు. తన ఆకస్మిక ఆగమనానికి ఆశ్చర్యపోతుందని, 'వచ్చారా! చాలా రోజులైంది మిమ్మల్ని చూసి' అంటుందని భావించాడు. కానీ నిర్వికారంగా పలకరించింది. ఆ సుందరవదనాన ఏభావమూ తళుకు లీనడం లేదు.

'ఇదేమిటి? యిక్కడే వుండిపోయారు? హైదరాబాద్ రారా? స్కూలుకూడా తెరిచారేమో!'

'రాను వుద్యోగం చేయాలన్పించడం లేదు'

'మరేం చేస్తారు? ఎలా ప్రొద్దు పోతోందిక్కడ?'

'అసలు ప్రొద్దు మిగలడమే లేదు. బావ లేచి తిరిగేవరకూ అంతే. నామనసు దేని మీదికీ పోదు.'

'ఆయనకు టి. బి. అటగా! మీరెందుకిక్కడ?'

'మరెవరుంటారు? అత్తయ్య ఎలా వుండగల్గుతుంది యింత పెద్ద వయస్సులో? అయినా నేనుగాక ఎవరున్నారు బావకు?' ఆశ్చర్యంతో అలాగే చూస్తూండిపోయాడతడు.

'సరే! అనూరాధను తీసుకు రాలేదేమిటి? చక్కగా ఈ చుట్టుప్రక్కలవున్న అందమైన ప్రదేశాలన్నీ చూసి వెళ్ళేవని. ఏమంటోంది హైదరాబాదు బావుందంటున్నదా?'

'లేదు. అనూరాధ గుంటూర్లోనే వుంది.'

'అదేమిటి? అక్కడెందుకు?'

'మరెక్కడుండాలి? ఎవరున్నారు హైదరాబాదులో ఆమెకు?'

'మీరుగాక యింకెవరు గావాలి?' అన్నదామె

'నాకు యిష్టం లేదు. ఆమె ఆ యింట్లో వుండటం.'

మాధవి నిర్ఘాంతపోయింది. నోట మాటే రాలేదెంతసేపటికీ.

'ఉత్తరాలు వ్రాస్తోందా?'

'ఎందుకూ? ఎవరికి?'

ఆమె ఆ తరువాత మరో ప్రశ్న వేయలేదు. అంతలో నౌకరు ఫలహారాలు తీసికొనివచ్చి టేబిల్ మీద వుంచాడు. మౌనంగా 'టీ' కప్ అతని ముందుకు త్రోసింది అతను 'టీ' త్రాగుతూండగా లేచి వెళ్ళింది

'నాగులూ అయ్యగారికేం కావాలో చూస్తూండు. నేను బావకు మందువేసి వస్తాను' అంటూ లేచి లోనికి వెళ్ళింది.

రాజశేఖరం 'వచ్చిందెవరని ప్రశ్నించాడు.' శ్రీకాంతుడని తెలిసే

'ఎందుకు వచ్చాడట? నీ కోసమా? వెఱ్ఱి మాధవీ! నాకెంతో ఆనందంగా వుంటుంది మీ యిద్దర్నీ తలుచుకుంటేనేం అతడెంతో మంచివాడు. నీ ఆశలకూ ఆశయాలకూ తగినవాడు వస్తాడని అనుకుంటూనే వున్నానులే, ఎపుడు? మరి రేపే వెళ్ళిపోతారా?' అతడు ప్రశ్నిస్తున్నాడు. సమాధానాలు తనకు తానే చెప్పుకుంటున్నాడు.

'ఆ! రేపే వెళ్లాలనుకుంటున్నాం!' మాధవి తలవంచుకుని సీసాలోని మరిదు గ్లాసులో పోస్తోంది.

'మంచిదే!' అతడు నిశ్శబ్దంగా వుండిపోయాడు కొంతసేపు

'అదృష్టవంతురాలివి మాధవీ! మీ దాంపత్యం చూడముచ్చటగా వుంటుంది. పెళ్ళిఅయిన తరువాత యిక్కడే వుంటారా? లేక ఎక్కడికైనా వెళ్ళే 'ప్లాను' వుందా?'

'అమెరికా, ఆస్ట్రేలియా, అన్నీ తిరిగి రావాలనుకుంటున్నాం! బాగుంటాయటగా ఆ దేశాలు?'

'నిజమే వెళ్ళిరండి.'

'ఊహూ! ఇక రావాలనుకోలేదు. అమెరికాలోనే వుండిపోవాలనుకుంటున్నాం.'

'ఓహో! అలాగా!' పొడి పొడిగా వస్తున్నాయి జవాబులు పున్నకొలదీ.



'అమ్మగారూ! అయ్యగారు పిలుస్తుండారు. ఆరు ఎల్లిపోతానంటుండారు' అన్నాడు నౌకరు గుమ్మంలో నిలబడి.

'ఇలా లోపలికి రమ్మని చెప్పు వాగులూ!' అన్నదామె.

'అరే! వెళ్ళిరా మాధవీ! పోనీ ఈ రోజే వెళ్ళాలనేమో అతని అభిప్రాయం. సామానదీ సర్దరాదూ!' కాళ్ళు ముణుచుకుని కూర్చున్నాడతడు.

'మళ్ళీ ఎపుడు కలుసుకుంటామో! మీ ఆశీస్సులు తీసుకుందామని రమ్మన్నాను.'

'ఆశీస్సులు...' అతడు మాట ముగించకముందే శ్రీకాంతుడు లోనికి వచ్చాడు. అతనిముఖం కందగడ్డలా ఎర్రగా వుంది.

'కూర్చోండి. శ్రీకాంత్ బాబూ! ఈయనే మా బావ! మిమ్మల్ని చూడాలని ఎంతో కుతూహల పడుతున్నాడు' కుర్చీ అతనిముందుకు జరిపింది.

'ఈయనే బావా! మా అనూరాధ మనస్సుపడి పెళ్ళాడిన శ్రీకాంత్ బాబు. ఫారిన్ రిటరన్డ్! ఇంజనీరు చక్కగా బొమ్మలు గీస్తారు.' ఆ ఇరువురు యువకులూ నాటకంలోని పాత్రల్లా చేతులు జోడించారు నవ్వులు పులుముకున్నారు ముఖాల్లో. ఇంగ్లీషులో మర్యాద పాటిస్తూ రెండుముక్కలు మాట్లాడుకున్నారు.

'అనూరాధకి చెప్పండి యింజనీరు గారూ! పెళ్ళికి తప్పకుండా రమ్మని రాక

మనుషులూ ...

పోతే ముఖం చూడనని చెప్పండి. మీరు వెంటబెట్టుకురండీ అసలు! ఇంతెందుకు? అమ్మగార్ని తీసుకురావడం మరిచిపోయేరు!' ఆ యువకులు ఆశ్చర్యంతో సతమతమై పోతున్నారు?

'అనూ అన్నట్లు 'బావ ఆరోగ్యం' కొంచెంగా దెబ్బతినడం మూలాన యింతవరకు వాయిదా వేయవలసి వచ్చింది. పెళ్ళయిన తరువాత బావ అమెరికా వెళ్దామంటున్నాడు. నాకేమో వెళ్ళాలని లేదు. వెళ్ళమంటారా? యిద్దర్నీ ఒక్కసారే.'

'ఇద్దరూ వెళ్తేనే బావుంటుంది.' నోరు విప్పక తప్పలేదతనికి. రాజశేఖరం శిలాప్రతిమే అయ్యాడు.

'ఏమిటండోయ్! అమెరికా, అమెరికా అంటున్నారు. పెళ్ళి కాగానే బావతో వెళ్తున్నారా ఏమిటీ కథ! నాకైనా తెలియబరచ లేదేమండీ! మీ బావను ఎత్తుకుపోతామనుకున్నారా? నిజంగా నాకెంతో సంతోషంగావుంది రాజశేఖరం! మాధవి లాంటి చెల్లాయి మీ యిల్లాలుగా వస్తుందంటేనే!' అంటూ అభినందనల్ని కురిపించాడు రాజశేఖరం స్నేహితుడు రంజిత్ వచ్చి రావడంతోనే. నౌకరు ఆమెమాటను అపుడే అతని కందించనే అందించాడు.

శ్రీకాంత్‌ను అతనికూ్కడా పరిచయం చేసింది.

'ఈయనేనండి శ్రీకాంత్ అని నే చెప్పిన ఇంజనీరు రు. మా అనూరాధ పంపిందట - చూసిరమ్మని.'

అద్భుతాలు జరిగిపోతున్నాయి కనుల ముందర. కళ్ళప్పగించి చూస్తున్నారో యువకులిద్దరూ. వాళ్ళు మాట్లాడవలసిన అవసరమే కలగడం లేదు, బొమ్మల్లా కూర్చున్నారు. అవసరమైనపుడు తల వూగించడం, నవ్వు విసరడం వంటివి చేస్తున్నారు.

'వస్తానండి!' అంటూ లేచి అందరి వద్దా సెలవు దీసికొన్నాడు శ్రీకాంతుడు.

ఆతనివెనుకే వెళ్ళింది మాధవి. హాలు దాటి వరండాలోనికి వచ్చినతర్వాత అన్నది.

'అనూరాధ అంతా వ్రాసింది. మీరసలు రవ్వంతైనా ఆప్యాయంగా చూడటం లేదటగా! నా కిచ్చినమాట ఏమైంది? మాధవి అన్నమనిషి బ్రతికి వుండటం మీకు యిష్టమైతే తప్పక అనూని తీసుకువస్తారు. చెప్పండి, తీసుకువస్తారా?'

అతడు నోరు మెదపలేక పోయాడు.


'ఏమిటలా చూస్తున్నారు? మాధవి చావడమే మంచిదని ఆలోచించుతున్నారా? అవును. మీది మనస్సుగాదు. రాయి..'!

'క్షమించు మాధవీ! నిన్నర్థం జేసికోలేక పోయాను. నీ మనస్సున మీ బావ వున్నాడని తెలుసుకోలేక పోయాను అనూరాధను తప్పక తీసుకువస్తాను. ఒక విధంగా మూర్ఖుణ్ణే నేను. నిన్ను చాలా బాధపెట్టాను. నువ్వుగనుక భరించావింత మూర్ఖత్వాన్ని. అనూకి తప్పకుండా చెబుతాను. మాధవి మన జీవితాల్ని సరైన బాటలో నడిపించిందని. వస్తాను. శుభలేఖ అందగానే వస్తాము మీ దంపతుల ఆశీస్సుల్ని అందుకోవాలి'

అతని కన్నులనిండుగా అశ్రు బిందువులే!

'మీరు కళా హృదయులని తెలుసు శ్రీకాంత్ బాబూ! అనూరాధను ఓసారి తీసుకురండి మన స్నేహాన్ని పవిత్రంగా నిలబెట్టిన మీ సహృదయతకు ధన్యవాదాలు. ఈ మాధవి ఎపుడూ మీ దంపతులకు స్నేహితురాలే వుంటాను...'

సెలవు దీసుకొన్నాడతడు.



(ఇంకా ఉంది)

ధర్మపథం

భజనల ప్రయోజనం



బులుసు వేంకటరమణయ్య

భగవదనుగ్రహం పొందడానికీ, ముక్తిని సంపాదించడానికిన్నీ జ్ఞాన, కర్మలకంటె భక్తిమార్గమే సులభమైందని అందరికీ తెలుసు. ఆ భక్తి ప్రకటన భగవత్సేవారూపంగానూ, నామసంకీర్తన రూపంగానూ, భజనల రూపంగానూ ఈ విధంగా చాలా పద్ధతులలో వుండవచ్చు. భజనలు చేసేవారిలో చాలామంది పామరులుగా వుండినా, యితర భక్తుల సహవాసంవల్ల కొద్దికాలంలోనే వారితో సమానస్థాయికి రాగలుగుతారు. మొదట్లో కీర్తనలు పాడడం తెలియకపోయినా నలుగురితోనూ పాడే అలవాటువల్ల రాను రాను చక్కగా పాడగలుగుతారు.

మన దేశంలో ప్రతి పల్లెటూరులోనూ దేవగృహాలు ఉండనే ఉంటాయి. దేవాలయం లేకపోయినా రామ మందిరాలయినా ఉంటాయి. అక్కడి భక్తులందరూ చేరి భజనలు చేస్తూ, భగవదారాధన చేస్తున్నట్లు తృప్తిపడతారు. ఈ భజనలు ప్రాతః సాయంకాలాలలో జరుగుతాయి. కొందరు తమ తమ తీరికలనుబట్టి ఉదయం గాని, సాయంకాలంగాని గుంపుగా చేరి భజనలు చేస్తారు. వైకుంఠ ఏకాదశి మొదలయిన సమయాల్లో తెంపు లేకుండా రాత్రిల్లా భజనలు జరుగుతూనే ఉంటాయి. ఏకాహాలు చేసేవారు రాత్రింబగళ్లు తెంపు లేకుండా ఒకదినం పూర్తిగా భజనలు జరుపుతారు.

సామాన్యజనానికి యీ భజనల పట్లా, భజనలు చేసేవారిపట్లా గౌరవం వుంటుంది. కాని కొందరు— తమకు తత్వం తెలుసుననుకునే వాళ్లు ఈ భజనలనూ, భజనలు చేసేవాళ్ళనూ అపహసించడం కూడా వుంటున్నది.

'ఇదంతా వట్టి ఆర్భాటం. ప్రజలను ప్రతారణ చెయ్యడానికీ, తామేమో మహాభక్తులమని అనిపించుకోడానికీ, యీ మూలంగా నాలుగు డబ్బులు వసూలు చేసుకోడానికీ ఇవన్నీ సాధనాలు. భజనలు ధర్మపన్నాలు ఏకరువు పెట్టినట్లుంటాయి' అని విమర్శిస్తూ హేళన చేస్తారు అటువంటివాళ్లు.

వాళ్లనుకోంటున్నది నిజమేమో అని అనిపిస్తుంది తటస్థులకు.

ఈ విషయం కొంత ఆలోచించదగ్గదే!

* * *

'ఒక చెట్టుమీద యాభై పక్షులున్నాయి. ఒక వేటకాడు అక్కడికి వచ్చి వింటిదెబ్బతో ఒకపక్షిని పడగొట్టాడు. అది అరుస్తూ కింద పడిపోయింది. ఆ చెట్టుమీద ఇక ఎన్ని పక్షులుంటాయి?' అని ప్రశ్నిస్తే 'నలభైతొమ్మిది వుంటా'యని ఒక తెలివిలేనివాడు అనడం, మరొక చురుకైన కుర్రవాడు 'ఒక్కటే వుండదండి; అన్నీ భయంతో ఎగిరిపోతాయి' అని చెప్పడం— ఈ విషయం అందరికీ తెలిసే వుంటుంది.

కాని—వింటిబద్దతో కొట్టనక్కర్లేదు. చెట్టుకింద పదిమందీ చేరి చేతులు చరిచి, కేకలు వేస్తే ఏ పిట్టకూ హాని చెయ్యకుండానే— చెట్టుమీద ఎన్ని వందల పిట్టలున్నా వాటిని క్షణంలో అక్కడినుండి తరిమివెయ్యవచ్చు. ఇలా జరగడంలో ఆశ్చర్యం లేదు.

ఇక—మన మనస్సే ఒక చెట్టు అనుకుందాం. మనస్సులో వుండే చెడు తలంపులే పక్షులు. అవి మనస్సులో నుండి ఎగిరిపోవాలంటే—కరతాళ ధ్వనులతో భజన చెయ్యవలసి వున్నది. సదా కాకపోయినా, ఆ భజన చేస్తూవున్నంత కాలమయినా మనస్సులో దుష్టచింతనలు కలగకుండా వుంటాయి. భజనవల్ల క్రమంగా చిత్తైకాగ్రత కలగడానికిన్నీ అవకాశం వున్నది.

భజన చెయ్యడం నిష్ప్రయోజనమని ఎంతమాత్రమూ అనుకోకూడదు. ●



ఉదయం తొమ్మిది గంటలవుతుంది.

బజార్లన్నీ బహు రద్దీగా, సందడిగా వున్నాయి. 'బాలసదన్' వారి స్కూలు బస్సు వేగంగా స్కూలు వయిపుకుపోతుంది. ప్రతిరోజూ యిదే సమయంలో పెద్ద మార్కెట్టు, గవర్నమెంటు ఆసుపత్రి, లైబ్రరీ, చిన్న మార్కెట్టు, గంగానమ్మలగుడి మీదుగా ఆయా కూడలి స్థలాల్లో పిల్లల నెక్కించుకుని స్కూలు వయిపుగా పోతూ వుంటుంది

బస్సునిండా పిల్లలున్నారు — వాళ్ల వాళ్ల తల్లిదండ్రులు కనే సుందర స్వప్నాలకు ప్రతిరూపాలుగా, ఆకాశం కడుపులోంచి జారి నేలవయిపుకు ప్రయాణిస్తున్న వాన చినుకుల్లోని స్వచ్ఛత కల రేపటి పౌరులు వాళ్లు!

బస్సు చిన్నమార్కెట్టు దాటి గంగానమ్మ గుడిమీదుగా స్కూలు వయిపుకు పోతోంది. రోజూ ఆ గంగానమ్మగుడి దగ్గర ఆగుతుంది. రోజూ బస్సు వచ్చే టైంకు గోపి పుస్తకాలు పట్టుకుని గుడి ముందు నిలబడి వుంటాడు. వాళ్ల యిల్లు గుడికి కుడిప్రక్క సందులోవుంది. గోపి ఆ బస్సు డ్రైవర్ సీతయ్య కొడుకు. తొమ్మిదేళ్ల వాడు. 'బాలసదన్'లో ఐదవ తరగతి చదువుతున్నాడు.

ఇవ్వాళ్ల బస్సు మామూలు ప్రకారం గంగానమ్మ గుడి ముందు ఆగకుండా రయ్ మని ముందుకు దూసుకుపోయింది. గుడిముందు గోపి పుస్తకాలు పట్టుకుని నిలబడ్డాడు. డ్రైవర్ సీతయ్య కనీసం అసలు గుడివయిపు చూడకుండా బస్సును ముందుకు పోనిచ్చాడు.

బస్సులోని పిల్లలంతా 'సీతయ్యా, ఆపు ఆపు మీ గోపీ ఎక్కాలిగా! ఆపకుండా పోతున్నావేం?' అని గోలగోలగా అరిచారు.

సీతయ్య పిల్లలమాటలు పట్టించుకోలేదు. అసలు వినపట్లే వూరుకున్నాడు. బయ్‌బయ్‌మని హారను మ్రోగించుకుంటూ ముందుకు సాగిపోయాడు.

తనకోసం ఆగకుండా పోతున్న బస్సు వంక దిగాలుపడి చూస్తున్న గోపిని చూచి పిల్లలంతా చేతులూపి 'గోపి, గోపి' అని పిలిచారు. గోపి బస్సులో లేకపోయేసరికి మిగతా పిల్లలెవరికీ సందడే లేదు గోపి ఎప్పుడూ వుషారుగా నవ్వుతూ, మిగతా పిల్లలను నవ్విస్తూ వుంటాడు. వాడు నవ్వినప్పుడల్లా వాడి తొర్రిపన్ను బయటబడి చూచేవాళ్లకు అదొక సరదాగా వుంటుంది. అందుకనే మిగతా పిల్లలు వాడ్ని ఏదో ఒకటని వూరికే నవ్విస్తూ వుంటారు.

గోపి బొద్దుగా అందరికీ ముద్దు వచ్చేటట్లుగా వుంటాడు వాడు వుత్త వసపిట్ట ఎప్పుడూ ఏవేవో కబుర్లు చెప్తూనే వుంటాడు. వాడు యింటిదగ్గర రెండు కుక్కపిల్లల్ని పెంచుతూ వున్నాడు. వాటికి వాడు 'చిన్ని పొన్ని' అని ముద్దు పేర్లు పెట్టుకున్నాడు. రోజూ బస్సులో ఎక్కీ ఎక్కగానే తన కుక్కపిల్లల కబుర్లు మొదలుపెట్టుతాడు. అవి రోజూ రాత్రుళ్లు వాళ్ల ప్రక్కింటి షావుకారు చెంగయ్య పక్కలో పండుకోవటం, ఒక రాత్రికాడ షావుకారు లేచి భయంతో కేక వెయ్యటం, అవి వాళ్ల యింటిముందు పునుగులమ్మే మామ్మ తట్టలోని పునుగు లెత్తుకుని రావటం, అవి తనతో ఆడే ఆటలు— ఇలా ఎన్నెన్ని కబుర్లో విసుగూ విరామం లేకుండా చెప్తుంటాడు మిగతా పిల్లలంతా వాడు చెప్పే కుక్కపిల్లల కబుర్లను చెవులను నిక్కపొడ్చుకుని మరీ వింటారు. వాడు చెప్పే సంగతులను మళ్లీ మళ్లీ అడిగి చెప్పించుకుంటారు. ఎప్పుడన్నా ఒకరోజు గోపి బడి మానివేస్తే ఆరోజు ఆ పిల్లలందరికీ మహా దిగులుగా వుంటుంది. అలాంటిది ఈరోజు గోపి పుస్తకాలు పట్టుకుని రోడ్డుమీద నిలబడినా, వాళ్ల నాన్న సీతయ్య బస్సు

నాపకుండా రావటం— వాళ్లందరికి చెప్పరాని ఆశ్చర్యాన్ని, ఒకవిధమైన నిరుత్సాహాన్ని, అలజడిని కలిగించింది. ఆవిషయం గురించి పిల్లలందరూ గోలగోలగా మాటాడుకుంటున్నారు.

ముందు సీట్లో కూర్చున్న ఏడవ తరగతి మోహన్, 'ఏం సీతయ్య, మీ గోపిని ఎక్కించుకోకుండా వచ్చేశావు ?' అని అడిగాడు.

సీతయ్య నిర్లక్ష్యంగా, 'ఆఁడి మొగానికి చదువుకూడ దేనికిలే బాబు !' అని అన్నాడు.

డ్రైవరు వెనుక సీట్లో కూర్చున్న రాణి అనే అమ్మాయి 'ఏం, చదువు ఎందుకని వద్దు?' అని అడిగింది.

సీతయ్య వెనక్కి తిరిగి చూచి, 'ఎవరు? ఒహో రాణమ్మగారా ! నీవేనా తల్లీ, యింకా నీవు మాటాడలేదేం అని చూస్తున్నా' అని అన్నాడు, ఒకవిధమైన చెతురూ, చనువూ మిళితమైన ధోరణిలో.

రాణి ఏడవతరగతి చదువుతుంది. రాణికి పన్నెండేళ్లుంటాయి ఆ బస్సులో వచ్చే పిల్లలందరిలోకి రాణియే పెద్దది. చాల మంచిపిల్ల. అందరితో కలుపుగోలుగా వుంటుంది. ఆ బస్సులో నాలుగు, అయిదేళ్ల వయస్సు పిల్లల దగ్గర్నుంచీ వున్నారు.

బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తోసుకుని గోంచేయకుండా చూస్తూ, చిన్న పిల్లలు బస్సులోంచి చేతులు బయట పెట్టి బయటికి తొంగి చూస్తూవుంటే వాళ్లను గద్దిస్తూ— రాణి వాళ్లందరికి పెద్దగా, కాస్త అజమాయిషీగా వుంటుంది. పిల్లలంతా, 'రాణక్క, రాణక్క,' అని అంటూ, ఆ పిల్లంటె ప్రేమగా వుంటారు. ఆ పిల్ల తర్వాత యింటాకటి మోహన్. దాదాపు రాణి అంత వయస్సే వుంటుంది మా వుంటె ఒక సంవత్సరము ఎక్కువ వుంటుంది

రాణి వాళ్ల నాన్నగారికి లారీల షెడ్డు వుంది. ఇదివరకెప్పుడో సీతయ్య ఆ షెడ్డులో వాళ్ల నాన్నగారి దగ్గర పనిచేశాడు దాన్నిబట్టి రాణి అంటె సీతయ్యకు చనువెక్కువ. అందుకనే ఆ పిల్లతో చెతురాడుతూ వుంటాడు.

సీతయ్య అంటె రాణికి కూడా చనువే! రాణి అనేకాదు, ఆ బస్సులో వచ్చే పిల్లలందరికీ సీతయ్యంటె చనువే! సీతయ్య ఆ బస్సు డ్రైవరుగా, వాళ్ల 'కేర్‌టేకర్'గా వాళ్లను అజమాయిషీ చేస్తూ అందరితో చనువుగా వుంటూ, ఆ మాటలు ఈ మాటలు అంటూ ఎప్పుడూ అందర్నీ నవ్విస్తూ వుంటాడు.

రాణి నవ్వుతూ, 'ఏం సీతయ్య, మీ గోపికి చదువెందుకని వద్దు?' అని మళ్లీ అడిగింది.

'మీ రంతా చదువుకుంటున్నారుగా తల్లీ!'

'మేమంతా చదువుకుంటె మీ గోపికేం వస్తుంది?' అని లీల అనే అమ్మాయి ఠకీమని అడిగింది. లీల పొట్టిగా సిసింద్రి లాగా వుంటుంది.

'లాగిందిరా లా పాయింటు. ఎట్టయినా బాపనోళ్ల బిడ్డయ్యే!' అని అన్నాడు సీతయ్య వెనక్కి తిర్గి చూచి నవ్వుతూ

'ఈ సీతయ్య మంచోడు కాదు!' అని అన్నారెవరో

'గోపి మంచోడు'

'ఏయ్, కమల, గోపి బడికెందుకు రావటంలా?'

'నాకేం తెలుసు?'

'అసలు ఈ సీతయ్య ఎందుకు బస్సు ఆపలేదు?'

'ఇవ్వాళ్ల గోపి లేపోతే ఏ—మీ—బాగోలేదు.'

...పిల్లలంతా ఇలా గోపి లేని వెలితిని తలా ఒక విధంగా తలా ఒక మాట ద్వారా వ్యక్తపరుస్తున్నారు.

'మీ గోపి వాళ్ల క్లాసులో అన్నిట్లో ఫస్టుగా చదువుతాడంట సీతయ్య!' రాణే మళ్లీ అంది.

'మొన్న క్లాసు పరీక్షల్లో అన్నిట్లో గోపికె ఫస్టు మార్కు వచ్చింది.' ఐదో తరగతి సుబ్బారావు అన్నాడు.

'లబ్బ అన్నిట్లో ఎక్కడొచ్చాయేంటి? సాంఘిక శాస్త్రంలో ఫస్టుమార్కు అన్నపూర్ణకు కదూ వచ్చింది—'

ఇంతలో బస్సు స్కూలుగేటు దాటి లోపలికి వచ్చి ఆగింది

సీతయ్య బస్సు యింజనాపి కిందకు దిగి వచ్చాడు పిల్లలు తోసుకుంటూ దిగుతుంటె, 'హూఁ— మెల్లగా ఒక్కొక్కరే దిగండి. ఏఁవమ్మా హేమీరాకుమారి ఏంటి అట్టా దూకుతున్నావు. అగాఁగు హో శాస్త్రుర్లు, అక్కడేం పారిపోవటం లేదులేవయ్యా! అంతా భోజనం టిఫిన్లు జాగ్రత్తగా పెట్టుకున్నారా?' అని అందర్నీ అజమాయిషి చేస్తున్నాడు.

పిల్లలు బిలబిల దిగుతున్నారు.

'మా చిట్టెమ్మ తల్లి ఏది?' అని అంటూ సీతయ్య తలఎత్తి బస్సులోకి తొంగి చూశాడు

'ఇదిగో మీ చిట్టెమ్మ!' అని ఎవరో అన్నారు.

'ఏది. మెల్లగా దిగమ్మా! అఁ— అఁ—' అని బస్సు దిగిన చిట్టెమ్మను ఎత్తుకున్నాడు.

చిట్టెమ్మ అన్న పిల్లకు నాలుగేళ్లుంటాయి. బంగారపు బొమ్మలాగా ముద్దులు మూటకట్టుతూ వుంటుంది. సీతయ్యకు ఆపిల్ల అంటె తగని ప్రేమ. సీతయ్యకు ఆడపిల్లలు లేరు. అందుకని సీతయ్య ఆ బస్సులో వచ్చే ఆడపిల్లలంటె యిష్టంగా వుంటాడు. అందులో ఆ చిట్టెమ్మ అంటె మరినూ. రోజూ స్కూలుదగ్గర బస్సు దిగేటప్పుడూ, ఎక్కేటప్పుడూ చిట్టెమ్మను ఆప్యాయంగా ఎత్తుకుని కొద్దిసేపు ముద్దులాడుతాడు. ఎప్పుడైనా ఒకరోజు ఆపిల్ల బడి మానివేస్తే ఆరోజంతా సీతయ్యకు దిగులుగా వుంటుంది; ఏమిటో అంలా కొరతగా వుంటుంది

చిట్టెమ్మ మామూలుగా సీతయ్య చంక ఎక్కి కిలకిలా నవ్వి కిందకు దిగేటప్పుడు సీతయ్య మీసాలు పట్టుకుని గుంజి మరీ దిగుతుంది. సీతయ్య మనసారా నవ్వుకుంటాడు.

* * *

మర్నాడుకూడ సీతయ్య గంగానమ్మ గుడిదగ్గర గోపికోసం బస్సు నాపలేదు. గుడి రాగానే పిల్లలంతా గోలగా, 'బస్సు ఆపు, సీతయ్య, బస్సాపు!' అని అరిచారు కాని సీతయ్య యింకా స్పీడెక్కువ చేసి బస్సు నాపకుండా ముందుగా పోనిచ్చాడు. పిల్లలందరికే సీతయ్యమీద పట్టరాని కోపం వచ్చింది. పుస్తకాలు పట్టుకుని రోడ్డుమీద నిలబడె బస్సు

వంక దిగాలుపడి చూస్తున్న గోపిని చూడగానే వాళ్ల లేతగుండెలు వూరికే దిగులుపడి పోయాయి. అసలు సీతయ్య బస్సు నెందుకాపటంలేదో వాళ్ల కర్థం కాకుండా వుంది. గోపి చదువును అంత అర్ధాంతరంగా ఎందుకు మానిపిస్తున్నాడో, గోపి చదువుకోవటమంటె సీతయ్య కెందుకంత కష్టమో ఆ చిన్న పిల్లలకు అంతుపట్టకుండా వుంది. సీతయ్యను అడుగుతుంటె ఆ వెధవకెందుకు చదువు అని అనటం మినహాయించి ఇంకేమీ చెప్పటం లేదు గోపి బడికి రాకపోవటంవల్ల అందరికీ దిగులుగా, నిరుత్సాహంగా వుంది. గోపి కుక్కపిల్లలు 'చిన్ని పొన్ని' సంగతులు అసలికే తెలియటంలేదు. రాణి అయితే సీతయ్యమీద ఎంత కోపంగా వుందో చెప్పటానికి వీలులేదు.

మూడోరోజు గోపి అసలు గుడి ముందు కూడ కనిపించలేదు

రాణి సీతయ్యను, 'గోపి రోడ్డుమీద కూడ లేడేం?' అని దబాయించి అడిగింది.

'ఏమో ఎక్కడ చచ్చాడో! అడిగెన్ని యాణలు!' అని అన్నాడు విసుగ్గా.

ఇంతలో వెనుక సీట్లల్లో కూర్చున్న పిల్లలు కొంతమంది, ఏదో రహస్యం చెప్పటానికి రాణిని వెనక్కి రమ్మని సైగ చేశారు రాణి మెల్లగా వాళ్ల దగ్గర కెళ్లింది వాళ్లు ప్రక్కకు సర్దుకుని రాణి కూర్చోవటానికి చోటిచ్చారు

మంగతాయరు అనే పిల్ల రాణికి పెద్ద రహస్యం చెప్పబోతున్నట్లు మెల్లగా, 'రాణక్క, మరే ఈ సీతయ్య లేదు—రోజూ రాత్రిపూట సారా తాగుతాడంట!' అని అంది.

రాణి ఆశ్చర్యంగా, 'నిజమేనా?' అని అడిగింది.

రంగడనే పదేళ్ల కుర్రవాడు, 'వట్టు, నిజం!' అని అన్నాడు కుడి అరచేతిని నెత్తిమీద పెట్టుకుంటూ.

మళ్లీ మంగతాయారు 'సారా తాగి రోజూ గోపి అమ్మను చావు దెబ్బలు కొట్టుతాడంట. అసలు యింట్లోకి డబ్బులే యివ్వడంట. పాపం, గోపి వాళ్లమ్మ పుగాకు కంపెనీలోకి కూలికి

సమ్మె

పోయి తెచ్చేటి డబ్బుల్తో యిల్లు జరపాలంట' అని అంది.

మళ్లీ ఎవరో అందుకున్నారు.

'వారం రోజుల్నుంచి గోపి అమ్మకు జొరం అంట. పనికి పోవటం లేదంట. మొన్న రాత్రి బియ్యం లేక అన్నం వండలేదంట. ఈ సీతయ్య బాగా తాగొచ్చి ఏంవే అన్నం వండలేదా, రొయ్యల పులుసు పెట్టలేదా అని వాళ్లమ్మను పట్టుకుని కొట్టాడంట.'

'అంత జొరంలో వున్నదాన్నే?'

'ఆఁ— బాగా తాగి వున్నాడుగా — జొరంగా వుంటేనేం? ఒక దుడ్డుకర్ర తీసుకుని యిష్టం వచ్చినట్లు కొట్టాడంట'

మధ్యలో రంగడందుకొన్నాడు: 'అబ్బ నేను చెప్పతా వుండు అప్పుడు మన గోపిగాడు రోకలిబండ తీసుకొని మా అమ్మని కొట్టుతావా అని సీతయ్య మీద కెళ్లాడంట నీవు నన్ను కొట్టేవాడివా వెధవా అని గోపిగాడి జుట్టు పట్టుకొని తలకాయ గోడకేసి కొట్టాడంట. అప్పట్నుంచి గోపి అంటే మండిపడుతున్నాడంట నీవు బడికి రావటానికి వీలులేదు అంటున్నాడంట'

'అందుకనే కామోయి మనం రోజూ బస్సు ఆపమని గొడవ చేస్తున్నా ఆపడం లేదు'

వెనుక సీట్లో రాణివాళ్లు గుసగుసలాడటం చూచి చాలమంది పిల్లలు మెల్లగా వాళ్లదగ్గరికి జేరారు

'ఈ సంగతులన్నీ మీకెట్లా తెలిశాయి?' అని రాణి అడిగింది.

'ఇదుగో, రంగడు—' అని రంగడ్ని చూపించింది మంగతాయారు

ఆ రంగడనేవాడికి గోపి అంటే తగని యిష్టం. ఇద్దరికి బాగా దోస్తీ. ఇద్దరూ ఒకే బెంచీలో కూర్చుంటారు. మూడు రోజులుగా గోపి బడికి రాకపోతుంటే వాడికేం తోచనట్లుంది పాపం! నిన్న సాయంత్రం స్కూలు వదిలిన తర్వాత గోపి కోసం గంగానమ్మ గుడి వయిపు వెళ్లాడు. గోపి కనిపించి ఏడుస్తూ అన్ని విషయాలూ చెప్పాడు.

మంగతాయారు, 'సీతయ్య అంతకు ముందు గోపీమీద చేయి వేశేవాడు కాదంట. మొన్నట్నుంచి రోజూ రాత్రుళ్లు బాగా తాగి గోపీని, వాళ్లమ్మనూ యిద్దరినీ కలిపి తంతున్నాడంట పాపం!' అని చెప్పింది.

ఈ మాటలు వినేసరికి కళ్లల్లోకి నీళ్లు తిరిగాయి

వాళ్లల్లోని ఒక నాపసాని పిల్ల సీతయ్య వయిపు తిరిగి మెటికలు విరుస్తూ, 'దొంగ సచ్చినోడు, వీడి చేతులు విరిగిపోను!' అని తిట్టింది.

ఈ వార్త మెల్ల మెల్లగా బస్సులోని మిగతా పిల్లలందరికి పాకిపోయింది. ఈ వార్తలోని విషయాలూ, వివరాలూ అర్థమయినవారికి అర్థమయ్యాయి; లేనివారికి లేదు మొత్తానికి అందరికీ అర్థమయిందీ, అందరూ గుసగుసలాడుకుంటున్నది ఏమిటంటే—'సీతయ్య సారా తాగుతాడు. రోజూ గోపిని, వాళ్లమ్మను తంతాడు'

ఇంతలో బస్సు రోడ్డుమీద ఒకచోట ఆగింది రోడ్డుమీద ఎదురుగా ఒక ఊరేగింపు పోతోంది. అందుకని రోడ్డు కటూ ఇటూ ట్రాఫిక్ ఆగిపోయింది. స్థానికంగా వున్న ఒక మిల్లులోని పనివారంతా సమ్మె చేసిన సందర్భంలో బయలుదేరి తీసిన వూరేగింపు అది! వాళ్ళ వేతనాలు పెంచాలని సమ్మె చేస్తున్నారు. ఇలా వాళ్లు సమ్మె చెయ్యటం ఈ సంవత్సరంలో యిది అప్పుడే మూడోసారి. ఆ మిల్లు 'పాలసపక్'కు దగ్గర్లోనే వుంది.

బస్సులోని పిల్లలకు ఈ ఊరేగింపు మీద, కార్మికులు చేసే నినాదాల మీద దృష్టి లేదు అంతా కలిసి గోపి విషయం గుసగుసలాడుకుంటున్నారు.

సీతయ్య బస్సును స్టార్టు చేసేముందు వెనక్కి తిరిగి చూశాడు పిల్లల గుసగుసలాగిపోయాయి పిల్లలు సీతయ్యను ఒక పెద్ద గజదొంగను చూసినట్లు చూశారు. సీతయ్యకు వీళ్ల వాలకం ఏమీ అర్థం కాలేదు.

'ఏంటి, అంతా వెనక్కు జేరారు? సరిగ్గా ఎవరి సీట్లల్లో వాళ్ళు కూర్చోండి!' అని అంటూ బస్సును



NSF
NSF
NSF
NSF



NSF
NSF

స్టార్టు చేశాడు.

ఆ రోజు మధ్యాహ్నం భోజనాల సమయంలో పిల్లలంతా మొగాలు ముడ్చుకుని సీరియస్‌గా వున్నారు. బస్సులో పెట్టిన భోజనం కారియర్లు సీతయ్య ఒక్కొక్కటి తీసి పేరు పేరున అందిస్తుంటే మాటాడకుండా తీసికొని చెట్లక్రింద కెళ్లారు.

సీతయ్యకూడ తన టిఫిన్ తీసుకుని రోజులాగా వాళ్లతోపాటే కూర్చున్నాడు. ఎవరూ తనని పలకరించలేదు. రోజా అయితే, 'సీతయ్య, నీకూరేంటి? చేపల కూరా, ఛీ పాడు —', 'ఏమిటి, వుత్త పచ్చిమిరపకాయ అలా కొరుకుతున్నావు. కారం పుట్టదూ?', 'అన్నం నీవు వండావా, నీ పెళ్లాం వండిందా?' — ఇలా పిల్లలంతా తనతో చెతురాడేవారు. తనుకూడ వాటికి దగ్గ కొంచెం సమాధానాలు చెప్పి అందర్నీ నవ్వించేవాడు; తనుకూడ ఆ పిల్లలతోపాటు ఒక చిన్న పిల్లవాడయి మనసార హాయిగా నవ్వేవాడు.

అలాంటిది ఈ రోజు పిల్లలందరూ బింకంగా వున్నారు. ఎవరూ తనతో మాటాడటం లేదు. తనవంక మిర్రిమిర్రి చూస్తూ వున్నారు. మధ్యలో ఎవరో చిన్న పిల్లవాడు తనని ఏదో అనబోతే మోహన్ 'ఏయ్' అని గద్దించాడు. అంతటితో ఆ పిల్లవాడు కిక్కురు మనకుండా వూరుకున్నాడు. ఈ పిల్లల వాలకం తన కంతు పట్టకుండా వుంది. ఇక తనే వుండబట్టలేక బ్రాహ్మణుల పిల్లయిన లీలను, 'అబ్బ, ఏమిటి చేపలవాసన వేస్తుంది? ఇవ్వాళ లీలమ్మ వుప్పుచేప ముక్క తెచ్చుకున్నట్లుందే!' అన్నాడు. లీల ఏదో సమాధానం చెప్పబోయి రాణివంక చూచి ఆగిపోయింది.

వీళ్లెందుకని తనని ఇలా వెలి వేస్తున్నారో సీతయ్యకు అర్థం కావటం లేదు. ఆరోజు ఇంటర్‌వల్‌లో, 'సీతయ్యతో ఎవరూ మాటాడకూడద'ని ఆ పిల్లలంతా తీర్మానించుకున్నట్లు సీతయ్యకు తెలియదు.

సీతయ్యకూడా మవునంగా అన్నం తింటూ కూర్చున్నాడు. సీతయ్య కంత దూరంలో కూర్చున్న రాణి — మధ్యలో

సవెంత్ర

'ఏం సీతయ్యా? మీ గోపిని చదివిస్తావా? చదివించవా?' అని అడిగింది.

రాణికంఠం సీతయ్యకు కొత్తగా వినిపించింది. ఏ సంగతేమిటో అమీ తుమీ తేల్చేమే అన్న ధోరణిలో వుంది.

గోపి సంగతి ఎత్తేసరికి సీతయ్యకు వళ్లు మండుకు వచ్చింది. మూడురోజుల క్రితం తనమీదకు వాడు పచ్చడి బండ నెత్తటం కళ్లముందు మెదిలింది. వాడు తనని అన్నమాటలు గుర్తుకు వచ్చాయి. కోపంగా సీతయ్య పళ్లు పటపట లాడించాడు. కటువుగా ఏదో సమాధానం చెప్పబోదామనుకొని, మళ్లీ ఏమనుకున్నాడో ఏమో మెల్లగా ఇలా అన్నాడు. 'మీరే చదివించు చదివించు అని కబుర్లు చెప్తారు. వాణ్ని చదివించటానికి నాదగ్గర డబ్బుల్లేవు—'

'మరి రోజూ సారా తాగటానికి డబ్బులు ఎక్కడ్నుంచి వస్తాయి?'

సీతయ్య నోటివరకెత్తిన అన్నంముద్ద నోటిదగ్గరే ఆగిపోయింది. ఆ మాట సూటిగా వెళ్లి సీతయ్య గుండెలకు తగిలింది. తుపాకీదెబ్బ తిన్నట్లయింది. తను రోజూ సారా తాగుతాడని ఈ పిల్లబొందల కెలా తెలిసింది?

'సీతయ్య సారా తాగుతాడు — సీతయ్య సారా తాగుతాడ'ని ఇద్దరు ముగ్గురు పిల్లలు కలిసి ఒకేసారి అన్నారు.

కొన్నిక్షణాలకు తనకు కలిగిన దిగ్భ్రాంతినుండి తేరుకున్నాడు. ఈ గొట్టికాయలు తనను అనేవాళ్లా అని కోపం వచ్చింది.

'సారా తాగుతే తాగుతా. మీకేం బాధ?' అన్నాడు.

'తాగుతే తాగు. ఎవరొద్దన్నారు? గోపినెందుకు తన్నటం?' అని అడిగింది రాణి.

ఈ విషయాలన్నీ వీళ్లకెలా తెలిశాయి? ఆవెధవ యింటిదగ్గరే తనను అంటున్నది చాలక, ఈ పిల్లలచేత కూడ అనిపిస్తున్నాడు.

రాణి వంక చూచి, 'ఆడ్నా — ఆడ్నీ —' సీతయ్య పళ్లు పటపట కొరికాడు, 'ఆ వెధవ వేలెడంత లేదు, ఆ కుంక పచ్చడి బండ తీసికొని నన్ను తన్నబోతాడా?' అన్నాడు.

'జ్వరంతో మంచంలో పడివున్న వాళ్లమ్మను వుత్తపున్నేనికి నీవు తంతూవుంటె చూస్తూ వూరుకుంటాడా?' రాణి నవ్వుతూ అడిగింది.

'వూరుకోడు — వూరుకోడు. ఆడ్ని అసలు ఇరగతీసి పొయ్యిలో పెట్టాలి. ఆడి దగ్గరెంత పొగరుందో నీకేం తెలుసు? మీ యిళ్లకాడా మీరంతా ఇట్లాగే చేస్తూ వున్నారా? మీ నాన్నలను తంతా మాటున్నారా?' తనని తాను సమర్థించుకునే ధోరణిలో అన్నాడు.

'మా నాన్నలు ఎవరూ నీలాగా సారా తాగరు' — ఒక్కసారిగా పది, పదిహేను కంఠాలు పలికాయి.

సీతయ్య రెండోసారి దెబ్బతిన్నాడు.

'అయితే గోపిని చదివించనంటావా? రోజూ బాగా సారాతాగి గోపినీ, వాళ్లమ్మనూ తంతానంటావు?'

'ఆడి మొగానికి తోడు చదువు కూడానా? సైకిలు షాపులో పెట్టా, సైకిళ్లు తుడవటానికి. అప్పుడుగాని వాడి రోగం కుదరదు—' అన్నాడు.

'అయితే నీకూ మాకూ పచ్చి!'

'పచ్చి' — 'పచ్చి' — 'పచ్చి'

'పచ్చి' 'పచ్చి' అని పిల్లలంతా గోలగోలగా అన్నారు.

సీతయ్య తేలిగ్గా నవ్వేసి, 'పొండహే!' అని అన్నాడు. ఇంతలో బడి గంట మ్రోగింది. అంతా క్లాసుకు వెళ్లిపోయారు, హడావుడిగా.

సీతయ్య మధ్యలో ఆపిన అన్నం తినబోయాడు. ముద్ద నోటికెక్క లేదు. ఈ పిల్లలన్న మాటలన్నీ మాటి మాటికి చెవుల్లో వినిపిస్తున్నాయి. ఎదురుగా వున్న అన్నం సహించలేదు. తోకాడించుకుంటూ ఎదురుగా నిలబడిన నల్ల కుక్కకు మిగతా అన్నమంతా పడేశాడు.

ఆ సాయంత్రం స్కూలు అయిన తర్వాత బస్సు ఎక్కేటప్పుడు పిల్లలెవరూ తనతో మాటాడలేదు. సీతయ్య అలవాటు ప్రకారం చిట్టెమ్మను ఎత్తుకోబోయాడు. కాని చిట్టెమ్మ వాళ్ల అక్కయ్య లక్ష్మి, చిట్టెని చేయి పట్టు

కుని ప్రక్కకు లాగింది

సీతయ్య బరువుగా నిట్టూర్చి స్టీరింగ్ దగ్గరకెళ్ళి కూర్చున్నాడు. పసిపిల్ల ఈ చిట్టెమ్మకు కూడా పనికి రాకుండాపోయారే అని బాధపడ్డాడు. బస్సు ముందుకు కదిలింది.

...బస్సు, సమ్మె జరుగుతున్న మిల్లు దగ్గరకు వచ్చి ఆగిపోయింది. మిల్లుకు రెండు ప్రక్కల రోడ్డుమీద ట్రాఫిక్ ఆగిపోయింది. మిల్లు ముందు జనం గుమికూడారు. రోడ్డుమీద సోడా సీసా పెంకులు, రాళ్ళు, కర్రముక్కలు పడి వున్నాయి. ఏం జరిగిందని సీతయ్య ఎవర్నో అడిగాడు సమ్మె చేస్తున్న రెండు కార్మిక సంఘాల మధ్య తగాయిదా వచ్చి రెండు ముఠాలుగా చీలిపోయాయి. కొంత మంది పనుల్లోకి పోవటానికి కూడా ప్రయత్నించారు. ఆ రెండు ముఠాల వెనుక రెండు కార్మిక సంఘాల నాయకులు, మూడు రాజకీయ పార్టీలు, ఇద్దరు స్థానిక 'పెద్దమనుషులు' వున్నారు ఫలితం—సోడాసీసాలు పగలటం తలకాయలు పగలటం, ఇలా రోడ్డుమీద ట్రాఫిక్, నిలిచిపోవటం.

అరగంట తర్వాత గానీ సీతయ్య బస్సును ముందుకు పోనివ్వలేక పోయాడు.

రోజూ పిల్లలు వాళ్ళవాళ్ళ సెంటర్లో దిగి, బస్సు ముందుకు సాగుతుండగా 'సీతయ్యా, టాటా' అని చెప్పేవాళ్ళు. పిల్లలంతా రోజూ తనకు 'టాటా' చెప్పటం సీతయ్యకెంతో ఆనందంగా ఒక విధమైన గర్వంగా వుంటుంది. కాని, ఈ రోజు ఎవరూ సీతయ్యను పలకరించ లేదు చిట్టెమ్మ, 'టాటా' చెప్పబోతుంటే వాళ్ళక్కయ్య గదమాయించి చెయ్యి పట్టుకుని ముందుకు తీసికు పోయింది. సీతయ్యకు ఉంకొట్టేసినట్లనిపించింది.

ఆనాటి పిల్లల ప్రవర్తన, మాటలు మాటి మాటికి మనస్సులో మెదిలి మనస్సంతా కలవరపెట్టాయి ఏదో భరించరాని వెలితి, దిగులు మనస్సును కుళ్ళపొడుస్తున్నాయి. మనిషి పూర్తిగా డీలా పడిపోయాడు. బస్సును ఎలా తీసికెళ్ళి స్కూల్లో పెట్టాడో తనకే తెలియదు.


'మర్నాడు ఉదయం కూడ బస్సెక్కేటప్పుడు పిల్లలెవరూ సీతయ్యను పలకరించలేదు. వీళ్ళకే ఇంత బింకం వుంటే తనకేనా లేనిది అని అనుకుని సీతయ్య ఎవర్నీ పలకరించలేదు. గమ్మున తన పాటికి తాను బస్సు నడుపుతున్నాడు. అలా బింకంగా అనుకుంటానికి అనుకున్నా మనస్సు మాటిమాటికి పీకుతూనే వుంది.

మిల్లు ముందుకు వచ్చి బస్సు మళ్ళీ ఆగిపోయింది. మిల్లుముందు నానా గందరగోళంగా, అతి బీభత్సంగా వుంది. మిల్లు కాంటీన్‌లోని బల్లలు, కుర్చీలు ఎవరో తగులపెట్టారు. సగంసగం కాలిన ఆ బల్లలు, కుర్చీలు మిల్లుముందు పడేశారు. పెట్రోలు పోసి మిల్లు గోడౌన్ తగులపెట్టారు అది సగం కాలి, సగం ఉరి వుంది. ఒక కార్మిక సంఘం నాయకుని ఎవరో కత్తితో పొడిచారు అతను ప్రమాదస్థితిలో ఆసుపత్రిలోపడి వున్నాడు. మిల్లు ముందు కొందరు కార్మికులు అంచెలవారీగా నిరాహారదీక్ష సాగిస్తున్నారు. మిల్లు ప్రక్కనవున్న ఖాళీ బడ్డీకొట్లను ఎవరో తగలపడేశారు; ఎదురుగా వున్న నాయర్ టీషాపును పీకేశారు నాయర్, ఖాశింలు లబోదిబోమంటున్నారు. కార్మికులు చేస్తున్న సమ్మెలు ఈ అమాయకుల పొట్టమీద ఇలా కొట్టటానికిగల సంబంధాన్ని గురించి ఎవరూ ప్రశ్నించకూడదు. ప్రశ్నిస్తే వాడి బుర్ర పగిలిపోతుంది. అది అంతే!

ఎలాగయితేనేం ఆ ట్రాఫిక్ రద్దీలోంచి బయటపడి సీతయ్య బస్సు స్కూలు ఆవరణలోకి వచ్చి ఆగింది.

పిల్లలంతా వరుసగా కిందకు దిగుతున్నారు చిట్టెమ్మ సంచీ భుజానకు తగిలించుకుని చిట్టి పొట్టి అడుగు లేస్తూ కుంటూ మాడ ముచ్చటగా బస్సు దిగుతోంది. ఆ ప్రక్కనే నిలబడి బీడీ త్రాగుతున్న సీతయ్య చిట్టెమ్మ అలా బస్సు దిగటం చూశాడు. ఆ పిల్లమీద తనకున్న ప్రేమతో తన ప్రాణం కొట్టుకులాడింది ఇక వుండబట్టలేక కాలుస్తున్న బీడీని అవతల పారేసి చిట్టెమ్మను ఆప్యాయతగా రెండు చేతులతో ఎత్తుకున్నాడు.

చిట్టెమ్మ తన కెవరూ ఏమీ చెప్పకుండానే, 'ఎద్దు, దింపు దింపు— నీవు మంచోడివి కావు. రోజా గోపిని తంతావు. నీ జత పచ్చి ఫో—' అని అంటూ సీతయ్య వంకలో నిలవకుండా సంజాయిషీ కిందకు జారిపోయింది.



సీతయ్య నిలువునా క్రుంగిపోయాడు. సీతయ్యను ఎవరైనా నడిబజార్లో పట్టుకుని మొగాన వుమ్మినా అంత అవమానం పొంది వుండడు; ఎదురుగా వచ్చి గుండెల్లో బాకు దింపినా అంత బాధ అనుభవించి వుండడు.

...మధ్యాహ్నం భోజనాల సమయంలో పిల్లలంతా మామూలు ప్రకారం చెట్ల క్రిందకు జేరారు. సీతయ్య బుట్టలోంచి భోజనం టిఫిన్లు బయటికితీసి ఎవరి టిఫిన్ వాళ్ల కిచ్చాడు.

అందరు వరుసగా టిఫిన్లు ముందు పెట్టుకుని కూర్చున్నారు. ఒకరి మొగాలు ఒకరు చూచుకుంటున్నారు కాని, టిఫిన్లు ఎవరూ తెరవటం లేదు.

అన్నాలు తినకుండా నిశ్శబ్దంగా కూర్చున్న పిల్లల్ని చూసేసరికి సీతయ్యకు ఆశ్చర్యమేసింది. రోజూ ఆవురావురుమని అన్నాలు తినే పిల్లలు ఈరోజు టిఫిన్ మూతలుకూడ విప్పకుండా అలా వూరికే ముందు పెట్టుకుని కూర్చున్నారు. మాటి మాటికి తనవంక మిరిమిరి చూస్తున్నారు తనని ఒక రాక్షసుడ్ని చూస్తున్నట్టుగా చూస్తున్నారు ఆ చూపులకు తట్టుకోలేక పోతున్నాడు. తనకు తెలియకుండానే మొదటిసారిగా ఒక నేరస్థుడిగా వాళ్ల ముందు తలవంచాడు.

కొన్ని క్షణాల తర్వాత మెల్లగా, 'అలా కూర్చున్నారే, అన్నాలు తినండి!' అని అన్నాడు

'మేం తినం—'

'ఏం?'

'నీవు గోపిని బడికి రానివ్వాలి—'

'నీవు సారా తాగటం మానేయాలి—'

'అంతవరకు మేం మధ్యాహ్నప్పూట అన్నాలు తినం!'

'మీరంతా సత్యాగ్రహం చేస్తున్నారా?'

'అవును; మా గోపి కోసం—'

ఇలా సత్యాగ్రహం చేసి అన్నాలు తినటం మానేయాలని ఇందాక ఇంటర్వల్లో పిల్లలంతా నిర్ణయించుకున్నారు. దీనికి కథానాయకురాలు రాణి. ఆరోజు మొదటి పిరియడ్లో రాణి వాళ్ల క్లాసులో పొట్టి శ్రీరాములు పాఠం చెప్పారు. ఆంధ్రరాష్ట్ర సాధనకు నిరాహార దీక్షబూని ఆత్మత్యాగం చేసిన ఆ

సమ్మె

నిస్వార్థజీవి వృత్తాంతం ఆ పిల్ల మనస్సులో నాటుకుపోయింది. ఏం ఏమైనా సాధించాలంటే అన్నం మానేసి నిరాహార దీక్ష బూనాలి అని అనుకుంది. వెంటనే సీతయ్య, గోపి మనసులో మెదిలారు. ఆ ఆలోచన తమ ముఠాలో ముఖ్యమైన వారితో ఇందాక ఇంటర్వల్లో చెప్పింది; అందరూ సంప్రదించుకున్నారు.

దాని ఫలితమే ఈ సత్యాగ్రహం!

సీతయ్య తెచ్చి పెట్టుకున్న నవ్వు నవ్వాడు 'బాగుంది. ఆ వెధవగాడ్ని చదివించకపోతే మీకెందుకు, నేను సారా తాగితే మీకెందుకు? ఎందుకు కడుపులు మాడ్చుకుంటారు గాని, అన్నాలు తినండి —' అన్నాడు.

'అదంతా మాకు తెలియదు. మేం అన్నం తినం—అంతే!'

'తినం—', 'తినం—', 'తినం—' ముక్తకంఠంతో పలికారు.

సీతయ్య మనస్సు 'తుముళ్ళు' కదులుతున్నాయి

'ఓహో, మీ వరస చాలా బాగుందే! నన్ను బెదిరిస్తున్నారా? తినకపోతే పోండి, నాకేం?' అన్నాడు బింకంగా, ఒక్కొక్క మాటనూ పేరుస్తూ, మనసులోని తడబాటును మాటల్లో తెలియనీయకుండా ప్రయత్నిస్తూ.

ఇంతలో గంట మ్రోగింది. అందరూ లేచారు అందరూ వరుసగా ప్లాస్టిక్ గ్లాసుల్లో పంపులో మంచినీళ్లు పట్టుకుని త్రాగి కడుపులు నింపుకున్నారు.

చిట్టెమ్మ నీరసంగా, జాలిగ 'అన్నా ఆకలే!' అని అంది.

'ఫర్వాలేదు, మంచి నీళ్లు తాగు'— అని వాళ్లక్క మంచినీళ్ల గ్లాసు అందించింది మధ్య మధ్యలో సీతయ్య వంక చూస్తూ మెల్ల మెల్లగా మంచినీళ్లు త్రాగుతుంది.

ఆ పసిపిల్ల అలా కాలీ కడుపును మంచినీళ్లతో నింపుకుంటుంటే సీతయ్య మనస్సు చివుక్కుమన్నది.

'ఏంటి రాణమ్మ మీ మొండితనం? ఆ పిల్లనన్నా అన్నం తిననీయండి! చిట్టెమ్మతల్లీ, నేను పెడతా రావమ్మా' అని పిలిచాడు.

చిట్టెమ్మ మెల్లగా అడుగులో అడుగేసుకుంటూ వస్తుంది.

'మా తల్లి రావే, మా తల్లి రావే!' అని సీతయ్య ఆప్యాయంగా చేతులు చాపాడు.

చిట్టెమ్మ, సీతయ్య దగ్గరగా వచ్చి, 'నాకేం వద్దు, నీ ఒత వద్దు, ఫో—' అని తన చిన్నారంగా వెంగును కుడిచేతిలో ఒక్క దులుపు దులిపి సీరియస్‌గా ముందు కెళ్లిపోయింది.

పిల్లలంతా పకపక నవ్వారు సీతయ్య మొగంలో చిత్తరేటుకు నెత్తురు చుక్క లేదు

'ఓ బ్బ, నీ దగ్గరెంతవుందే మా అమ్మా!' అని అన్నాడు ఎలాగో మాటలు కూడదీసుకుంటూ.

పిల్లలందరు క్లాసు రూంలోకి వెళ్ళిపోయారు.

ఓహో, నన్ను బెదిరిస్తారా? అన్నాలు తినకుండా ఉన్నారు తినకపోతే ఆకలి మీకవుతుందా, నాకవుతుందా? మీరు తినలేదని నేనెందుకు కష్టం మానేస్తాను. హాయిగా తింటాను — అని తన టిఫిన్ మూతలు మెల్లగా ఒకటొకటే తీశాడు. ఇంతలో అతని చూపులు అప్రయత్నంగా పిల్లలందరూ వదిలేసి వెళ్ళిన టిఫిన్ కారియర్లమీదకు మళ్ళాయి. అవన్నీ ఒక చోట పెట్టి వున్నాయి, నిస్వార్థమూ, నిర్మలమూ అయిన ఆ లేత మనసులకు ప్రతీకగా. సీతయ్యకు అన్నం మీదకు మనస్సు మళ్లలేదు. మళ్లీ టిఫిన్ మూతలు ఎలా తీశాడో అలాగే పెట్టేశాడు.

నాలుగ్గ్లాసుల మంచినీళ్లు త్రాగి కడుపు నింపుకున్నాడు రోజూ అలవాటు ప్రకారం తలగుడ్డతీసి మామిడి చెట్టు క్రింద పరచి పడుకున్నాడు, చెట్టు కొమ్మల్ని ఆకుల్ని చూస్తూ ఆ చెట్టు చిటారుకొమ్మన ఒక కాకిగూడు వుంది. గూట్లో రెక్కలురాని రెండు కాకిపిల్లలున్నాయి తల్లికాకి గూడు చూచుకుంటూ పిల్లకాకులను కనిపెట్టుకుని వుంది. ఇంతలో యింకో కాకి (మొగకాకి అయి వుంటుంది) నోట్లో ఏదో ఆహారాన్ని

కరచుకుని ఎక్కడ్నుంచో వచ్చింది. దాన్ని పిల్లకాకులకు, ఆడకాకికి పెట్టింది.

ఇదంతా చూస్తున్న సీతయ్యకు యింటిదగ్గర పెళ్లాంబిడ్డలు గుర్తుకు వచ్చారు. తను కాకికంటే హీనమయి పోయాడు. తన సంపాదనంతా సారా దుకాణాలకు పోస్తూ, పెళ్లాం కాయకష్టం చేసి సంపాదించి తెచ్చి రెండు పూటలా వండి పెట్టుతుంటే తిని కూర్చుంటున్నాడు. జొరంలో ముక్కుతూ మూల్గుతూవున్న పెళ్లాంను పట్టుకుని చావుదెబ్బలు కొట్టాడు, ఒకపూట అన్నం వండలేదని. అడ్డం వచ్చిన పిల్లవాడమీద పగపట్టాడు. ఇంటిదగ్గర సొంతపెళ్లాం బిడ్డల్ని వేపుకుని తింటుంది చాలక, ఈ పరాయి పసిపిల్లల్ని కూడా బాధ పెట్టుతున్నాడు. తన మూలంగా వీళ్లిపూట అన్నాలుకూడ మానేశారు.

సీతయ్యకు కంటిమీదకు కునుకు రాలేదు. లేచి రోడ్డుమీదకెళ్లి బీడీలు కొనుక్కొని వచ్చాడు. పాతగుడ్డ తీసికొని బస్సు తుడుస్తూ కూర్చున్నాడు. ఇంతలో గోపి క్లాసు మాష్టారు అటువయిపు వెళ్లుతూ సీతయ్యనుచూచి ఆగి, 'ఏం సీతయ్య, మీ అబ్బాయి బడికి రావటం లేదే? వాడ్ని నీవు చదువు మానిపించాలని అనుకుంటున్నట్లుగా విన్నాను. నిజమేనా? వాడు మంచి తెలివి కలవాడు. చక్కగా చదివించవయ్యా!' అని అన్నాడు.


సీతయ్య, 'చిత్తం, చిత్తం!' అని అన్నాడు. మాష్టరు బయటికి వెళ్లిపోయాడు.

నిజంగానే వాడెంతో తెలివి కలవాడు యింట్లో వాళ్లమ్మకు ఎంతో సహాయంగా వుంటాడు. తల్లి అంటె వాడికి తగని ప్రేమ. తన పెళ్లాం ఏడుస్తూ కూర్చుంటె వీడు దగ్గరకుజేరి కళ్లు తుడిచి వోదార్చి, నవ్విస్తూ వుండటం తను ఎన్నోసార్లు చూశాడు. తను రోజూ తాగివచ్చి తందానాలు ఆడుతున్నా, వాళ్లమ్మను తంతూవున్నా కిక్కురుమనకుండా ఒకమూల కూర్చుని తనపాటికి తాను చదువుకుంటూ కూర్చునేవాడు. అలాటివాడు మొన్న తన కెదురు తిరిగాడు. నాలుగు రోజులుగా జొరంతో తీసికుంటున్న తల్లిని చావుదెబ్బలు కొట్టుతూ వుంటె చూచి సహించలేకపోయివుండాలి. అందుకనే అలా తనమీదకు వచ్చాడు. తను నిజంగా వుత్త కసాయివాడు. ఈ కసాయితనం తనకెలా వచ్చినట్లు? ఆ తాగుడు మూలకంగానే! ఆ తాగిన మైకంలో తనకేమీ తెలియదు. ఈ పాడు అలవాటు మూలంగానే కదా ఈ పిల్లలందరికీ శత్రువును అయిపోయాను. అందరూ తనని ఈసడించుకుంటున్నారు. ఎప్పుడూ నా చంకలో ఎక్కి కేరింతలుకొట్టే చిట్టెమ్మ 'ఛీ—ఛో' అంటుంది. ఈ పిల్లల్లో ఎంతోమంది ధనవంతుల బిడ్డలున్నారు. పెద్ద పెద్ద ఆఫీసర్ల పిల్లలున్నారు. ఎందుకని ఈరోజు వీళ్లంతా అన్నాలు మానేశారు? వాళ్ల సావాసగాడికోసం సత్యాగ్రహం చేశారు. గోపిగాడిమీద ఆ పసికాయలు చూపిస్తున్న ప్రేమ, అభిమానం కన్నతండ్రిగా తాను చూపించలేకపోతున్నాడు తన కిన్నేళ్లు వచ్చాయి ఎందుకు, ఆ పిల్లలకున్న బుద్ధి తనకు లేకపోయింది. ఈ ముప్ఫైమంది పిల్లలు అంతకిముందు సీతయ్య, సీతయ్య అంటూ తనంటె ఎంతో ఇదిగా వుండేవాళ్లు, తనకీ చెడ్డఅలవాటు వుండబట్టి, తనలో పొల్లు వుండబట్టే కదా ఈరోజున తనను ఒక పురుగును చూస్తున్నట్లు చూస్తున్నారు. తనకీ అలవాటు వుందని తన స్నేహితులకు, బంధువులకు ఎందరికో తెలుసు. ఎవరైనా ఇది తప్పని చెప్పినవాడు, దీన్ని మాన్పించటానికి ప్రయత్నించిన వాడు వున్నాడా? ఈ పిల్లలకున్నపాటి బుద్ధి, జ్ఞానం పెద్దవాళ్లకు లేదు... సీతయ్య ఇలా ఆలోచిస్తూవుండగా బడిగంట కొట్టారు. పిల్లలంతా బిలబిలా బయటికి వచ్చారు. ఈ బస్సులో ఎక్కేవాళ్లు ఒక్కొక్కళ్లు తోటకూరకాడల్లా మొగాలు వేలాడేసుకుని నీరసంగా వస్తున్నారు. వాళ్లను చూడగానే సీతయ్య కడుపు చెరువయిపోయింది.

*   *   *

మర్నాడు 'బాలసదన్' బస్సు గంగానమ్మ గుడిదగ్గర ఆగటం ఆ బస్సులోని పిల్లలందరికీ ఎంతో ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించింది. ఆగిన బస్సులోకి కొత్తబట్టలతో, చిరునగవు మొగంతో ఎక్కిన గోపిని చూచేసరికి ఆ పసిహృదయాలు పట్టరాని ఆనందంతో గంతులేశాయి. అందరూ హుషారుగా కేరింతలు కొట్టారు.

గోపి చెప్పినదాన్నిబట్టి రాత్రి సీతయ్య సారాగిరా త్రాగకుండా యింటికి వచ్చాడు. తనకు కొత్తబట్టలు, మిఠాయి పొట్లాలు వాళ్లమ్మకు పూలు తీసికొచ్చాడు. తనని



సమ్మె

ఎత్తుకుని ముద్దు పెట్టుకుని విప్పి కబుర్లో చెప్పాడు చచ్చినా ఈ జన్మలో యిక సారాగ్లాసు ముట్టనని వెంకటేశ్వర స్వామి పటంముందు ప్రమాణం చేశాడు.

బస్సు మిల్లు ముందుకు వచ్చి ఆగిపోయింది. మిల్లుముందు జనవాహిన సమర్థంగా వుంది. అందువల్ల రోడ్డుమీద ట్రాఫిక్ కొద్దిసేపు ఆగిపోయింది. సీతయ్య ఇంజనాపుచేసి వెనక్కితిరిగి రాణివాళ్ళ వంకచూచి నవ్వాడు బదులుగా వాళ్ళూ మనసారా నిండుగా నవ్వారు ఆ నవ్వులో ఆ పసి హృదయాలలోని నిర్మలత్వం నిస్వార్థత్వం వెల్లి విరిశాయి.

పిల్లలందరూ 'సీతయ్య!' 'సీతయ్య!' అని స్నేహపూరితంగా పిలిచారు. నిస్వార్థంతోనూ, నిర్మలాంతఃకరణతో ఆ పసివాళ్ళు తలపెట్టిన సత్యాగ్రహం సీతయ్య ఒక మనిషిగా మారినతర్వాత, వాళ్ళ సంసారం కుదుటబడిన తర్వాత, ఆగిపోయిన గోపి చదువు కొనసాగింపబడిన తర్వాత, అలా విరమించబడింది.

ఆ మిల్లు కార్మికులు సమ్మెకూడ ఆరోజు వుదయమే విరమించబడింది — ఎంతోమంది కార్మికుల తలకాయలు పగిలిన తర్వాత, ఒక కార్మిక నాయకుడు శాశ్వతంగా అవిటి వాడయిన తర్వాత, మిల్లు యాజమాన్యానికి రెండులక్షల ఆస్తి నష్టమయిన తర్వాత దేశ పారిశ్రామిక వుత్పత్తి కొన్ని లక్షలమేరకు దెబ్బ తిన్న తర్వాత, యజమాన్యానికి అనుకూలంగా లాభసాటిగా రాజీకుదిర్చిన పెద్ద మనుషుల జేబులు బరువుతో నిండిన తర్వాత, అంచెలువారీగా నిరాహారదీక్ష (చాటుమాటుగా తిన్న యిడ్లీలు, పెసరట్లు లెక్కలోనికి రావు) సాగిస్తున్న సత్యాగ్రాహకులు నిమ్మకాయరసం పుచ్చుకున్న తర్వాత, ఈ సమ్మెకేవిధంగాను సమ్మంధంలేని ఖాశిం, నాయర్లు నెత్తిమీద గుడ్డేసుకున్న తర్వాత, మిల్లు కార్మికుల స్థితి గొర్రెతోక లాగానే మిగిలిన తర్వాత.

ట్రాఫిక్ రద్దీ తగ్గినతర్వాత 'బాల సదన్' బస్సు స్కూలు వయిపు పరుగెత్తింది.

[గతసంచిక తరువాయి]

బ్రెయిన్ డ్రెయిన్ అనబడు అమెరికా మజిలీ కథలు

కె.వి.యస్. శర్మ



తూర్పు దిక్కు అచ్చిరాలేదని రైలెక్కి నేరుగా దక్షిణ దిక్కుగా ప్రయాణం చేశారు మావా అల్లుళ్ళు. దార్లో కనిపించిన వాళ్ళని అటుకేసి మంచి యూనివర్సిటీ ఉందా? అని అడుగుతూ పోవడం మొదలుపెట్టారు. తెలియనివాళ్ళు తెలియదని ఒప్పుకోడం యిష్టం లేక ఆఁ ఆఁ ఉంది. ప్రతి వూళ్ళోను ఉంది అన్నారు. తెలిసిన వాళ్ళుమాత్రం ఇంకొంచెం కిందకు పోతే అక్కడో భారతీయ సంస్థ ఉందని అక్కడ పెద్ద పెద్ద శాస్త్రజ్ఞులున్నారని సగంమందికి వాళ్ళలో గోల్డు మెడల్సున్నాయని మిగిలిన సగానికి ఎప్పుడో వస్తాయని చెప్పారు పైగా ఆ స్థలం అమెరికా వెళ్ళేవాళ్ళతో వెళ్ళి తిరిగి వచ్చినవాళ్ళతో తీర్థంలా ఉంటుందని అల్లాంటి విజ్ఞాన సముద్రంలో మునిగి తేవే ముక్తి అని సలహా ఇచ్చారు

ఆ సలహా ప్రకారం సిద్ధయ్య గోపన్నలు ప్రయాణం చేసి ఆ భారతీయ సంస్థ ఉన్న ఊళ్ళో బోర్డింగ్ అండ్ లాడ్జింగు హోటల్లో దిగారు. రాత్రి పూటెవరో తలుపు కొట్టారు. సిటీస్‌లో లాడ్జింగ్ హోటళ్ళలో వాడుకగా వుండే అమ్మాయిలు వచ్చి తలుపు కొడ్తారని సిద్ధయ్య విన్నాడు. ఆయనకి పల్లెటూళ్ళో దొరికే సాటుసారా, చాకలి రత్తి మాత్రమే తెలుసు. సిటీస్‌లో దొరికే స్మగుల్డు మందు ఎలా వుంటుందో కాలేజీ లమ్మాయిలుగా చెలామణీ అయ్యే ఆడవాళ్ళు ఎలా వుంటారో తెలియదు. అందుకని చూడాలని వుంద. సిద్ధయ్య ఇటూ అటూ చూసాడు గోపన్న నిద్ర పోతున్నాడని నిర్ధారణకి వచ్చాక మెల్లగా పిల్లిలా వెళ్ళి తలుపు తీసాడు. తలుపు కవతలో యువకుడు నిలబడి వున్నాడు సిద్ధయ్య ధైర్యం చేసి 'సరకుందా?' అని అడిగాడు ఆ యువకుణ్ణి.

'ఆ ఉంది ఇంటర్నేషనల్ సరుకు. పరిశోధనా దురంధర అసిస్టెంటు ప్రొఫెసర్ బృహస్పతి పి. హెచ్ డి ప్రఫమ్ టెక్సాస్ —యుకింద చేరిన వాళ్ళకి మూడేళ్ళలో పి హెచ్ డి గ్యారంటి. మీకు రైల్లో కలిసిన పెద్దమనిషి నాకు టెలిగ్రామ్ ఇచ్చాడు, మిమల్ని కలుసుకోమని. మీరైౖ ఉండరు మీతో ఇంకో కుర్రాడుండి ఉండాలి. అతడు మా సంస్థలో పి. హెచ్. డి చేస్తారుట. ఫర్‌గెట్‌నాట్ డాక్టర్ బృహస్పతి. మీతోఉన్న కుర్రాడు పి. హెచ్. డి. కి తన పేరు నమోదు చేయించుకునేటప్పుడు డాక్టర్ బృహస్పతినే గైడుగా వాడండి' అని ఊదరగొట్టి ఆయన చేతిలో ఓ పాంఫ్లెట్ పెట్టి ఆ యువకుడు మాయమయ్యాడు. 'అరి నీ ఇల్లు బంగారం కాను అనుకున్నాడు' సిద్ధయ్య.

మరోగంట పోయాక మళ్ళీ తలుపు చప్పుడైంది ఈసారి సిద్ధయ్య లేవలేదు కావాలని. లేవలేదు. అందుకని — విసుక్కుంటూ గోపన్నే లేచి తలుపు తీసాడు. తలుపు కవతల ఓ నవయౌవని నిలబడి ఉంది ఆమె మొహానికి రాసుకున్న మెరుపు పౌడరు లైట్లకాంతిలో ధగధగా మెరుస్తోంది. దేహం, చీర ఒకదానికొకటి నప్పి కలిసిపోయి ఉన్నాయినల్లగా.

'సిద్ధయ్యగారనే ఆయన, వారి మేనల్లుడు శ్రీ గోపాలావు ఈ ఊరు వచ్చారుట' అంది నాందిగా.

'అవును. మేం ఈ ఊరు వచ్చాం. అయితే మాతో మీకేం పని' అని అడిగాడు గోపాలావ్ అసహనంగా.

'మీకు మా సహాయం ఆదరణ ఎప్పుడూ ఉంటాయని చెప్పి మీకేమైనా కావల్సి ఉంటే కనుక్కోమని — మ్యానేజ్‌మెంట్ పెనివాళ్ళు —

నన్ను పంపారు'అంది కళ్ళు మిలమిల లాడిస్తూ.

'అల్లాగే మీ ఎడ్రసిచ్చి వెళ్ళండి రేప్పొద్దున్న చూస్తాం' అన్నాడు గోపన్న. అతగాడికి ప్రపంచంలో నిద్రను మించిన మఖాలున్నాయని, అవి నిద్ర లేనప్పుడే అనుభవంలోకి వస్తాయని తెలియదు.

నిద్ర నటిస్తున్న సిద్దయ్యకి 'కంపెని' అన్న మాట కితకితలు పెట్టింది. ఆ అమ్మాయిని అర్థాంతరంగా పొమ్మంటున్న గోపన్నమీద కోపం వచ్చింది. ఆమాత్రం అర్థం చేసుకోలేకపోతే మగడుగా ప్రపంచంలో ఏం పని కొస్తాడు! కాని ఆ జడ్డితనం ఉండబట్టే గోపన్నను ఆయన తన కూతురికి మొగుడుగా నిర్ణయించుకున్నాడు. అల్లుడికి కావలసిన అర్హతల్లో ఆ అమాయకత్వం ఒకటి. 'నువ్వుండ్రా గోపన్నా! అర్జెంటు పనులెప్పుడు తొందరగ తేల్చేసుకోవాలి. రేపు మాపనకూడదు. ఇప్పుడేమంత రాత్రయింది కనుక! ఆ ఆడకూతు రెంతో ఆశతో వచ్చింది. ఆ అమ్మాయి వంగత్నే జూసుకుంటాలే. నువ్వు నిద్రో.' అంటూ సిద్దయ్య లేచాడు.

'అవున్లెండి. పెద్దవారు మీ రుండగా ఆ కుర్రాయనో్త బిజినెస్ మాట్లాడ్డం నాదేతప్పు' అంది ఆ అమ్మాయి.

'అవునవును' అన్నాడు సిద్దయ్య 'ఇంతకీ మీ కంపెనీ ఎక్కడ'


ఆ అమ్మాయి 'ఆ భారతీయ సంస్థకి ఉన్న మెయిన్‌గేటు కెదురుగాఉన్న బిల్డింగులో. సంస్థకి దగ్గరలో నే కంపెనీ ఉంటే బిజినెస్సు సాగుతుందని అక్కడే పెట్టాం' అంది. సిద్దయ్య గుండెల్లో బాంబులు పేలాయి. అల్లాంటిచోట అల్లుడు అవాల్సిన కుర్రాడ్ని చదువుకు వదిలెయ్యటమే. చెడుచెయ్యివాటు దూరంలో ఉంటే ఇంకేమన్నా ఉందా!

సిద్దయ్య ఆలోచనలలోంచి తేరుకునే లోపల మేము అసిస్టెంటు ప్రొఫెసర్ మేధావిగారి తరుపున పనిచేసే కంపెని వాళ్ళం. ఆయన నిజంగా మేధావి బియస్సి ఆనర్స్, ఎమ్మెస్సి ఐర్లాండు, పి. హెచ్. డి. గ్రీన్‌లాండ్‌నుంచి ఆయన సంపాదించారు. ఆయన దగ్గర సబ్మిట్‌చేసిన

బ్రెయిన్ డ్రెయిన్

థీసిస్‌కు గోల్డ్‌మెడలు తప్పదు. మెడవంచి మరీ ఇస్తారు. గోపాలరావ్ అనబడే మీ మేనల్లుడికి ఇంతకంటె మంచిమార్గదర్శి దొరకడు. ఆలసించిన ఆశాభంగం అంటూ సిద్దయ్యచేతిలో ఓ పాంఫ్లెట్ పెడుతూ ఆయన చెయ్యిగిల్లి ఆపైన (బోరుకొట్టేసిన పాఠకుల నిమిత్తం) నమీట సర్దుకుని వెళ్ళిపోయింది. సిద్దయ్య నిరాశతో మంచంమీద నడుం వాల్చాడు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో ఈ టెక్నిక్‌వాడితే ఎల్లా ఉంటుందోనని ఆలోచిస్తుంటే నిద్ర పట్టేసింది.

పొద్దున్నే లేచిన గోపన్నచేతిలో తన



చేతికి వచ్చిన రెండు కాయితాలు పెట్టాడు. అవి చదివాకకూడా తను మేధావిదగ్గర జేరాలో బృహస్పతి దగ్గర చేరాలో గోపన్నకి అర్థంకాలేదు. సిద్దయ్య మావకేసి చూసాడు. నాకేసిచూడకు నాకేం తెలియదన్నట్లు చూశాడతని మావ.

అందుకని స్నానంచేసి కాఫీ టిఫిన్ పూర్తిచేసుకుని పందులా డ్రెస్సయి ఆ భారతీయసంస్థ కేసి నడిచాడు. సంస్థంతా కలియ తిరుగుతుంటే ఒకచోట పెద్ద అరుగుమీద ఓ యువకుడు ప్రేసింగుషీట్లతో ఏదో కుస్తీ పడుతున్నాడు వాటిమీద ఏదో వ్రాసుంది.

గోపన్న అతనిదగ్గరకిజేరి 'మీరు చేస్తున్న పనేమిటి?' అని అడిగాడు.

'ఏం శుక్రాచార్యుడి దగ్గరకి కచుడిని పంపిన ఆ బృహస్పతిలాగా ఈబృహస్పతి నిన్ను పంపాడా? నా టెక్నిక్కు నీకు చస్తే చెప్పను. నాకు పెళ్ళి కెదిగిన కూతుళ్ళు లేరు. అందుచేత లాభంలేదని చెప్పు నీ బృహస్పతితో' అని కసురుకున్నాడు. ఆపైన 'ఈ వ్యాస్‌దగ్గరకి మరోసారి రాయబారం పంపద్దని కూడా చెప్పు' అన్నాడు.

'అయ్యా వ్యాస్‌గారు! నన్నే బృహస్పతిగారు పంపలేదు నేనే అంటే నా అంతట నేనే మీరునేసే పనేమిటో తెల్సుకోవాలన్న కుతూహలంతోవచ్చాను.'


'నేను అల్లామీ బుట్టలో పడను. నేనేకాదు, అసలు సిసలైన మేధావి శిష్యులెవరు బృహస్పతి బుట్టలో అదెంత పెద్దదైనా పడరు. వాళ్ళకా అలవాటు లేదు. గురుద్రోహం చెయ్యం. ఇప్పటికే ఎక్కువ మాట్లాడాను ఇంకొంచెం మాట్లాడితే రహస్యాలు బయటికి వచ్చేస్తాయి. చైనాయుద్ధం రోజుల్లో సైలెన్సుగురించి పోస్టర్లు వచ్చాయి గుర్తున్నాయా? అందుకని ఇక మాట్లాడను. మీరు మీదారిన వెళ్ళండి' అంటూ ముగించాడు వ్యాస్.

అక్కడ మేధావి శిష్యుల్ని, బృహస్పతి శిష్యుల్నికూడా కలుసుకుని వాళ్ళ అభిప్రాయాలు అడిగాడు. కానీ ప్రతివాళ్ళు గోపాలరావ్‌ని అవతల పార్టీవారి గూఢచారి నం. 000 అనుకుని నోరు విప్పలేదు. వీళ్ళంతా డిటెక్టివ్ నవలల్లో కొట్టి చంపినా నోరు విప్పని హంతకుల అనుచరుల్లా ఉన్నారే అనుకుని, వెర్రి మొహంవేసుకుని సిద్దయ్య మావదగ్గరకి పరగెత్తి తను నదరు భారతీయసంస్థలో చూసిన విశేషాలు చెప్పి 'వ్యాస్చేస్తున్న పనేమి టైం ఉంటుందబ్బా!' అన్నాడు సిద్దయ్య మావ. ఆవిషయాలు కుర్రసన్నాసిని నీకేం తెలుస్తాయి. నేకనుక్కుని పాయంత్రం చెప్తాలే' అన్నాడు.

3. పబ్లిష్ ఆర్ పెరిష్ అను కథ

సిద్దయ్య తను ముసలాడినని రిసెర్చికి రాలేదని ఉత్తినే అడుగుతున్నాడని తన పంచాయితీలో వ్యాస్‌కి ఉద్యోగం వేయిస్తే పని మున్సబు కూతురు బావుంటుందని

ప్రగతికి
వెలుగుబాటలు
వేసే మహత్తర శక్తి



ఇండియామాన్
డీసెల్ యింజన్లు

ఉత్తమమైన కొనుగోలు 'ఇండియామాన్' ఎందువల్లనో తెలుసా?

★ ఆకర్షణీయమైన ధర – నాణ్యతకు మీ రిచ్చే విలువ


★ మన్నిక – స్తంభీభూతమైన ఆటోమేటిక్ ల్యూబ్రికేషన్ పద్ధతివ
మీ యింజన్లు నిరాఘాటకంగా పనిచేస్తాయి

★ వెంటనే పనిచేయును – పని ప్రారంభించుటకు
క్షణాల వ్యవధి చాలును

★ ఇబ్బంది కలిగించదు – చక్కని డిజైను, నిర్మాణమూ కలిగిన
యీ యింజను మీకు ఎలాంటి యిబ్బంది కలిగించదు

★ ఖర్చుతక్కువ – ఒక జత ఎద్దులకయ్యే ఖర్చు కన్నా,
'ఇండియామాన్' పోషణకు అయే ఖర్చు చాలా తక్కువ
ఇతర తయారీ డీసెల్ యింజన్లకన్నా
యిది చాలా చౌక ఖర్చుతో పనిచేయును

★ స్పేర్‌పార్టులు, అమ్మకం అనంతరం సేవలు:
న్యాయమైన ధరలకే స్పేరు భాగములు అన్నిచోట్ల
లభించును. కంపెనీలో శిక్షణపొందినవారు
మీ యంత్రం బాగోగులు చూస్తారు - సేవచేస్తారు.



తయారీ
కిర్లోస్కర్ ఆయిల్ యింజన్స్ లిమిటెడ్, పూనా.
పారీ అండ్ కంపెనీ లిమిటెడ్ వారి
ప్రత్యేకమైన సూచనలతో తయారీ!

ఇతర వివరాలకు సంప్రదించండి

పారీ & కో. లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మదరాసు
బ్రాంచీలు. – కలకత్తా – బొంబాయి – ఢిల్లీ!

కరణం కూతురు లేచిపోయిందని ఈ కబురు ఆ కబురు చెప్పి చెల్లించి విషయాలు తెలుసుకుని ఆ సాయంత్రం గోపన్న కిల్లా కథ చెప్పడం మొదలు పెట్టాడు.

'అసలు మేధావి బృహస్పతికూడా స్నేహంగా ఉండేవాళ్ళే. లెక్చరర్లుగా ఉన్నప్పుడు ఒకళ్ళతో ఒకళ్ళు పోటీలు పడకుండా ఎవరి పాఠాలు వాళ్ళు చెప్పుకుంటూ హాయిగా ఉండేవారు. ఇల్లా ఉంటుండగా ఆ సంస్థపెద్దలు, 'పాఠాలెవరైనా ఒకేలాగా చెప్తారని అల్లాకాక ఒకలాగా చెప్పకపోయిన ఎవరు ఎక్కువ బాగా చెప్తారో నిర్ణయించటం కష్టమని, అందుకని ప్రమోషన్లివ్వటానికి వాళ్ళప్పటిదాకా చేసిన రిసెర్చిని కొలబద్దగ వాడాల'ని నిర్ణయం చేసుకున్నారు. అయినా నాకు తెలవకడుగుతా కాని రిసర్చేమైన గజాల్లో కొలవచ్చా' అని అడిగాడు సిద్దయ్య.

'అల్లా, వీలుకాకపోయినా రిసెర్చి చేసే ప్రతివాడు ఓ కొత్తవిషయం కనుక్కున్నప్పుడల్లా దాన్ని పేపరుగా వ్రాసి అచ్చేస్తాడు దానిబట్టి నిర్ణయించొచ్చుగా' అని తేల్చిపారేసాడు గోపన్న.

'అల్లాగా కొత్తవిషయం కనుక్కున్నప్పుడే రిసెర్చిపేపరు వ్రాయక్కర్లేదని తీరుబడి దొరికినప్పుడల్లా వ్రాయొచ్చునని నేనీ ఊళ్ళో తెలుసుకున్న విషయం. నా అభిప్రాయం ఇప్పో రైటో కథ సాంతం విని చెప్పు'అంటూ సిద్దయ్య నెత్తిదుకున్నాడు.


'ఆ సంస్థ అధికారులా నిర్ణయం తీసుకోగానే మేధావి బృహస్పతుల దృష్టి రిసెర్చివైపు మళ్ళింది. పాఠాలు చెప్పే వాళ్ళకి రిసెర్చి చెయ్యటానికి అంత టైముండదుకనుక ఓ అయిదేళ్ళు అయ్యేసరికి ఒక్కటే ఒక్కపేపరు పబ్లిష్ చేసాడు మేధావి. కాని బృహస్పతి తెలివితేటలు ప్రదర్శించి అయిదు పేపర్లు పబ్లిష్ చేసాడు.

అదెల్లా అంటే పాఠాలు చెప్పడంవల్ల తనకి ప్రత్యేకంగా ఒరగేదేమి లేదని గుర్తించిన బృహస్పతి పాఠాలు చెప్పడం మానేసి స్వంతరిసెర్చి చేసుకున్నాడు. పేపర్లున్నాయని అధికారులు బృహస్పతిని

బ్రెయిన్ డ్రెయిన్

ప్రమోట్ చేసారు. దాంతో మేధావికూడా పాఠాలు చెప్పడం మానేసాడు. దాంతో కుర్రాళ్ళు స్ట్రైక్ చేసారు. పార్లమెంటులో ప్రశ్నలు వేసారు. దాంతో అధికారులు కళ్ళు తెరుచుకుని పాఠాలు చెప్పడంద్వారా ప్రమోషన్ సంపాదించటం కష్టమని మాత్రమే ఇదివరలో మేం చెప్పాంకాని చెప్పకపోతే ఉద్యోగాలు తీసెయ్యడం సులభమేనని దీనిద్వారా పూర్వం తీసుకున్న నిర్ణయానికి క్లారిఫికేషన్ ఇస్తున్నాం'అంటూ క్లారిఫై చేస్తూ మేధావినికూడా ప్రమోట్‌చేసారు. దీంతో బృహస్పతిని జయించాననుకున్నాడు మేధావి. కాని బృహస్పతి!

కాని బృహస్పతి తన పేపర్ల సంఖ్యను వృద్ధిచేసుకునేందుకు మరో పథకం వేసుకున్నాడు. అతను తనకింద రిసెర్చికి తీసుకున్న ప్రతిరిసెర్చివిద్యార్థివల్ల కనీసం ఏడాదికి మూడు పేపర్లు సగటున కిట్టుబాటయితే తనకి ఏడాదికి ముప్పై పేపర్లు కావాలంటే పదిమంది విద్యార్థులు కావాలని ఆలోచించి అంతమంది విద్యార్థుల్ని తీసుకోడానికి తనదగ్గర ప్రాబ్లెమ్సు కుప్పలుగా పడి ఉన్నాయని ప్రచారం చేసాడు. 'అనగానేసరా! విద్యార్థికో ప్రాబ్లెమ్ చొప్పున పది ప్రాబ్లెమ్సు ఇవ్వగలగడ్డు' అని ఆలోచించి మేధావి మన్నిస్తే మాత్రమే తీసుకుంటా నన్నాడు. అక్కడే బృహ



స్పతి తెలివితేటలు ప్రదర్శించి తనెవరికి ప్రాబ్లెమ్ ఇవ్వాల్సిన అవసరం లేకుండా కొంచెం ఇంతో అంతో రిసెర్చి అనుభవం ఉండి అంతకుముందే తమ స్వంత ప్రాబ్లెమ్సుమీద పనిచేస్తున్న పదిమంది విద్యార్థుల నాకర్షించి తన కిందకి తీసుకున్నాడు. దాంతో నాలుగేళ్ళయ్యేసరికి బృహస్పతిపేరు ఓ నూరు పైచిలుకు పేపర్లమీద జాయింటు ఆథర్‌గా కనిపించింది. అందరు అతన్ని ఆథర్ ఆఫ్ హండ్రెడ్ పేపర్సుగా రిఫర్ చెయ్యటం మొదలుపెట్టారు మేధావి తను విడిగా వ్రాసినవి విద్యార్థులతో కలిసి వ్రాసినవి అన్నీ కలుపుకుని మొత్తం ఓ యాభై పేపర్లు తయారు చేసాడు. మేధావికంటే బృహస్పతే తొందరగా ప్రొఫెసరవుతాడని చెప్పుకోడం మొదలుపెట్టారు.

అటువంటి కిష్ట పరిస్థితుల్లో వ్యాసనే మెరికలాటి కుర్రోడు మేధావి దగ్గర యాదృచ్ఛికంగా చేరాడు. ఇతగాడు వేదవ్యాసుడి అపరావతారంలా ప్రకాశించటం మొదలుపెట్టాడు. అయితే వేదవ్యాసుడు వినాయకుణ్ణి లేఖకుడిగా పెట్టుకునిపాడ పద్దెనిమిదంటే అద్భుతమైన పద్దెనిమిది పురాణాలు వ్రాసాడు. అవైనా కొత్తకథలా? తను కల్పించినవా? కాని ఈ వ్యాస్ ఎవరి సహాయంలేకుండా ఓ ఏడాదిలో పద్దెనిమిది టెక్నికల్ పేపర్సు తయారు చేసాడు. పేపర్లు తయారు చేయుటం సరికొత్త విధానాన్ని అవలంబించి అధికసంఖ్యని పొందాడు. 'కష్టపడి పరిశోధనా వ్యవసాయం చేసాను. హెచ్చు పేపర్లను పండించాను. 'జైకిసాన్' అంటాడు అందరితో. కాని అది పూర్తిగా సత్యం కాదు. వ్యవసాయం పరిశోధనలో కాకుండా కాయితాలతో సిరాతో చేసాడు

ఉదాహరణకి ఇతను నిమ్మరసం, పోపొకురసం పెద్దరసాల రసం మైసూరు రసం మొదలైన రసాల్లో కాంతి కిరణ ప్రసారం గురించి పరిశోధించాడు. నువ్వైతే వివిధ రసాల్లో కాంతి కిరణాల ప్రసారం అని ఒకే ఒక పేపరు వ్రాసేవాడివేమో! వ్యాస్ ఏం చేసాడో తెల్సా!

1. నిమ్మరసంలో కాంతికిరణాల ప్రస

రిస్తుందా -

2. వేపాకురసంలో కాంతికిరణ ప్రసార విశేషం

3. పెద్దరసం—కాంతికిరణం.

4. ప్రసరించే కాంతి కిరణంపై మైసూరు రసం ప్రభావం.

ఈ విధంగా నాలుగు పేపర్లు వ్రాసి నాలుగు ఇండియన్ జర్నల్సుకి పంపించాడు. ఈ నాలుగు పేపర్లమీద మేధావి పేరు కూడా ఉంది. మేధావి ఆశ్చర్యపోయాడు కాని ఆ మర్నాడు నిజంగా మూర్ఛపోయాడు. ఎందుకంటే వ్యాస్.

1 కాంతి కిరణం తమగుండా ప్రసరించేటప్పుడు వేపాకురసం నిమ్మరసం చూపించే తేడాలు.

2. పెద్దరసాల రసం మైసూరు రసాలగుండా కాంతికిరణ ప్రసారం.

అనే మరో రెండు వ్యాసాలు తయారు చేసాడు. ఇవి మరో రెండు ఇండియన్ జర్నల్సుకు పంపాడు. ఇక్కడ ఇండియన్ జర్నల్సు గురించి ఓ ముక్క చెప్పాలి. వీళ్ళకి ఒక పేపరు చదివి దాని బరువు తూచగల శక్తి సామర్థ్యాలు లేకపోలేదేమో కాని ఓపిక తక్కువ. ఎవరైనా పంపిస్తే చాలు. అచ్చేసుకుంటారు. ఇల్లా అచ్చయినవన్నీ సైంటిస్టులు లెక్కేసుకోవచ్చును

రెండురోజులు పోయాక వ్యాస్ మరో వ్యాసం వ్రాసి తీసుకు వచ్చాడు. అది 'ద్రవ పదార్థాలలో కాంతి కిరణం ఎల్లా ప్రసరిస్తుంది?' అన్నది. మేధావి మూగవాడై పోయాడు. ఇది ఫారిన్ జర్నల్‌కి పంపించాడు. వ్యాస్ ఇంకా కాంబినేషన్స్ అండ్ పర్మ్యుటేషన్సు చేసి వ్యాసాలు వ్రాయగలడు కాని బాగుండదని మానేసాడు

ఫారిన్ జర్నల్లో మేధావి వ్యాస్‌ల పేరు చదివిన వాళ్ళల్లో ఒకడు ఇండియన్ జర్నల్సులో పడ్డ వీళ్ళ పేపర్లు చదివి వున్నాడు. అతడు ఈ, యేడు (7) పేపర్ల గురించి వ్రాస్తూ ఈ ఏడింటి బదులు ఆ ఏడోది చాలునని, మిగిలినవి వ్రాయబడటానికి కారణం ఇండియాలో పబ్లిష్ ఆర్ పెరిష్ అన్న సూత్రం పాటించబడటం అనుకుంటానని, ఏమయినా ఇది విచారదాయకం అని



వ్రాసాడు. వ్యాస్ నవ్వి ఊరుకున్నాడు. ఇంటర్వ్యూల్లో పేపర్లే అడుగుతారు గాని వాటిపై వచ్చిన డిస్కషన్స్ అడగరు అది అతనికి తెలుసు.

ఇల్లా తను పేపరుమిల్లు తిప్పుతూ తన తోటి విద్యార్థులకీ కిటుకులు నేర్పాడు. దానివల్ల రెండేళ్ళలో మేధావి పేపర్ల సంఖ్య బృహస్పతి పేపర్ల సంఖ్యని మించిపోయింది. చూసినవాళ్ళు ముక్కుమీద వేలేసుకున్నారు. బృహస్పతి శిష్యుల్లో ఒకడు మేధావి శిష్యుడితో స్నేహం నటించి ఈ చిట్కా కనుక్కొని తనూ పేపరు మిల్లు తిప్పడం మొదలు పెట్టాడు. అవసరం ఇన్వెన్షన్‌కి తల్లి. అందుకని ప్రస్తుతం అవలంబిస్తున్న పద్ధతికంటే వేగంగా పేపర్లు తయారవగల పద్ధతిని వ్యాస్ కనిపెట్టాల్సి వచ్చింది. అదే ట్రేసింగ్ షీట్ల పద్ధతి. ముందరగా ఓ రెండు పేపర్ల విషయాన్ని సేకరించి అది ఓ రెండు ట్రేసింగ్ షీట్లమీద మాటకి మాటకి బాగా చోటిస్తూ వ్రాస్తారు. ఆ పైన ఒకదానిమీద ఒకటి పెట్టి ఆ రెండు కలిపి చదివితే వచ్చేదాన్ని మూడోచోట వ్రాసుకుంటాడు. అది మూడో పేపరు. ఆపైన పైనున్న ట్రేసింగ్‌షీటుని కొంచెం ప్రక్కకి జరిపి ఆ కొత్త మాటల కాంబినేషన్ని నాలుగో పేపరుగా వ్రాస్తాడు. ఈ పద్ధతి చాలా ఫాస్టు. అయితే ఈ చిట్కా బృహస్పతి శిష్యులకి తెలిసిపోతుం దేమోనని చాలా సెక్యూరిటీ మెషర్సు తీసుకున్నాడు. అందుకనే నీతో మాట్లాడలేదు.

వ్యాస్‌లాంటి శిష్యుడిని సంపాదించడం కోసం బృహస్పతి తన తరుపున ప్రచారం చెయ్యమని ఓ ఎడ్వర్టయిజింగ్ ఏజన్సీని కోరాడు. వాళ్ళు ఏ చోట్లలో ఏ ఘనుడున్నాడో అని రిసెర్చికి చేరటానికి వచ్చినవాళ్ళందరిని కలుసుకుని బృహస్పతి దగ్గర చేరమని చెప్తారు. ముందర వాళ్ళని కలుసుకోనిచ్చి అంతకంటే ఘనంగా మనస్సు నచ్చేలా మేధావి లాలూకు కంపెనీ వాళ్ళు మేధావి పేరు ప్రచారం చేసారు.

ఇద్దరు మంచి మేష్టర్లు ఆసంస్థ అధికారుల తెలివి తక్కువతనం వల్ల ఈ విధమైన (రాజకీయ ప్రచారాల కేవిధంగా తీసిపోని) ప్రచారాలకు దిగారు.

ఇంక పోతే బృహస్పతి మేధావికూడా పేపర్లు త్వరత్వరగా వ్రాయలేని శిష్యుల్ని ఏడాదయ్యేసరికి పుట్టిళ్ళకు తోలేసి ఆ స్కాలర్‌షిప్పులతో కొత్తవాళ్ళని తీసుకుంటున్నారు. గోపన్నా, తస్మాత్ జాగ్రత్త. కొత్త పేపర్లు వ్రాయటానికి కొత్త విషయాలుండక్కరలేదు. అల్లా కొత్త విషయాలు లేకుండా కొత్త పేపర్లు వ్రాయగల తెలివితేటలుంటేనే ఇక్కడ చేరు లేకపోతే సామాన్లు సర్దు" అంటూ సిద్ధయ్య వ్యాసోపాఖ్యానాన్ని ముగించాడు

కథ చెప్పటం ముగించి సిద్ధయ్య గోపన్నకేసి చూస్తున్నాననుకుని అతడింతకు ముందు కూర్చున్న కుర్చీ కేసి సాభిప్రాయంగా చూసాడు. కుర్చీ ఖాళీగా వుంది. గోపన్న ఆ సంస్థలో జేరడానికి వెళ్ళాడేమోనని సిద్ధయ్య కంగారుపడుతుంటే 'జట్కాబండి తెచ్చాను. వెంటనే బయల్దేరితే రైలుబండి అందుతుంది' అంటూ గోపన్న లోపలికి వచ్చాడు. సిద్ధయ్య ఊపిరి తీసుకున్నాడు నిశ్చింతగా.

మూడో మజిలీ ప్రయాణం

పశ్చిమంగా పోతున్న రైలు ఏదో జంక్షన్లో కుదుపుతో ఆగింది. 'ఈ స్టేషన్లో ప్రయాణం బ్రేక్‌చేద్దామా?' అని అడిగాడు సిద్ధయ్య. 'తిరిగొచ్చేటప్పుడు చేద్దాం. ప్రస్తుతం ఇంకా ముందుకు పోదాం' అన్నాడు గోపన్న. కాఫీ

బ్రెయిన్ డ్రెయిన్

కోసం సిద్దయ్య దిగబోతుంటే దారి కడ్డంగా వున్న పుస్తకాల దొంతర్లొచ్చి పడ్డాయి ఆ పుస్తకాల ఆసామికేసి కోపంగా చూసి

'ఏ సెకండు క్లాసు హై' అన్నాడు సిద్దయ్య 'జీహా' అన్నాడు ఆ ఆసామి మరో బొత్తి ఎక్కిస్తూ 'ఇయ్యన్ని దారి కడ్డంగా పెడ్తాడేంటి మనిషి' అని విసుక్కున్నాడాయన

'ఇంకొక్క బొత్తి ఉంది అది కూడా ఎక్కించి సీట్లకంద సర్దేస్తాను అప్పుడు దారవుతుంది ఆనక తిరుబడిగా దిగుదురు గాని ఇక్కడ బండి చాలా సేపాగుతుంది అని తెలుగులో చెప్పాడు ఆ పుస్తకాల అబ్బాయి

'అయితే అబ్బాయి ఈ దేశంలో కాఫీ దొరుకుద్దా' అని అడిగాడు సిద్దయ్య

అబ్బాయి హడిలిపోయాడు 'ఏమండి మీరు బతకాలని లేదా! లేక ఇట్నుంచి కాశీపోయి కాఫీ వదిలేస్తారా' అని అడిగాడు

'ఆ దరిద్రపు మాటలేంటి' అన్నాడు సిద్దయ్య అవన్నీ ముసలితనంలో వినాల్సిన మాటలని తనకింకా అది రాలేదని, అందువల్ల అది రాకుండా అల్లాంటి మాటలు వింటె దరిద్రం వస్తుందని ఆయన నమ్మకం

'ఏం లేదు ఈ స్టేషన్లో కాఫీ తాగినవాళ్ళు మళ్లీ జన్మలో కాఫీ తాగరు నేనీ స్టేషన్లో మొదటసారి దిగినప్పుడు కాఫీ తాగాను మళ్ళీ తాగితే ఒట్టు ఈ ఏడేళ్లలో ఒక్కసారైనా' అన్నాడా అబ్బాయి మూడో బొత్తి ఎక్కిస్తూ

సిద్దయ్య కాఫీ వేట మానేసి చాలా తృప్తిపడి సీట్లో జారగిలబడ్డాడు అప్పుడా పుస్తకాల అబ్బాయి పుస్తకాల బొత్తులు సీట్లకింద సర్దాడు

'ఏంటవి' అని ప్రశ్నించాడు సిద్దయ్య

'థీసిస్సులు'

'అవెవడిగ్గావాలిగాని అసలు సరుకుంటే బయటికి తియ్యి' అన్నాడు సిద్దయ్య మాత్రం గ్రహి అయిన గోపన్న మావయ్య మాటల కడ్డుపడటం కంటే వ్యర్థమైన పని ఇంకోటి లేదని ప్రయాణం మొదటి రోజులోనే గ్రహించి ఊరుకున్నాడు

'అసలు సరుకంటే' పుస్తకాల అబ్బాయి ఎదురు ప్రశ్నించాడు

'అసలు సరుకు ఏమిటో తెలియకుండా పుస్తకాల వ్యాపారమేం చేస్తున్నావయ్యా థీసిస్సులు ఎవడు కొంటాడు! సెక్సుబుక్కుంటే బయటికి తియ్యి'

'అమ్మమ్మ పెద్దవారు పొరపాటు పడ్డారు నేను పుస్తకాలమ్మే కుర్రాణ్ణి కాను ఇవన్నీ నా స్వంత పుస్తకాలు ఎక్కడా పారేసుకోలేక నా వెంట తీసుకు వెళ్తున్నాను సెంటిమెంట్లవల్ల మిమ్మల్నినవసరంగా ఆశపెట్టినట్టున్నాను' అంటూ క్షమాపణలు చెప్పుకున్నాడు

సిద్దయ్యకింక ఆ విషయంలో ఇంట రెస్టు పోయింది కిటికీలోంచి బయటికి చూడటం మొదలుపెట్టాడు అప్పుడు గోపాల్రావ్ రంగంలోకి దిగాడు 'మీరందరి థీసిస్సులు కలెక్టుచేసి పర్సనల్ లైబ్రేరి ఏర్పాటు చేసుకుంటున్నారా?' అని వినయంగా గౌరవంగా అడిగాడు

'అబ్బె ఇవి వేరెవ్వరో వ్రాసినవి కావండి ఇవన్నీ నేను వ్రాసినవే'

'అయ్యబాబోయ్ అన్నీ థీసిస్సులే! నేనుకూడా ఒకటి వ్రాద్దామని సరదా పడుతున్నాను మా మావయ్యలంటే ఇందాక మీతో మాట్లాడిన ఆయన ఇక్కడొద్దు అమెరికాలో వ్రాయి అంటాడు మిమ్మల్ని చూస్తే నాకు చాలా ధైర్యంగా ఉందండి మీ ఇండియాలోనే ఇన్ని థీసిస్సులు వ్రాస్తే కనీసం నేను ఒక్కటంటే ఒక్కటి కూడా వ్రాయలేనా!'

'వ్రాయొచ్చు కాని మీ మావయ్యగారు చెప్పిందే సబబైన పని'

సిద్దయ్య ఉలిక్కిపడ్డాడు ఈ పుస్తకాలమ్మని అబ్బాయిలో ఇంత విచక్షణా జ్ఞానం ఉందాని ఆశ్చర్యపోయి 'అల్లా చెప్పు నాయినా! చచ్చి నీ కడుపున పుడతా!' అన్నాడు

'ఇందులో క్షమించండి ఇద్దరు పిల్లలలో విసుగెత్తిన మా ఆవిడ మూడో కాన్పులో ట్యూబెక్టమీ చెయించుకుంది. పైగా ఆ మధ్య మా పిల్లలు ట్రాన్సిస్టరు కావాలని గొడవ చేస్తే నేను వేసెక్టమీ చెయించుకున్నాను అందుచేత మీరు మరో కడుపు చూసుకుంటే మంచిది వేరోలా అనుకోకండి' అన్నాడు పుస్తకాల అబ్బాయి

'పోన్లెండి దానికి మీరేం చేస్తారు మా మావయ్య మరో జన్మకి బస మరెక్కడయినా చూసుకుంటాడు లెండి ఇంతకు మీరు కూడా నన్నమెరికా పొమ్మంటున్నా రెందుకు సార్!' అన్నాడు కుతూహలం భక్తి సమపాళ్లలో కలిపి గోపాల్రావ్

'నా కథ వింటే అల్లా ఎందుకన్నానో మీకే తెలుస్తుంది' అన్నాడు పు అ

'అయితే ని కథ తప్పకుండా చెప్పు బాబు! చచ్చి నీ కడుపున' అంటున్న సిద్దయ్య నాపి,

'వీల్లేదు మిత్రమా అంటే విన రేమండి! అయితే నే కథ చెప్పను'

'పద్దు కథ ఆపొద్దు చెప్పండి నేను చావను' అన్నాడు సిద్దయ్య,

'నాపేరు గజని అది మా స్నేహితులు నాకిచ్చిన బిరుదు అవి నేను వ్రాసిన థీసిస్సులు' అని డ్రమెటిక్‌గా ఆగి—

'అవన్నీ తిరిగి వచ్చాయి అదే పనికి రావని తిరిగి వచ్చాయి' అని యస్వీ ఆర్ పద్ధతిలో డైలాగు డెలివర్ చేశాడు పు అ


'అవి తిరిగివచ్చిన వైనమే నేను చెప్ప బోయే కథ' అంటూ మొదలుపెట్ట బోయి ముందుగా మీకు నేను సత్యహరిశ్చంద్రుడు కథ చెప్తాను అని అది మొదలు పెట్టాడు

(ఇంకా వుంది)

గ మ ని క

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి 1 ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2 రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3 ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4 కాగితానికి ఒకవయిపునవే రాయాలి 5 సిరాతోనే రాయాలి —సం॥

కె. రామలక్ష్మి



ఆమునిగిన గంగ!



'తాళికట్టిన ధర్మమా అంటూ జీవితంలో ఎన్నో వదులుకున్నాను, ఈ ఒక్కటీకూడా నాకుండనియ్యవా?' అంటూ ప్రతిరోజూ కనీసం ఒకసారేనా వార్నింగు యిస్తూంటాడు మామయ్య 'అత్తయ్యమటుకు వదులుకోలేదా ఏం?' అని నావోటి ఏ గడుగ్గాయేనా అడిగితే—నవ్వేసి ఏమీ వదల్లేదు సరికదా కొత్తగా నాలాగా పేక ఆడ్డం నేర్చుకుని డబ్బు గుంజుతూంది, అంటాడు మామయ్య 'అత్తయ్య పేకాడ్డంఏమిటి?' అని వింతపడితే 'మరేం చెయ్యమంటావే, రోజూ వో గంట పేక ఆడకపోతే మీ మామయ్యకి తోచదు అక్కడా అక్కడా ఆగి డబ్బు పోగొట్టుకునే బదులు నాతోనే ఆడని అని నేర్చుకున్నాను' అంటుంది అత్తయ్య హాశాక్లవర్!

భార్యాభర్తలు కాగనే అంతకి క్రిందటి రోజుదాకా వారు వేరువేరు వ్యక్తులనీ విభిన్న ప్రకృతులతో, భిన్నాభిరుచులతో ఉన్న సంగతి మరిచిపోవాలనీ అనుకోవడం అత్యాశే అవుతుంది కాలక్రమేణా ఒకరి లభిరుచులకి ఒకరు ఎడ్జెస్టు అవుతూ, దోహదం అవుతూ మారాలేగాని, ఒక్కరోజులో జరిగేపని కాదు

ఒక్క సంవత్సరపు వైవాహిక జీవితంలో అమ్మాయిగా - అబ్బాయిగా కూడా ఒకరి అభిరుచులు, సరదాలు ఒకరు తెలుసుకోవడం, స్నేహితులతోనేగాని పెళ్లాంతో సినిమాకి వెళ్లలేను' అనే అబ్బాయి దృక్పథం మారడం జరగాలి అలాగే భర్త తన 'స్నేహితులతో వారంలో ఏ రెండుమూడు సాయంత్రాలో గడిపితే, ముక్కూ కళ్లూ వాచేలా అమ్మాయి ఏడ్చి, అలిగీ అర్థంలేదు భర్త సరదాలు తాను పంచుకోకల్గినవి అలవరచుకుంటే వ్యక్తిత్వానికి దెబ్బ అని వీరఫెమినిస్టులా మాట్లాడ్డం—వినడానికి బాగానే ఉంటుంది కాని, కార్యసాధనకి అనువు కాదు!

ఆయనగారికి లలితకళలలో అభిరుచి ఉంటె శాస్త్రీయ సంగీతం యిష్టం అంటె, వాటిని అనుక్షణం అర్థంలేనివనీ, బోర్ అనీ అమ్మాయి ఎత్తిపొడవడం చిన్నచూపు చూడ్డం— స్వర్గానికి బెత్తెడు దూరానికి నిచ్చెనను జరపడమే ఎంతసేపూ అల్లాయిపదాలే ఘనమైన సంగీతం అనుకునే భర్త లభిస్తే—మీపాట్లు మీరు పడి మార్చుకోవడమే మందు! ఇంట్లో సరదాకి కొన్ని పన్లుచేస్తుంటారు మగవాళ్లు (ఎంతసేపూ ఉద్యోగం అంటే వాళ్లకి విసుగే కదా!) మొక్కలుపెంచడం లాంటి సరదాలుంటే మీరే అదృష్టవంతులు! భార్యకూడా పంచుకునే సరదా ఇద్దరికి ఆనందంగా ఉంటుంది. - వివాహం ఆయిన ఏడాదిలోగా ఇలా జీవితాన్ని అన్నిరంగాలలోనూ పంచుకోవడం సాధించలేకపోతే జీవితాంతం యిదా పని సాగుతూనే ఉంటుంది తొలిసంవత్సరంలో ఒకరికొకరిలా అన్నిరంగాలలో సన్నిహితులూ చేదోడు వాదోడూ అయితే రాగల కాలం సాఫీగా సాగిపోతుంది అంతమాత్రం చేత జీవితంలో యింకే ఒడుదుడుకులూ సమస్యలూ తలెత్తవని కాదు ఒంటరిగా ఉంటుండగానే ఎన్నెన్నో సమస్యలు తలెత్తుతాయే, అదే ఒక వ్యక్తి మరొక వ్యక్తితో జీవితాన్ని అనుక్షణం పంచుకోవడం ప్రారంభిస్తే ఇక సమస్యలకేం కొదువ? అందుకే తొలినుండీ అర్థం చేసుకొని సంసార సాగర మథనం ప్రారంభించమనడం దిగగానే ఉన్న హుషారు పోను పోను ఉండదు కనుక తొలి సంవత్సరంలోనే గట్టి పాఠాలన్నీ ఒంట పట్టించుకుంటే—యిక మిగిలిన యిరాత—ఏం భయపెట్టదు

వైవాహిక జీవితంలోకి అడుగెట్టడానికి ముందే అమ్మాయికి, వంటా వార్పులో కనీసపు నేర్పు ఉండాలి కాలేజీ నుంచో, లేకుంటే తిన్నగా ఏ లేబరేటరీ నుంచో వంటింటిలోకి అడుగు పెడితే—మా ఉషలాగా 'పాలేదో తెల్లగా పైకి వస్తున్నాయి' అని అబ్బురపడాలి!

జీవితంలో ఒకరు చెప్తే వినేవీ, నేర్చుకోకల్గినవీ యిలాంటి ఫిజికల్ సైడు విషయాలే మనసుకి సంబంధించిన ఎన్నో సమస్యలు ఆడది జీవితంలో అనుక్షణం అర్థం చేసుకుందుకు ప్రయత్నిస్తూ గడపక తప్పదు ఇవన్నీ తెగని సమస్యలు మనతోపాటు అవి ఉంటూనే ఉంటాయి

జీవితం కవికుమారులు చెప్పినట్టు—మావిడిచెట్టూ మాధవీలతా పెనవేసుకపోవడం కాదు అవి ఉట్టిఊహాగానాలు గట్టుమీద కూర్చుని ఈత నేర్చుకుంటే ఎన్నాళ్లకీ రాదు నీట్లో దిగాలి అలాగే సాంసారికజీవితంకూడా దిగేదాకా అల్లిన ఊహాగానాలు చెరిగిపోవచ్చు కొత్తరంగులు సంతరించుకోనూవచ్చు, తీరా దిగాక ఓటమి ఒప్పుకోవడం పౌరుషం తక్కువ కదా—అంచేత సాధించడమే మెరుగు!

సీరియల్

మేఘమాల

పి.ఎస్.నారాయణ

జరిగిన కథ

త్యాగరాజుకు పాటలు రావు వినడంలోనూ అంత ఆసక్తి లేదు నారాయణ అతన్ని ఒక కచేరీకి తీసుకు వెళ్లాడు నారాయణ సంగీతాన్ని ఆస్వాదిస్తుంటే త్యాగరాజుకి విసుగా వుంది చంపతితో కూడా బయటికి వెళ్లిపోయాడు రాణి సుందరమూర్తితో లేచి పోయిందని చంపతి చెప్పినప్పుడు త్యాగరాజు నిర్ఘాంతపోయాడు అతను హైదరాబాదు బయల్దేరాడు దారిలో ప్రకాశం చచ్చిపోయాడు ప్రకాశం అపరిచితుడే అయినప్పటికీ చావుకబురు అతని చెల్లెలు శకుంతలకి అందజేయాల్సి వచ్చింది అదే కబురు అతన్ని ఆ యింట్లో కట్టి పడేసింది ఉద్యోగం వేట ఆరంభించాడు ఉద్యోగం దొరికింది అతను జయరాం కారులో వెళ్తుండగా తలవని తలంపుగా రాణి కనిపించింది వెంటనే కారు దిగిపోయాడు

4

త్యాగరాజు — ఎటు నడుస్తున్నాడో కూడా ఆలోచించకుండా, పరిసరాలు గమనించకుండా ముందుకు నడుస్తున్నాడు మనిషి కాళ్ల ఆధీనంలోకి దిగజారిపోయాడు— అతడి గమనం అతడికే తెలియటం లేదు!

మత్తులో మునిగిపోయిన మనిషిలా— పరిసరాలే గుర్తులేనట్లు—త్యాగరాజు మత్తుగా భయంగా ముందుకు నడుస్తున్నాడు.

చంపల తాకుతూ దూర్చుకుపోతున్న చల్లనిగాలికి త్యాగరాజు ఉలిక్కిపడ్డాడు

—మరుక్షణంలోనే నల్లని ఆకాశం చిల్లులు పడ్డట్లుగావున్న నక్షత్రాలు, ఎక్కడో లీలగ మ్రోగుతున్న గజ్జల మ్రోతలా హుస్సేన్‌సాగర్ అలల కదలిక, రోడ్లకు తెల్లటిరంగు పులుముతున్న మెర్క్యురీ లైట్లు—పరిసరాలను అతడికి గుర్తు చేసినయి

ఆ టాంక్ బండ్‌మీద—పేవ్‌మెంటు మీదగా కొంత దూరం నడిచి, ఖాళీగా వున్న వో కొయ్య బెంచీమీద కూర్చొని — మెరికలు తిరిగిపోతున్న ఎర్రని నియాన్ లైట్లను నీళ్ల అలల్లో చూస్తూ ఉండిపోయాడు త్యాగరాజు

రాణికి జయరాంకు ఉన్న సంబంధమేమిటి?

సుందరమూర్తి ఏమయ్యాడు?

ఆ— ప్రశ్నలు త్యాగరాజును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నయి!

ఎంతగ మర్చిపోదామనుకున్నా, గుండెను ఎంతగా నిబ్బరపరుచుకుందామనుకున్నా— అంతకు క్రితం జయరాం కారులో, ముసుగు కప్పుకొని ఏడుస్తూ కనబడిన రాణిని మర్చిపోలేక పోతున్నాడు!

అంతకుముందు అటుగా రెండుసార్లు తిరిగిన బీటు కానిస్టేబుల్—పన్నెండు గంటలయినా కదలని త్యాగరాజునుచూచి అతడేమయినా అఘాయిత్యానికి తలపడతాడేమోననే అనుమానం కలగగా అతడికి దగ్గరగావచ్చి భుజం తట్టాడు

త్యాగరాజు ఉలిక్కిపడి లేచి నిల్చున్నాడు

క్యాసాబ్ క్యోంబైఠాయిథర్'

త్యాగరాజుకు అర్థం కాలేదు

—కాని ఏదో తెలుసుకున్నవాడిలా వడివడంగా రోడ్డుదాటి కోటీ వైపుకు వెళుతూ అప్పుడే ఆగిన డబుల్ డెక్కర్ బస్సులో ఎక్కి కూర్చొని — ఒక్కసారి తనను తట్టిలేపిన పోలీసు జవాన్ని, తన చేతి గడియారాన్ని చూచుకొని ఉలిక్కిపడ్డాడు

అయింది పన్నెండు గంటలు!

ఇప్పుడు శకుంతలను లేపాలి!

శకుంతల గుర్తుకొచ్చేటప్పటికల్లా — అతడు యింటినుండి బయల్దేరేటప్పుడు జరిగిన సంఘటనా — ఆ పైన అప్పటి శకుంతల మొఖమూ గుర్తుకువచ్చినయి— అతడు మరింతగా నీరసపడిపోయాడు!

కోటీలో ఎక్కుతున్న జనాన్ని తోసుకుంటూ బస్సు దిగాడు

అప్పుడు మళ్లా ఇంటికివెళ్లే బస్సు కోసరం నిరీక్షించలేకపోయాడు

పోతున్న రిక్షాను ఆపి ఎక్కి కూర్చున్నాడు

వెలుగుతున్న లైటును చూస్తూ — వింత వింత ఆలోచనలతో—వెళ్లి తలుపు తట్టాడు

ఇంకా శకుంతల మెళుకువలోనే వున్నదా?

అతడి ఊహ నూరుపాళ్లా నిజమయింది!

శకుంతల తలుపు తీసింది

పక్కకు ఒత్తిగిల్లుతూ, 'పిక్చర్‌కు వెళ్లారా?' చాలా సౌమ్యంగా అడిగింది

'లేదు!' తలెత్తకుండానె జవాబిచ్చాడు

'నామీద కోపంతో రోడ్లన్నీ తిరిగారన్నమాట!' నవ్వింది చిన్నగా,

'దేనికి?'

'మరేం చేయాలో తోచక!'

తడబడ్డాడు త్యాగరాజు

'మీమీద నాకు కోపం దేనికి?' అన్నాడు

మొఖం చిట్లించి ఆమె ముఖంలోకి చూస్తూ

'నేను అన్ని అన్నా మీకు కోపం రాలేదా? అరె! నిజం! అయితే మీలో మనుష్యుల కుండవలసిన లక్షణాల్లో కొన్ని లేవన్నమాట!' ఫక్కున నవ్వింది—గీరగా నవ్వుతున్నట్లుగా అనిపించింది

'శకుంతలా!' త్యాగరాజు కంఠం ఉరిమింది

త్యాగరాజు అడుగు ముందుకు పడలేదు

'ఇప్పుడెందుకు లేనిపోని మాటలన్నీ ముందు భోజనం చేయండి—పదండి!' ఆమె ముందు నడుస్తూ త్యాగరాజును ఉద్దేశించి అన్నది

'నాకు ఆకలి కావటం లేదు!' కోపం గొంతువరకూ నిండిపోగా, ఆ కంఠంలో నిష్ఠూరత బయటపడుతోంది

'ఎందుకని?' అన్నది వెనుదిరిగి కళ్ళు పైకెత్తి

'తెలియదు!' కసిగా అన్నాడు

'నాకు తెలుసు—ముందు కాళ్ళు కడుక్కోండి!' ఒక్కక్షణం గూడా ఆగకుండా వంటయింట్లోకి వెళ్ళిపోయింది

త్యాగరాజు ఆమె మాటలను తృణీకరిస్తూ అక్కడే మోడామీద కూర్చున్నాడు గుడ్డలు గూడా మార్చుకోకుండా!

ఐదునిముషాల తరువాత తడి చేతుల్ని చీర చెంగుకు తుడుచుకుంటూ వచ్చి, 'అదేమిటి ఇంకా అలాగే కూర్చున్నారు?' అన్నది

'నాకు ఆకలి కావటం లేదని చెప్పాగా?' అన్నాడు గంభీరంగా

'ఆకలే గనుక లేకుండా వున్నట్లయితే ఈపాటికి గుడ్డలు మార్చుకొని మంచమెక్కి వుండేవారు—అవునా?'

లక్షణంగా ఆమె మొఖంలోకి ఒకసారి చూచి మోడామీదనుంచి గుడ్డలు మార్చుకునేటందుకు ఉద్యుక్తుడయ్యాడు

'శకుంతలా! నెంబె నీ కెందుకింత కోపం?' చాలా బాధగా, దీనంగా ఆమె మొఖంలోకి చూస్తూ—గుండెలు చిక్కబట్టుకొని మరీ అడిగాడు

నాకు దేనికి మీమీద కోపం?—అందుకా, ప్రస్తుతం మమ్మల్ని, మా కష్టాల్ని నెత్తిన పెట్టుకు పూజిస్తున్న మనుష్యులాయే మీరు!'




'—మనుష్యుల్ని రంపాన పెట్టి కోయటం నీకు వేళ్లమీద పని!'
'నాకా?'
'లేక!'
'మీకంటే గూడానా?'
'నేను అలా చేసిన ఒక్క విషయం చెప్పు'
'ఇంతకంటే కావాలా? ఉదయం పది గంటలకు అన్నం తిన్నాను తరువాత రెండు స్వీట్సుతిని వో గుక్కెడు కాఫీ త్రాగానేమో ఆకలి నరాల్ని—మనుష్యుల్ని రంపంపెట్టి కోస్తున్న బాధను మించిన బాధతో — తినేస్తోంది నా పుట్టినరోజు పండుగనాడు ఇంతకంటే మరేం చేయాలి?'
త్యాగరాజు మొఖం నల్లబడిపోయింది తడబడ్డాడు
ఇంకొక్క క్షణంగూడా ఆలస్యం చేయకుండా ఆమెను వెతుక్కుంటున్నట్లుగా వంటయింటోకి వెళ్లాడు
అక్కడ దూరంగా గడపమీద కూర్చున్న శకుంతలని, తనకోసరం పెట్టిన కంచాన్నీ చూస్తూనే, 'మరి నీవూ పెట్టుకోలేక పోయినావా?' అన్నాడు జాలిగా
ఆమెమీదికోపం జాలిగా కారిపోయింది
'ముందు మీరు కానీయండి!' అన్నది చాలా చిన్నగా
'కాదు నీవూ కూర్చో ఇద్దరం కలిసి భోంచేద్దాం!' రాగి రంగుకో

మేఘవనాల

మెరుస్తూ జారిపోతున్న ఆమె జుట్టును చూస్తుంటే అతని గుండె మైనపు ముద్దలా అవుతోంది
అతడు పీటమీద కూర్చున్నాడు
'మిమ్మల్ని తినమన్నానా ముందు!'
'ఊహూఁ తినను నీవు తినకుండా తినను అంతేగాదు—జరిగిన ఆలశ్యానికి క్షమాపణలుగూడా కోరుకుంటున్నాను!
శకుంతల జాలిగా, బేలగా అతడి మొఖంలోకి ఒక్కక్షణమే చూసింది
మరుక్షణంలోనే లేచి నిలబడుతూ, 'మీరు భోంచేయండి నా భోజనం ఇందాకనే అయింది మీరు రారేమోనని అబద్ధమాడాను!' అన్నది తప్పుచేసిన దానిలా తలవంచుకొని
త్యాగరాజుపీటను విసురుగా వెనక్కు తోస్తూ లేచి నిలబడ్డాడు
'అన్నం తినకుండా లేస్తే నామీద ఒట్టే!' అన్నది గంభీరంగా శకుంతల
'శకుంతలా!' కోపమంతా బాధగా మారింది
ఏంచేయటానికీ దిక్కు తోచనట్లుగా అన్నాన్ని కెలుకుతూ కూర్చున్నాడు
రెండు ముద్దలుగూడా లోపలికి వెళ్ల లేదు
ఎవరిమీద కోపం — తాళ్లమధ్య కట్టి వేయబడ్డ తనమీదే రుద్దుకుంటున్నట్లుగా బాధపడ సాగాడు
'ఇందాక మీకోసరం ఎవరో వచ్చారు! ఓ అరగంట క్రితంవరకూ ఇక్కడే కూర్చున్నారు గూడా!' అన్నది వో ఐదు నిముషాల తరువాత
'నాకోసరమా?' అర్థాట్టుగా తలెత్తాడు నోట్లోవున్న నాలుగు మెతుకులు కొరబోయినయి
'ఆయనే మిమ్మల్ని ఇంకా తలుచుకుంటుండాలి గూడా!' అన్నది నవ్వి శకుంతల
'ఎవరు వచ్చింది నాకోసరం!' తేరుకొని మంటబుడుతున్న గొంతును సర్దుకుంటూ అడిగాడు
'ఎవరో —జయరాంట!'
—కంచంలో చేతులు కడుక్కొని తన గదిలోకి వచ్చేశాడు త్యాగరాజు!

* * *

తొమ్మిదయినా మంచంమీద నుంచి లేవకపోవటంతో, శకుంతల మంచం దగ్గరిగా వచ్చి అంది 'ఏమిటీ మొద్దు నిద్ర లేవండి మి రెక్కడికైనా వెళ్తే ఈరోజన ఉద్యోగంలో చేరట్టుగా వేరే!' అన్నది
ఎంతోసపటినుంచో మెళుకువలో వున్న వాడిలా ఆమెమాట వింటూనే దుప్పటి మొఖంమీదనుండి తీసి, 'నేనా ఉద్యోగంలో చేరటం లేదు!' అన్నాడు
'ఎందుకని?' నుదురు ముడివేసి అడిగింది శకుంతల
'నాకిష్టం లేదు!'
'అదే—ఎందుకని అని అడుగుతున్నాను!'
'ఒక్కొ ప్రశ్నకు ఎన్నో సమాధానాలుంటయి అన్నీ నేను చెప్పలేకపోవచ్చు!—అంతేగాదు, దానికి సమాధానం నీవు అడిగినంత తేలికగూడా గాదు!'
'పోనియ్యండి మీయిష్టం! మీయిష్టమొచ్చినట్లు చెయ్యండి మధ్యనో నాదేంబోయింది!' అన్నది అంటూనే వెనుదిరిగి వెళ్లబోతూ ఆగి, మెడవెనక్కు తిప్పి మాటగా త్యాగరాజు మొఖంలోకి చూస్తూ'—నేనువెళ్ళి ఆ ఉద్యోగంకోసరం ప్రయత్నం చేయనా?' అన్నది కళ్ళు పెద్దవిచేసి
'నాకు అలాగా యిష్టం లేదు!'



'—ఆంక్ష లేవైనా విధించాలని చూస్తున్నారా స్వామీ?' కవ్విస్తూ అడిగింది

'అలాంటి కోరిక నా కెప్పుడూ లేదు!'

'అయితే నేను వెళతాను!'

'నీ యిష్టం!'

వెళ్ళిపోయింది శకుంతల

త్యాగరాజుకు ఏంచేయాలో తోచలేదు

వీలయినంత త్వరలో అక్కణ్నుండి బయటకు వెళ్ళిపోవాలనిపించింది

—లేకపోతే ఏక్షణానన్నైనా జయరాం రావచ్చు!

ఇక తరువాత అతడి బంధాలనుండి తను తప్పుకోనూ లేకపోవచ్చు!

మంచంమీదనుంచి లేచాడు.

మొఖం కడుక్కున్నాడు

స్నానం చేశాడు

గుడ్డలేసుకొని, 'తలుపేసుకో శకుంతలా!' అన్నాడు

'ఇంతకీ నేను చెప్పింది గుర్తుందా?' అడిగింది శకుంతల వెంటవచ్చి

'ఏమిటది?' మెడ వెనక్కు తిప్పి వింతగా అడిగాడు.

'అదే నా ఉద్యోగ విషయం'

'నేను అప్పుడే చెప్పానుగదా!'

ముందుకు నడిచాడు

'మీ నిర్ణయం మారదా?' గంభీరంగా అడిగింది

'—అవసరం లేదు!' అతడు దృఢంగా అన్నాడు

ముందుకు నడిచాడు

మెట్లు దిగాడు

కార్పొరేషన్ వాళ్ళకు సంబంధం

లేనట్లుగావున్న చిన్నె ముసురుక్కా [illegible] [illegible]పోడు.

— ముందు చిన్నకారు ఆగింది

అందులోంచి జయరాం తొంగి చూస్తూ, 'త్యాగరాజుగారూ !' అన్నాడు

త్యాగరాజు ఉలిక్కిపడ్డాడు

మొఖం తెల్లగా పాలిపోయింది

దేని నుండయితే తప్పుకోవాలని ఆ తురుణ పడుతున్నాడో, దానినుండి త్యాగరాజు తప్పుకోలేక పోయాడు

అతడు — అతడు ఊహించినట్లుగానే — తమప కటకటాల్లో యిరుక్కుపోయాడు

— తను తప్పుకోలేక పోవచ్చు !

అయినా — చివరి ఆశగా — ముందుకు వచ్చి, 'మీ రెందుకు వచ్చారు ఇక్కడకి?' అన్నాడు కఠినంగా

అతడు తేలిగ్గా తీసుకుంటున్నట్లుగా, 'అయితే మీరు ఈ రోజున ఉద్యోగంలో చేరటంలేదా ?' ఏదో గుంభనగా అడిగాడు,

— పరిష్కారమైన సమాధానంనుండి కప్ప దాటు వేస్తున్నట్లుగా వున్నది అతడి కంఠం

'మీరు నిజంగా నా ఉద్యోగ విషయమే కనుక్కోవటానికి వస్తే — నా సమాధానము రెడీగానే వున్నది !' చాలా సూటిగా అన్నాడు

జయరాం తడబడ్డాడు

'త్యాగరాజుగారూ ! ముందు కారెక్కండి తరువాత మాట్లాడుకుందాం !'

— ఆ నూతన కంఠం ఎవరిదా అని ఆత్రంగా కారు వెనకసీట్లోకి చూచాడు త్యాగరాజు !

అతడు సుందరమూర్తి !

అతడిని చూడగానే త్యాగరాజుకు తెలియని తెలికదనం ఆవరించింది

తన చెల్లెల్ని జయరాం కారులో చూచినప్పుడు — ఏర్పరుచుకున్న భయంకరమైన ఊహలు — చిన్న చిన్నగా విడిపోగా — లీలగా ఓ క్షణం తృప్తిచెందాడు !

— తన చెల్లెలు తను ఊహించినంత పతనావస్థలోకి దిగజారిపోలేదు !

అనాలోచితంగా ముందుసీట్లో జయరాం ప్రక్కగా కారు ఎక్కి కూర్చున్నాడు !

* * *

రాణి గదిలో మూలగా నిలబడి చీరె చెంగును నోట్లో కుక్కుకొని ఏడుస్తున్నది

'ఈ విషయం నీకు ముందు తెలియదా? నీవు ఊహించలేదా?' అడిగాడు తీక్షణంగా త్యాగరాజు

రాణి ఏడుస్తూనే వున్నది

'ఎందుకు అనవసరంగా ఏడుస్తావ్? ఇది నీ వెన్నుకున్న జీవితం దాని వలన కలిగే కష్టనష్టాలకు నీవు బాధపడటం గాని, ఏడ్వటంగాని చేయాల్సిన అవసరం లేదు ఇవన్నీగూడా నీవానాడు నీ అన్నయ్యను మర్చి పోదామనుకున్న రోజునే ఆలోచించ వల్సింది!'

'అన్నయ్యా!'

'ఇక నివ్వు నన్నలా పిలవ్వద్దు నాకు చెల్లెలెవ్వరూ లేరు!' కఠినంగా అని బయటకు వచ్చేశాడు

ఆలా వస్తున్న సమయంలో హృదయ విదారకంగా విలపిస్తున్న ఆ స్త్రీకంఠం అతడి గుండెల్లో కొన్ని దినాలనుండి పేరుకుపోయి గడ్డకట్టుకుపోయిన కోపాన్ని వీసమెత్తుగూడా కరిగించలేక పోయింది

— అతడు ఆ తరువాత ఒక్కక్షణం గూడా ఆ పరిసరాల్లో ఉండటానికి ప్రయత్నించ లేదు

వడివడిగా బయటకు వచ్చేశాడు

సుందరమూర్తి దారికడ్డంగా నిలబడి 'అప్పుడే వెళ్లిపోతున్నారా మీరు' చాలా నెమ్మదిగా అడిగాడు

'అంతే గాదు — ఇంకెన్నడూ ఈగడపలో కాలు పెట్టను గూడా!'

మరుక్షణంలోనే అతడు విసురుగా రోడ్డుమీదకు వచ్చేశాడు

* * *

పది గంటలయింది

త్యాగరాజు మనస్సంతా రాణిని చూడగానే మరింతగా కలుషితమయింది

తన యింటినుంచి మరో వ్యక్తితో అతి హీనంగా లేచిపోయిన చెల్లెలు వున్నదనుకునే దానికంటే — అసలు లేదనుకుంటేనే — తనకు తృప్తి అనుకున్నాడు!

'ఛీ! ఛీ! ఏలాంటి నైచ్యమైన పని చేస్తుంది — చదువుకొని !'

రాత్రిగూడా అర్ధాకలితో లేచిన త్యాగరాజును కోపమూ, అసహ్యముతో బాటు ఆకలిగూడా తినివేయ సాగింది

ఎదురుగ్గా కళ బడ్డ హోటల్లోకి వెళ్లి వేడివేడి ఇడ్లీ తెప్పించుకు తిని, ఓ కప్పు కాఫీత్రాగి బయటపడ్డాడు

అప్పటికే ఎండ రాత్రి తెల్లవార్లూ గాలి కప్పుకున్న చల్లదనాన్ని మింగేసి కోరచూపులతో మనుష్యులను కొరికేస్తున్నది

ఆ క్షణంలో ఆ వాతావరణం అతణ్ని మరింత కుపితుణ్ణి చేస్తోంది

ఎటూ పోవటానికి తోచటం లేదు

అర్ధంగాని ఆవేదన — చికాకు !

గమ్యం లేకుండా తిరిగితే — ? ఎంతదూరమని తిరగ్గలడు ? ఎక్కడికని వెళ్లగలడు ?

— ఎవరు తనని అర్థం చేసుకుంటారు ? — ఓదారుస్తారు ?

కళ్లముందు రాజేశ్వరి నిలుచున్నది !

తడబడ్డాడు

ఈ రెండుమూడు రోజుల్లో అతడు రాజేశ్వరి దగ్గరలేని లోపాన్ని బాగా ఫీలయ్యాడు

రాజేశ్వరే ఎదురుగ్గా కూర్చొని వుంటే — తనని, తన మనస్సుని ఇలా అస్తవ్యస్తంగా తెరగనిచ్చేనా ?

ఊహూం.

రాజేశ్వరికి ఇవాళ ఎలాగైనా ఉత్తరం వ్రాయాలి !

ఏమని ?

ఉత్తరం రాయాలి రాయాలి — పదే పదే అనుకున్నాడు

నిక్కడిపల్లి రోడ్డుమీద లేనిదుమ్మును లేపాలన్నట్లుగా జనం చిందులు తొక్కుతున్నారు ఆఫీసులకు వెళ్లవల్సినవాళ్లు ఆర్టీసీ బస్సులమీద కోపాన్ని కక్కలేక మింగుతూ, కృంగిపోయి నడుస్తున్నారు తమ హక్కులను భుక్తం చేసుకొని రీవిగా నడుస్తున్న ఆడవాళ్లనీ — వాళ్ల చేతుల్లోని టిఫెన్‌బాక్సులనీ కోరగా చూస్తున్న నిరుద్యోగులు — భారతదేశం, అందులోని పవిత్ర నారీమణులు ఎంత పతనావస్థలో దిగజారి పోతున్నారు, భగవాన్! — అని విలపిస్తున్నట్లుగా, కళ్లుగా, నీరసంగా నడుస్తున్నారు

'ఇదీ ప్రపంచం' అని చెప్పేందుకు

ఉదాహరణ అన్నట్టుగా— హైదరాబాద్ రోడ్లకు అలవాటుపడ్డ వో గళ్ళలుంగీ కట్టి, పాన్ బిగించిన రిక్షావాలా— చిరిగిపోయి పేలికలు వేలాడుతున్న గుడ్డలతో, నల్లని శరీరానికి ఆచ్ఛాదన అన్నట్టుగా దుమ్మునీ, ధూళినీ మడ్డిగా మార్చుకొని ఒంటికి పులుముకున్న పుల్లలాంటి వో బక్కపిల్లవాడి నడుము వేలకానుకునేలా వంచి — మీదుగా రిక్షాను లాగేశాడు!

జనం మూగారు

కొందరు 'పాపం' అని గూడా అన్నారు.

కొందరు లోలోనే అనుకున్నారు— 'పాపం' అని...

కొందరికి అటు చూడ్డానికే తీరిక లేదు.

జనం విడిపోయారు

కొద్ది క్షణాల్లోనే గుంపు చెల్లా చెదరపోయింది.

—రిక్షావాడు 'కోటీ'కి జేరింతరువాత వో లావుపాటి బుర్రమీసాల పోలీసు జవాను పొట్టమీద బెల్టు సవరించు కుంటూ—కుంటుతూ రోడ్డు దాటుతున్న ఆ నిర్భాగ్యుడి దగ్గరకు వచ్చి— జనాన్ని తనచుట్టూ జేర్చుకున్నందుకు కసిరి కొట్టాడు!

జాలిగా ఆ దృశ్యంవంక, కుంటుతూ పొట్టపట్టుకు దేకుతున్న ఆ పిల్లవాడి వంకా చూస్తున్న త్యాగరాజు 'ఏదో చెప్పబోయాడు

'మీ రెళ్ళిపోండి సాబ్!' విసురుగా అన్నాడు అతడు.

త్యాగరాజు కుతకుతలాడుతున్న శరీరంతో ఇవతలకు వచ్చేశాడు

తనేం చేయుగలడు'

నీరసంగా రోడ్లవెంట కాళ్ళీడ్చు కుంటూ ఇంటిముందు కొచ్చేశాడు

—కళ్ళుమూసుకొని, సర్వం మరిచి నిద్రపోవాలి!

మురికి కాలువమీదగా వేసిన నాపరాలి మీదగా మెట్లెక్కాడు.

తలుపు తోద్దామని చేయి తలుపు మీద వేయ బోయాడు.

లోపలినుండి ఓ అపరిచిత స్త్రీ కంఠం వినబడింది:

'అదిగాదే శకుంతలా! మీ మొగ మహారాజు మీకోటలో పాగా వేసినట్టున్నాడు .. ఇంకా ఎన్నాళ్ళుంటాడేం వే?'

ఆ ప్రశ్నకు రాబోయే సమాధానంమీద ఆశక్తి త్యాగరాజును తలుపుకు నెట్టనీయ లేదు.

శకుంతల నవ్వింది.

'హు అందం చెరగనంత వరకూ!'

'అదేవిటి?'

'మరి!—ఎందుకున్నాడంటావ్ ఆయన గారు మాయింట్లో ... మామీద ప్రేమ తోనూ గాదు, జాలితోనూ గాదు—నన్నూ, నా అందాన్ని చూచి! తెలుసా ... ఇక పోదు గూడా!...ఎప్పుడో నేను లేనప్పుడు మా అమ్మకు ఇంత మందేసి ..ఆమె ద్వారానే ఈ అందాన్ని తనస్వంతం చేసుకుంటాడు గూడా!' హృదయ పూర్వకంగా కాక పోయినా—తెలియని తేలికదనాన్ని గుండెల నిండా నింపుకొని—అనాలోచితంగా అనేసింది.

శకుంతల నవ్వింది ఫక్కున మళ్ళీ.

'మగవాడి నైజం తల్లీ అది!'

త్యాగరాజు నరాలు ఫట్‌మన్నాయి

'శకుంతలా!'

—భయంకరమైన ప్రోతతో తలుపులు తెరుచుకున్నాయి.

శకుంతల ఆ ప్రోతకు భయంతో బిగుసుకు పోయింది—త్యాగరాజునీ, త్యాగరాజు నిక్కబొడుచుకున్న జుట్టునీ, ముందుకు పొడుచుకువచ్చి అగ్ని గోళాల్లా మండుతున్న త్యాగరాజు కళ్ళనీ, వణికి పోతూ నిప్పులశగలో తేలిపోతూన్న త్యాగరాజు శరీరాన్ని చూసి—భయంతో బిగుసుకుపోయింది!

శకుంతల పెదాలు అల్లల్లాడినయి. వళ్ళంతా చెమటలు పట్టసాగింది.

'మీరు ..మీరు!' నోరు పెగలకుండా పిడచగట్టుకు పోయింది.

త్యాగరాజు మరోమాట మాట్లాడ లేదు.

పెన్ను పెన్సు అంగుళం లోలికి వేసి వంకెనున్న మాసిన రెండు ప్యాంట్లు, చొక్కాలు, లుంగీని బెడ్డింగ్‌మీద పడవేశాడు అలమార్లో పెట్టుకున్న స్వంత పుస్తకాలు తీసుకొని పెట్టెమూత తీసి దాంట్లో పడవేశాడు దాంట్లోంచే తాళంతీసి దానికి వేశాడు

బెడ్డింగ్‌చుట్టి బెల్టులు బిగించాడు. దాన్ని తీసుకువచ్చి పెట్టెమీద పెట్టాడు

ఎటూ చూడకుండా బిగుసుకుపోయి ఓ నిముషం వాకిటతలుపు దగ్గర నిల్చొని అటే వెళుతున్న ఖాళీరిక్షాను పిలిచాడు.


దాంట్లో రిక్షావాడు పెట్టె బెడ్డింగ్ పెట్టగా, ఒక్కసారి కనురెప్పవాల్చి, శిలా విగ్రహంలా నిలబడివున్న శకుంతల మొహంలోకి తీక్షణంగాచూసి బయటకు వచ్చేశాడు

కాలువమీద వేసిన నాపరాయి పెద్ద ప్రోత అయ్యేట్టు వదిలేలా దూకాడు

విసురుగా రిక్షా ఎక్కి కూర్చొని.

'ఏదైనా హోటల్‌కి పోనియ్!' అన్నాడు.

(ఇంకా ఉంది)



తెరా వాణి

భారతి



ఎం. ఎస్. కర్నాటి రెడ్డి, తలమంచి.

సినిమాతారల అందరికన్నా మీరు చాలా పొడుగని నేను, కాదని మా ఫ్రెండు వాదించుకుంటున్నాము. మీ ఎత్తు తెల్ప కోరాను.

అందరికన్నా పొడుగని నేనెలా చెప్పగలను కృష్ణకుమారి, సరోజా దేవి, నేను ఒకే ఎత్తువాళ్ళం అను కుంటాను నా ఎత్తు 5' 4."

మీ మొదటి తెలుగు చిత్రమేది? ఇప్పుడు నటిస్తున్న హిందీ చిత్రం పేరు తెలుపగోరుతాను?

"ప్రచండ భైరవి"; ప్రస్తుతం విజయా ఇంటర్నేషనల్ వారి చిత్రం; మనోజ్ కుమార్ నిర్మిస్తున్న చిత్రం; మహామూద్ నిర్మిస్తున్న చిత్రం.

బి. ఫిలిప్, రామారావు, విజయవాడ.

మీరు ఇద్దరు పద్మశ్రీలు (ఎ. ఎన్. ఆర్, ఎన్.టి.ఆర్.)తో యాక్షన్ చేయు నప్పుడు, మీ అనుభూతి ఎలావుంది? మరి మీ మొదటిపేరు ఏమన్నా వున్నదా, సినిమాలో చేరకమునుపు వున్న పేరు ఏమిటి?

ఇద్దరు మహానటుల ప్రక్కన నటించడమే ఒక తృప్తి. నా మును పటి పేరు, యిప్పటి పేరు భారతియే.

విసుపుకేటి వరలక్ష్మి, ఉండ్రాజవరం.

ప్రేమ విషయం చాలా గందరగోళం సుమా! మీరెప్పుడయినా అందులో చిక్కుకున్నారా?

అలాగా, నాకు తెలియదే నేను అంత సులభంగా చిక్కుకునేదాన్ని కాను సుమా.

జె. రాజ్యలక్ష్మి, పేరవరం.

మీకు మెడక్రింద వున్న పుట్టుమచ్చ నిజమైనదా లేక పెట్టుకున్నారా?



'బలిపాప'లో బేబీరాణి, ఎస్వీరంగారావు.

భగవంతుడు యిచ్చినదే.

కె. నాగేశ్వరరావు, కర్నూలు.

బహుభాషా చిత్రాలలో నటించారు కదా, తెలుగుచిత్ర పరిశ్రమ గురించి మీ అభిప్రాయం ఏమిటి?

నాకు అధిక ప్రోత్సాహాన్ని యిస్తున్న తెలుగు పరిశ్రమకు నేను ఎప్పుడూ ఋణపడి వుంటాను.

మీ జీవితంలో మరపురాని సంఘటనా ఏమయినా వుందా. వుంటే అదేమిటి?

ఒక్కటే వుంది. నేను సినిమా స్టారును కావడమే.

పి. కృష్ణమూర్తి, బెండమూర్లంక.

అక్కయ్యా, తల్లిప్రేమ, ప్రియురాలి ప్రేమ—ఈ రెండూ ప్రేమలేకదా. వీటికిగల భేదమేమి?

ఒకటి అమృత తుల్యమయినది; మరొకటి చెరకు రసంలాంటిది

స్వర్ణ సుబ్బరాయుడు, తిరుపతి.

'పూరబ్ ఔర్ పశ్చిమ్' చిత్రంలో మీరు నటించేపాత్ర ఎటువంటిది?

హీరోను నేను ప్రేమిస్తాను. అతన్ని మనసారా ఆరాధిస్తాను. కానీ హీరోకు నా ప్రేమగాథ తెలియదు, నా పాత్ర ఎలా ముగుస్తుందో మీరే వూహించుకోండి.

మీ అభిమాన హాలీవుడ్ నటి మరియు నటు డెవరు?

ఇంగ్రిడ్ బర్గమన్, సోఫియా లారెన్; మార్లన్ బ్రాండో, గ్రెగరీ పెక్.

ఇ. చంద్రశేఖరరావు, గుంతకల్లు.

మీరు లావుగాకుండా పొడవవుతున్నారు. ఎందుకని?

ఇప్పుడు లావు కూడా అవుతున్నాను. పొడవు అలాగే వుంది.

టి. పద్మావతి, ఖర్గపూరు.

భోపాలకమిటీ ముద్దు చిత్రాల్లో ప్రవేశ పెట్టవచ్చని అనుమతి యిచ్చారుగదా. అటువంటి ముద్దులు చిత్రాల్లో వస్తే, మీరు నటిస్తారా?

అందరూ 'ఓ' అంటే, నేనూ అంటా; 'నో' అంటే నేను అంతే.

అక్కినేని రజతోత్సవం



చలనచిత్ర పరిశ్రమ చరిత్రకేకాదు; రిపబ్లిక్ దినోత్సవానికి కొత్తకాంతులు ప్రసరింపచేసిన ఉత్సవం—ఆనాడు ఆబట్స్‌బరీలో జరిగిన అక్కినేని చలనచిత్ర జీవిత రజితోత్సవం. నిర్మాతల సహకారంతో మద్రాసు ఫిలిం జర్నలిస్టుల సమాఖ్య పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావును ఎంతో వైభవోపేతంగా సత్కరించి తమ ఆత్మీయతని అనురాగాన్ని ప్రదర్శించుకున్నారు.

శ్రీ సుందర్‌లాల్ నహతా అధ్యక్షత వహించిన ఈ సన్మానానికి ఆంధ్రప్రదేశ్ సమాచార మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు ప్రారంభోత్సవం చేశారు. సంగీత దర్శకులు తాతినేని చలపతిరావు స్వాగత వచనాలు పలికారు. పలువురు ప్రముఖులు పంపించిన శుభాకాంక్షల్ని కాగడా శర్మ చదివారు. ఫిలిం జర్నలిస్టులు తెలుగు, ఇంగ్లీషు, తమిళంలో స్వాగత పత్రాలు సమర్పించారు.

'పద్మశ్రీ నాగేశ్వరరావు నటుడు, నిర్మాతగానే కాకుండా కవి, రచయిత, పారిశ్రామికవేత్తగా ప్రజారంజకుడవడం సామాన్యవిషయం కాద'ని అతని బహుముఖమైన సేవల్ని సుందరలాల్ నహతా కొనియాడారు. శ్రీ వాసుదేవరావు నాగేశ్వరరావు గుణగణాల్ని ప్రశంసిస్తూ తమ గాఢాభిమానాన్ని వ్యక్తం చేశారు. శివాజీ గణేశన్, ఎ. యల్. శ్రీనివాసన్, యమ్. జి. రామచంద్రన్, జగ్గయ్య, మిక్కిలినేని, సావిత్రి, జమున, జయలలిత మొదలైనవారు నాగేశ్వరరావు ఆదర్శయుతమైన జీవితాన్ని, ప్రతిభని ప్రస్తుతించారు. సావిత్రి, యమ్. జి. ఆర్. పట్టుశాలువలు కప్పి సత్కరించారు. వందలకొలది అభిమానులు శుభాకాంక్షల నందజేస్తూ నాగేశ్వరరావును (మొత్తం ఒక లారీకి సరిపడినన్ని) పూలమాలలతో ముంచెత్తారు. సన్మాన వేదికలో పాల్గొనటానికి పొరుగూళ్ళనుంచి కూడా అభిమానులు రావడం ఒక విశేషం!

ఘన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ శ్రీ నాగేశ్వరరావు పత్రికా రచయితలకీ—తమకిగల అన్యోన్యతకి ఈ సన్మానమే ఒక నిదర్శనమని— పత్రికా రచయితల అఖండ గౌరవాన్ని పొందిన వారిలో తానే ప్రథముడనని సగర్వంగా చెప్పుకున్నారు. తన నటజీవితానికి మెరుగులుదిద్దే దుక్కిపాటి మధుసూదనరావు ఆదిగాగల నిర్మాతలకు అభినందనా లర్పించారు. అనుభవాలను, జీవితం నేర్పిన పాఠాలను క్రోడీకరిస్తూ భావితారలకు మార్గాన్ని చూపించారు.

ఈ శుభసమయాన్ని పురస్కరించుకుని శ్రీ నాగేశ్వరరావు ఉస్మానియా యూనివర్శిటీకి 25 వేల రూపాయలను ఇస్తున్నట్టు వెల్లడిచేశారు. ఆయన పేరున వెంగుళూరు, వెంకటేశ్వర యూనివర్సిటీలకు చెరో ఇరవై అయిదువేలు ఇస్తున్నట్టు రజితోత్సవ కమిటీ తరఫున తమ్మారెడ్డి కృష్ణమూర్తి ప్రకటించారు. తమ రచనలపై వచ్చే రాయల్టీని రచయితలని ప్రోత్సహించడానికి వినియోగించదల్చుకున్నట్టు కూడా శ్రీ నాగేశ్వరరావు ప్రకటించడం ఎంతయినా హర్షదాయకం.

సభానంతరం నాగేశ్వరరావుగారి కుమార్తె కుమారి సుశీల వీణాకచేరి చేసి ప్రేక్షకుల్ని అలరించింది.

— సికరాజు ●

సినిమా

శారద అందాన్ని వర్ణిస్తూ మహదానందాన్ని పొందిన శోభన్‌బాబు

శోభన్‌బాబు కుర్చీలో కూర్చుని, వీధి వంక చూస్తూ కూనిరాగాలు తీస్తూ వుంటాడు. శారద మెల్లగా వచ్చి, చాటుగా నిలచి, శోభన్‌కేసి చూస్తూ వుండిపోయింది. ఆమె రాకను శోభన్ పసిగట్టాడు. 'ఏమిటిలా దయచేసారు' అని అడుగుతాడు. 'మీరు బాగా పాడుతున్నారే. ఏదీ ఒకపాట పాడండి' అని శారద కోరుతుంది. సరే, విను అంటూ శోభన్ యిలా పాడడం ప్రారంభించాడు.


'చిన్నారి నీ చిరునవ్వు
విరిసిన మల్లెపువ్వు
పొన్నారి నీ అందం
పూచిన పూదండం'

అంటూ శారదయొక్క అందాన్ని వర్ణిస్తూ, మహదానందం పొందుతూ వుంటాడు శోభన్.

'కట్' అన్నారు దర్శకుడు సుబ్రహ్మణ్యం. ఈ సన్నివేశం ఉషశ్రీ



"జగత్ జెట్టీలు"లో విజయలలిత.



"మూగప్రేమ"లో శోభన బాబు, వాణిశ్రీ.

సినిమా

పిక్చర్స్ 'పసిడి మనసులు' చిత్రంలో కనిపిస్తుంది. ఉషశ్రీ అనే నూతన కవి వ్రాసిన ఈ పాటను అశ్వత్థామ సంగీత సారథ్యంలో ఘంటసాల పాడారు.

'పసిడి మనసులు' చిత్రానికి ఆరుద్ర మాటలను, అశ్వత్థామ సంగీతాన్ని, నారన్న ఆర్టును, కన్నప్ప కెమెరాను, అంకిరెడ్డి కూర్పును నిర్వహిస్తున్నారు. శ్రీ పి. చిన్నపరెడ్డి నిర్మిస్తున్న ఈ సాంఘిక చిత్రంలోని ప్రధాన పాత్రలను శోభన్, శారద, గుమ్మడి, రాజబాబు, ఏడిద నాగేశ్వరరావు, చంద్రమోహన్, విజయలలిత, పుష్పకుమారి, మాలతి, మీనాకుమారి, పద్మాంజలి, పెరుమాళ్ళు, రామ్మోహన్‌లు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి 'దొరికితే దొంగలు' అని పేరు పెట్టారు. సుబ్రహ్మణ్యం నిర్దేశకుడు.

* * *

ఉషశ్రీ నిర్మాత చిన్నపరెడ్డి, 'భక్త పోతన' అధినేత విశ్వేశ్వరరావులు కలసి



"అలీబాబా నలభై దొంగలు"లో జయలలిత, రామారావు.

భారత్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో నిర్మించనున్న సాంఘిక చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు నాయకపాత్రను ధరించగలరని తెలుస్తూంది. డి. వి. నరసరాజు రచన సాగిస్తారని తెలిసింది.

రిపబ్లిక్ దినోత్సవంనాడు ప్రారంభం అయిన అగ్నిపరీక్ష

హీరో కృష్ణ నిర్మాత అయ్యాడని మీకు తెలుసు. షూటింగు జనవరి 26న ప్రారంభమవుతుందని నేను యిదివరకు తెలిపినట్లు జనవరి 26 న ఊటీలో 'అగ్నిపరీక్ష' షూటింగు మొదలయింది. ఊటీలో 26, 27 తేదుల్లో ఒక యుగళగీతం చిత్రీకరించబడింది. ఈ పాటను కలర్‌లో తీసారు.

'నాలోన నిన్ను చూసుకో
నీలోన నన్ను నిలుపుకో'

అంటూ విజయనిర్మల, కృష్ణలు ఆడి పాడిన ప్రేమ పాటను ఊటీలోని సుందర ప్రదేశాల్లో కెమెరామెన్ వి. ఎస్. ఆర్. స్వామి సహకారంతో దర్శకుడు వరప్రసాదరావు ఎఫెక్టివ్‌గా చిత్రీకరించారు. ఆరుద్ర వ్రాసిన ఈ పాటను ఆదినారాయణరావు అధ్వర్యంలో సుశీల ఘంటసాలలు పాడారు.

'అగ్నిపరీక్ష'కు మాటలను, దర్శకత్వాన్ని వరప్రసాదరావు చేపట్టారు. ముఖ్యపాత్రలను కృష్ణ, విజయనిర్మల, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, రాజబాబు, ముక్కామల, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, రావికొండలరావు, జ్యోతిలక్ష్మి, ఛాయాదేవి ధరిస్తున్నారు. శ్రీ ఫిలింస్ విడుదల చెయ్యనున్న ఈ చిత్రానికి ఆదినారాయణరావు మ్యూజిక్కును, స్వామి కెమెరాను, తోట ఆర్టును, గోపాలం ఎడిటింగును, [illegible] ల్యాబ్సును సమకూరుస్తున్నారు. ఈ చిత్రంలో వినిపించనున్న పాటలను దాశరథి, ఆరుద్ర, కొసరాజు శ్రీశ్రీ, దేవులపల్లి కృష్ణశాస్త్రిగార్లు వ్రాసారు. ఈ చిత్రానికి సంబంధించిన కార్యకలాపాలని మోహన్‌కుమార్ నిర్వహిస్తున్నారు.

* * *

నటుడు కృష్ణ హీరోగా నటించిన పదమూడు చిత్రాలు ఏప్రిల్‌లోగా విడుద

లవుతాయని తెలుస్తోంది. ఇవిగాక 'విశ్వశాంతి, కన్నయ్య, భావనారాయణ, రాజలక్ష్మి, ఛాయాచిత్ర, సుబ్బరాజా, మాతా, ప్రగతి ఆర్ట్సు సంస్థలు నిర్మించ మన్న చిత్రాల్లో నటించడానికి అంగీ కరించినట్టు' కృష్ణ వెల్లడించారు.

కుర్తాలం జలపాతంలో జలకాలకి అలవాటుపడ్డ కె. ఆర్. విజయ

నటీవానంతి సర్వజనరంజకంగా నిర్మి స్తున్న 'భలేపాప' అవుట్‌డోర్ షూటింగు కుర్తాలం జలపాతంవద్ద జరిగింది.

కె. ఆర్. విజయకి ప్రతిరోజూ కుర్టాలం జలపాతంలో జలకాలాడడం అల వాటు. ఆమె అక్కడ ప్రతిదినం ఎలా వెళ్తోంది? అనే సందేహం మీకు రావచ్చు. ఆమె జలపాతం ఒడ్డునవున్న గ్రామం లోనే నివసిస్తోంది. అలవాటు ప్రకారం విజయ నీళ్లలో ఆడుతూ, చల్లటి నీళ్ళ తాకిడికి ఒళ్లు జిల్లుమనగా ఒక కమ్మటిపాట పాడసాగింది

'అందాల జలపాతం
చిందించు జల్లులలో
ఆనాడు ఒంటరిగా జలకాలాడను
పులకించిపోయాను'

అంటూ గట్టువంక చూసింది సిగ్గుతో తలవంచుకుంది. ఆమె లజ్జకు కారణం హరనాథ్ వోరకంటి చూపులే; తనవంకే

సినిమా

తదేకంగా చూస్తున్న ఆవ్యక్తియొక్క రూపురేఖావిలాసానికి అచ్చెరవందింది. అతణ్ని మరీ మరీ చూడాలనే తహతహ ఆమెలో యేర్పడింది. హరనాథ్ కూడా కళ్లప్పగించి ఆమెనే చూస్తున్నారు.

'...పైంటారు ఎడమీద
కొంగుం తీశాను
చాటుగా గమనించే
కళ్లనే చూశాను...'

అని పాడుతూ తన్మయత్వం పొందసాగింది. 'కట్' అన్నారు దర్శకుడు వి. రామ చంద్రరావు. ఈ దృశ్యాన్ని స్వామి కెమరా కన్నులపండుగా చిత్రీకరించింది. ఈ చిత్రానికి ఎ. వి. ఎం. సుదర్శనం సుమధుర సంగీతాన్ని సమకూరుస్తున్నారు; శ్రీఫిలింస్ విడుదలచేసే ఈ చిత్రానికి రాజేంద్రకుమార్ ఆర్ట్సును, స్వామి కెమ రాను, నిర్వహిస్తున్నారు. ఆరుద్ర రచన చేసిన ఈచిత్రంలోని ప్రధానపాత్రలను ఎస్వీ రంగారావు, పద్మనాభం, జ్యోతి లక్ష్మి బేబిరాణి, కె. వి. చలం, రావి కొండలరావు, అల్లు రామలింగయ్య, ప్రసాద్‌లు ధరిస్తున్నారు. రేలంగి ఒక ముఖ్యభూమికను నిర్వహిస్తున్నారు.

* * *

హాస్యరసపోషణలో అప్పటికి, యిప్ప



"జైజవాన్"లో చంద్రకళ.

టికి, ఎప్పటికి కొత్తదనాన్ని చూపిస్తూ అనితరసాధ్యుడని పించుకుంటున్న శ్రీ రేలంగిని భారతప్రభుత్వం పద్మశ్రీ బిరు దంతో సత్కరించింది. నటనలో వున్న తుడై, ప్రజాసేవలో వుదారుడై ఎంతో మందికి, ఎన్నోవిధాల సహాయపడిన రేలం గికి ఈ బిరుదుని ప్రదానం చేయడం సమంజసమయినదే.

* * *

కృషితో వృద్ధిలోకివచ్చిన ప్రముఖ గాయకుడు, సంగీత నిర్దేశకుడు శ్రీఘంట సాలకు 'పద్మశ్రీ' బిరుదురావడం ముదా వహం. ఘంటసాలగారి సినిమా పాటలన్నీ ఒకఎత్తు, 'పుష్పవిలాపం' ఆలాపన మరొకఎత్తు. ఈ కళాకారుడ్ని భాగ్య నగరంలో మన ఆంధ్రప్రభుత్వం సత్క రించడం మనందరికీ సంతోషదాయకం. పద్మశ్రీ బిరుదాంకితుడిగా ఘంటసాల ప్రపంచ పర్యటన చెయ్యబోతున్నారు.

నృత్యంయొక్క ప్రతిరూపమే కుమారి కమల, ఈమె నాట్యంచేస్తుంటే రాళ్ళు

సినిమా డైరీ

● జెమినీ అధినేత శ్రీ వాసన్ మరికొందరు కలసి స్థాపించిన సంస్థ తెలుగులో ఒక కలర్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వాణిశ్రీ, నాగేశ్వరరావు నటించిన సన్నివేశాలను ఎస్. ఆర్. ఫ్లట్సన్ జనవరి 24, 25, 26 తేదుల్లో చిత్రీకరించారు.

● శ్రీ పద్మాలయా వారి "అగ్నిపరీక్ష" షూటింగు జనవరి 25న ఊటీలో ప్రారంభమైంది. కృష్ణ, విజయనిర్మల పాడిన యుగళగీతాన్ని వరప్రసాదరావు చిత్రీకరించారు.

● శ్రీ ప్రొడక్షన్స్ "పెళ్ళికూతురు" షూటింగు జనవరి 1 నుండి 20 వరకు వాహినీలో జరిగింది. వి. రామచంద్రరావు దర్శకత్వంలో కృష్ణ, రాజశ్రీ, కృష్ణంరాజా, ప్రభాకరరెడ్డి మరియు 'షావుకారు' జానకి పాల్గొన్నారు.

● "పచ్చనిసంసారం" అవుట్‌డోర్ షూటింగు జనవరి 22, 23 తేదుల్లో రెడ్‌హిల్స్ దగ్గర జరిగింది. విజయలలితపై ఒక పాటను లక్ష్మీదీపక్ పిక్చరైజు చేసారు.

● గౌతం పిక్చర్స్ "ఆలీబాబా నలభై దొంగలు" అవుట్‌డోర్ గత పదిరోజులుగా మద్రాసు పరిసర ప్రాంతాల్లో జరిగింది. బి. విఠలాచార్య దర్శకత్వంలో జయలలిత, రామారావు, సత్యనారా యణ, నాగభూషణం గార్లు పాల్గొన్నారు.

3 స్విష్ బ్లేడులు

5 ఇతర బ్లేడులు అంత కాలమే పనిచేస్తాయి

ఎందువలన?

1 అంతర్జాతీయ ప్రమాణములకు సరిపోయేలా ఉండుటకు దిగుమతి చేయబడిన టంగ్‌స్టన్ కార్బైడ్ డైలో తయారుచేయబడినది.

2 ముక్కు క్రింద కోతలు పడకుండా ఉండుటకై మూలలు గుండ్రముగా చేయబడినవి.

3 ప్రతి సెట్ బ్లేడులు క్రొత్తవిగా చాలసార్లు గడ్డము చేసుకొన్నా ఉండేలా గడ్డము చేసి పరీక్షింపబడినవి.

4 కేశ రంధ్రాలలో కూడా శుభ్రం చేయుటకై మరింతగా పదును చేయబడినది.


5 తినివేయబడకుండా ఉండుటకు మరియు చాలా కాలము నిలిచే పదునుకు 1100°సి హీట్ ట్రీట్‌మెంటు చేయబడినది

6 ఎక్కువ సున్నగా ఉండుటకు ప్రత్యేకమైన ఫార్ములాతో టిఆర్-7 హై డెన్సిటి పాలిమెర్ ద్వారా ఎడిటివ్ పూయబడినది

7 దిగుమతి చేయబడిన స్టెయిన్‌లెస్ స్టీలునుండి, తయారుచేయబడినవి

8 ఉండాలన్న నాణ్యతకు మరియు సామర్థ్యతకు అన్ని దశలలోను ఎడతెగని పరీక్షలు జరపబడతాయి


9 అదనపు పదునుకు మల్టి-ఫేసెట్ అంచు



అదిగో అందుకనే మీకు

ఒక ప్యాకెట్టులో 3 స్విష్ స్టెయిన్‌లెస్ బ్లేడులనే యిస్తున్నాము.

mcm/hc/ff/III



"ఖడ్గవీర"లో జ్యోతిలక్ష్మి, కాంతారావు.

కూడా కలలూపుతాయా అనిపిస్తుంది. ఈమెకు 'పద్మభూషణ్' బిరుదువచ్చింది. అలాగే వెండితెర నాయకుడిగా శ్రీ జెమినీ గణేష్‌కు పద్మశ్రీ బిరుదునివ్వడం అభినందనీయం.

క్లబ్‌లో జ్యోతిలక్ష్మిని కలుసుకున్న కృష్ణ

సంఘంలో అవినీతి విలయతాండవం చేస్తుంది. అక్రమాలు, అన్యాయాలు పెత్తనం చెలాయిస్తున్నాయి. వీటిని అరికట్టడానికి హీరో కృష్ణ పూనుకున్నాడు, కృష్ణ ఒకరోజు ఒక కాస్మో

సినిమా

పాలిటన్ క్లబ్బుకు వస్తాడు. అక్కడికి అల్ట్రా మోడరన్ అమ్మాయి ఒకతె వచ్చింది, ఆమె చూపులు వలపులవర్షాన్ని కురిపించాయి. ఆమె ఎవరనుకుంటున్నారు? ఇంకెవరు జ్యోతిలక్ష్మి! ఆమెను కృష్ణ సమీపించాడు. ఆమె కళ్ళలోకి సూటిగా చూసాడు. 'ఆర్ యు సిక్స్—ఒన్—సిక్స్' అని ప్రశ్నించాడు. కాదు — కాలేరదు, 'ఐయామ్ సెక్స్—ఒన్—సెక్స్' అని నవ్వింది. అలాగా 'ఎంత అందంగా ఉన్నావు. నిన్ను యిలాగే చూస్తుంటే చాలు అనిపిస్తుంది' అని జ్యోతిలక్ష్మి.

'ఒక పనిమీద వచ్చాను
వచ్చినపనిచే మరచాను'

అంటూ హీరో కృష్ణను తన ప్రణయ బంధంలో యిరికించుకుంది. 'కట్' అన్నారు దర్శకుడు మల్లికార్జునరావు. ఈ రసమయదృశ్యం పద్మావతీ ఫిలింస్ మొదటి చిత్రంలో కనిపిస్తుంది. ఆరుద్ర రచన సాగిస్తున్న ఈ చిత్రానికి స్వామి ఛాయను, మహదేవన్ సంగీతాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్యపాత్రలను విజయనిర్మల, కృష్ణ, రాజబాబు, మీనాకుమారి, జ్యోతిలక్ష్మి, నిర్మల (వెన్నిరఆడై), జగ్గారావు, నెల్లూరు కాంతారావు పోషిస్తున్నారు.

'జేమ్స్‌బాండ్' బాణీ చిత్రాలను డైరెక్టు చెయ్యడంలో సిద్ధహస్తుడని పించుకోగల విధంగా పద్మావతీ ఫిలింస్ చిత్రం విడుదలయితే మీకే తెలుస్తుంది' గూఢచారి '6' లాగా ఈ చిత్రంకూడా బాక్సాఫీస్‌వద్ద పెద్ద హిట్‌కాగల అంశాలు చాలా వున్నాయి.

నాగభూషణంతో చేతులుకలిపిన రంగారావు

ఎస్వీ రంగారావు లారీ డ్రయివర్, చేసేది డ్రయివర్‌పనయినా జల్సారాయుడి జీవితాన్ని గడుపుతుంటారు, రోజుకొక కొత్త అందాన్ని ఆస్వాదించడం ఆయనకు వెన్నతోపెట్టిన విద్య. అమ్మాయిలతో కుషీగా, జీవితాన్ని భోగాలలో ముంచెత్తడం ఆయనకు ఒక హాబీ. ఆ పూర్లోనే నాగభూషణం పెద్దమనిషి రూపంలో చిన్న చిన్న పనులను చేయిస్తుంటారు. పురానాగా వుండడంవల్ల అలాంటి పనులను ఆయన చెయ్యడం దుస్సాధ్యం కదా. అందుకే రంగారావు చేత కొన్ని ముఖ్యమయిన పనులను చేయించాలనుకుంటారు. అందుకే లారీ డ్రయివర్‌ను (రంగారావును) వెతుక్కుంటూ వస్తారు. ఇద్దరూ చేతులు కలుపుకుంటారు. 'కట్' అన్నారు దర్శకుడు అయ్యర్‌మూర్తి. ఈ సన్నివేశం స్వరాజా పిక్చర్స్ 'కిలాడి సింగన్న' చిత్రంలో కనిపిస్తుంది అయ్యర్‌మూర్తికి దుర్గా



"పెళ్ళి సంబంధం"లో విజయనిర్మల.

నాగేశ్వరరావు సహాయకుడుగా పని చేస్తున్నారు. ఈ చిత్రంలో రంగారావు ద్విపాత్రాభినయం ఒక ప్రత్యేక ఆకర్షణగా వుండగలదు. ముఖ్యపాత్రలను వాణిశ్రీ, హరనాథ్, రాజబాబు, విజయలలితలు పోషిస్తున్నారు.

*   *   *

అన్నపూర్ణా పిక్చర్స్ తెలుగులో నిర్మించిన 'జైజవాన్' చిత్రాన్ని తమిళంలో నిర్మించే హక్కులను విజయ — సురేష్



"కోటీశ్వరుడు"లో జయలలిత.

కంబైన్స్ కొన్నారు. ఈ చిత్రాన్ని డి. రామానాయుడు నిర్మిస్తారు.

*   *   *

సురేష్ మూవీస్ నిర్మించనున్న సాంఘికచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వాన్ని కె. ఎస్. ప్రకాశరావు నిర్వహిస్తారు. ముఖ్యపాత్రను అక్కినేని ధరించగల ఈ చిత్రానికి కుమార్ అర్జున్, మార్కాండ్ కూర్చును, లాల్ కెమెరాను చేపట్టగలరు.

*   *



"విధివిలాసం"లో కృష్ణ, విజయలలిత.

ఎస్. ఎస్. లాల్‌ను ప్రముఖ దర్శక నిర్మాత కె. శంకర్ తను నిర్మించబోయే హిందీ చిత్రానికి కెమెరామెన్‌గా నియమించారు. ఈ చిత్రంలో షమ్మీకపూర్

సినిమా

కథానాయకుడు. ప్రకృతిదృశ్యాలను చిత్రీకరించడంలో లాల్ ప్రత్యేక ప్రతిభను



"సిథానాయికి మొల్ల"లో జ్యోతిలక్ష్మి.

ప్రదర్శించడం మనందరికీ తెలిసిన విషయమే.

స్త్రీ ఔన్నత్యాన్ని చాటే చిత్రం

వేస్ట్ ఫిలిం వ్యాపారంలో నేర్పరితనాన్ని ప్రదర్శించి, పరిశ్రమలో మంచివాడు అనిపించుకుంటున్న జి. వి. ఎస్. రాజా విజయలక్ష్మి మూవీస్‌ను స్థాపించి, ఒక చక్కటి కుటుంబ కథను తెరకెక్కించే ప్రయత్నాలను పూర్తిచేసారు. ఈ చిత్రానికి 'ఆడజన్మ' అని పేరు. అయ్యర్ మూర్తి నిర్దేశకత్వం నిర్వహించే ఈ చిత్రానికి భమిడిపాటి మాటలను, వేణు మ్యూజిక్కును, కన్నప్ప ఛాయను, ప్రకాశం కూర్పును, నాగేశ్వరరావు సహకార దర్శకత్వాన్ని నిర్వర్తించే ఈ చిత్రంలోని ప్రధానపాత్రలను జమున, హరనాథ్, నాగభూషణం, చంద్రమోహన్, గీతాంజలి, రాజబాబు, అల్లు రామలింగయ్య, మాలతి ధరిస్తున్నారు. షూటింగు ఫిబ్రవరి 23 నుండి జరుగుతుంది. పాటల రికార్డింగు ఫిబ్రవరి 4 ప్రారంభమవుతుంది. స్త్రీజాతి ఔన్నత్యాన్ని, స్త్రీ యొక్క సహనాన్ని చాటిచెప్పే చక్కటి కుటుంబ చిత్రమే 'ఆడజన్మ'

* * *

'ఆత్మీయులు'వంటి ఉన్నత కుటుంబ చిత్రాన్ని నిర్మించిన సారథి స్టూడియోస్ తమ రెండవ చిత్రానికి 'జై కిసాన్' అని పేరు పెట్టారు. శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు నిర్మించే ఈ చిత్రంలో నాగేశ్వరరావు నాయకపాత్రను ధరించగలరని తెలుస్తోంది.

* * *

ఇంతవరకు తెలుగు, తమిళ భాషల్లో మంచి నిర్మాణసంస్థగా పేరందిన అన్నపూర్ణా పిక్చర్స్ అఖిలభారత స్థాయిలో ఉత్తమసంస్థగా రూపొందే తరుణం వచ్చింది. 'పూలరంగడు' చిత్రాన్ని హిందీలో నిర్మించగలమని, ఆదుర్తి సుబ్బారావుగారు డైరెక్టు చెయ్యగలరని శ్రీ మధుసూదనరావు వెల్లడించారు.

—శ్రీనివాస్

న్యూఢిల్లీ లేఖ

(7వ పేజీ తరువాయి)

పండిత పంత్ తర్వాత శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ నెహ్రూ, శ్రీ శాస్త్రి, మేడమ్ గాంధీ—ఈ ముగ్గురూ ఉత్తరప్రదేశ్‌వారే ముగ్గురూ దేశ ప్రధానులే కేంద్ర మంత్రివర్గంలో ఉ ప్ర నుంచి వచ్చిన వారికి కొరత లేదు పండిత పంత్, శ్రీ కె డి మాలవీయా, డా కట్‌జా, శ్రీ అజిత్ ప్రసాద్ జైయిన్ వగయిరా ఇన్ని సంవత్సరాలు వారెవరూ ఉ ప్ర పరిస్థితిని మెరుగు పరచటానికి ప్రయత్నించలేదు ఈ బాధ్యత అంతా శ్రీ చంద్రభాను గుప్తాదే.

ఇక గుజరాత్ సంగతి— మేడమ్ గాంధీగారు అడ్డుపడకపోతే బొంబాయి ప్రాంతంలో ఎంతో పెట్రోలు పారుతూ ఉండేది.

అప్పటి రోజుల్లో శ్రీ అ క మెహతా పెట్రోలు శాఖ మంత్రి. ఈ విషయాలు ఎన్నోసార్లు గుర్తు చేసినా ప్రధానమంత్రి దానిని కేంద్ర మంత్రివర్గ సమావేశం ఎజెండాలో పెట్టనేలేదు

ఫరిదాబాదు కాంగ్రెసు సమావేశంలో శ్రీ మెహతాని చూసి ప్రధానమంత్రి తాము దేశాన్ని ఏ విదేశ పెట్రోలు సంస్థకీ అమ్మదలుచుకోలేదని ఉద్వేగంగా అన్నారు ఆ తర్వాత శ్రీ మెహతా పార్లమెంటులో మాట్లాడుతూ, విదేశ పెట్రోలు సంస్థల మీద ప్రధానమంత్రి అవసరమైతే చర్య తీసుకోవచ్చు కదా, ఎందుకు తీసుకోనలేదని అడిగారు. శ్రీ మెహతా ప్రసంగం శ్రీ మొరార్జీ దేశాయిని కూడా ఉద్దేశించి చెయ్యబడింది కాని ఆయన ఏమీ పట్టించుకోనలేదు.


నిజానికి రష్యన్లు తమ నివేదికలో సముద్రం లోతులో నూనె కోసం దొలిచే యంత్రసామగ్రి తమ వద్ద లేదని స్పష్టంగా చెప్పారు.

రష్యా పయిపు వారిగా నటించే వారిలో పెద్ద ఉద్యోగి శ్రీ ఘోష్ ఒకరు. ఈయన నిజానికి పాశ్చాత్య నూనె కంపెనీల మిత్రులు. భారత దేశంలో ముడిపెట్రోలు ఉత్పత్తి లేదు. ఇది జరిగేవరకూ దిగుమతి అవసరం. ఈ దిగుమతి విదేశీ సంస్థల ద్వారా చెయ్యవలసిందే.

మిఠాపూర్ ప్రాజెక్టు మంజూరు అయితే గుజరాత్ అభివృద్ధి స్వరూపమే మారిపోతుంది. ఇంకా ఆలస్యం ఎందుకు? బిర్లాలకి గోవాలో లయిసెన్సు ఇచ్చిన తర్వాత గుత్త లధికార వాదం ఎంత దాకా నిలుస్తుంది? మిఠాపూర్ గుజరాత్‌లో ఉండటం దాని దురదృష్టం.

దేశంలో ఎక్కడ చూసినా లిపి ల్ పరిస్థితిగా ఉంది 26—1—1969 నా నాగత ... కడగా ఉండేది 26—1—1970 ...





పుస్తకాలు

నల్లరేగడి

రచయిత: శ్రీ పాలగుమ్మి పద్మరాజు—పాకెట్ సైజు 176 పేజీలు వెల రు.2—00 ప్రకాశకులు యం శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, మద్రాసు, సికింద్రాబాదు.

ఎమెస్కో వారి అందమైన పాకెట్ పుస్తకాలలో ఇదొకటి. ఈ నవలలో పల్లెటూరి జనుల జీవితమూ వేర్వేరు వ్యక్తుల మనస్తత్వాలూ కళ్లకు కట్టినట్లు వివరించబడ్డాయి.

మనస్సు నల్లరేగడి వంటిది. అది కఠినంగా వుండే టప్పుడు వేసవి యెండల్లో ఎండి కరకుగా వుంటుంది మనస్సు సున్నితంగా ఉన్నప్పుడు వర్షా కాలంలోని నల్లరేగడి చాలా మెత్తగా వుండి—కాలికి అంటుకుంటే— ఒకంతటుగాని విడవదు, ఎంత కడుక్కున్నా. ఈ సత్యాన్ని నిరూపిస్తూ సుప్రసిద్ధ కథానికా రచయిత శ్రీ పద్మరాజుగారు యీ నవలను రచించారు.

పరస్పరం ఎంతో స్నేహభావంతో వున్నయిద్దరు భూస్వాములు స్వార్థపరులైన పేదీకోరుల ప్రోత్సాహం వల్ల అతి స్వల్పవిషయాల్లోనే పట్టుదలవూని, ఆవేశాలూ, కావేషాలూ పెంచుకుని, పగలు సాధించుకుంటూ చివరకు ఎట్టి పరిణామాలకు గురి అయిందీ ఇది వ్యక్తపరుస్తున్నది పల్లెటూళ్లలోని అవినీతి ప్రవర్తనా, భూస్వాముల దురభిమానమూ, కరణాల కుటిలబుద్ధీ, అమాయకుల బాధలూ, అర్థంలేని పట్టుదలలూ ఆయా వ్యక్తుల సహజ సిద్ధమైన సంభాషణలలోనే చక్కగా చిత్రించబడ్డాయి పల్లెటూరి జనుల భాషను వాడడంలో రచయిత ఎక్కువ నేర్పును చూపించారు కథ కూడా పాఠకులకు ఎక్కువ ఆసక్తిని కలిగిస్తూ రసవంతంగా సాగింది. పల్లెటూళ్లతో ఎంతోకాలం పరిచయం వున్న వారికి తప్ప యీ రీతిని రాయడం సాధ్యంకాదు. రాజు ధర్మ రాజు, మంగమ్మ, లక్ష్మి, వెంకన్న మున్నగువారి స్వభావమూ, మల్లమ్మ స్వార్థత్యాగమూ చక్కగా తీర్చిదిద్దబడ్డాయి. పల్లెటూళ్లకు వెళ్లకుండానే అక్కడి పరిస్థితులనన్నిటినీ సమగ్రంగా గ్రహించ డానికి యీ నవల ఎంతో ఉపయోగిస్తుంది ఇట్టి చక్కని నవలను ప్రకటించిన ఎమెస్కో వారిని అందరమూ అభినందించవలసి ఉన్నది.

అద్వైతసార సంగ్రహము

గ్రంధకర్త: శ్రీ బి జయరామరెడ్డి, క్రౌను 18+164 పుటలు వెల 2 రూ ప్రతులకు— శ్రీ భూమానందాశ్రమము, పిన్నపట్టపల్లె పోస్టు, కడపజిల్లా

గ్రంథరచన అనేది కష్టసాధ్యమైనదని అది అందరూ చెయ్యగలిగినదికాదు. అందులోనూ మత విషయక గ్రంథాలు వ్రాయడం మరింత కష్టం రచయిత రచించిన గ్రంథం జ్ఞానోపయోగంగా ఉండాలి వేదాంత విషయాలు తెలియజేసేది ఎంతో సుబోధంగా వుండేవేగాని, దానివల్ల ప్రయోజనం ఉండదు. అట్టి విషయాలన్నింటినీ బాగా జీర్ణింప జేసుకున్నవారే, అనుభవ పూర్వకమైన ఆ విషయాలు సులభంగా వ్రాయగలుగుతారు

ఈ గ్రంథాన్ని శ్రీ జయరామరెడ్డిగారు భూమానందా శ్రమాధిపతులైన శ్రీ రామకృష్ణానందస్వామి వారి సాన్నిధ్యంలో వేదాంత విషయాలనూ, ముఖ్యంగా అద్వైతతత్వాన్నీ గ్రహించి, బాగా అనుభవంలోనికి తెచ్చుకున్నారు తాము గ్రహించిన అద్వైతమతసారాన్ని అందరికీ అందించడానికి సులభపద్ధతిలో వ్రాశారు

ఇందులో పదిహేను ప్రకరణాలున్నవి వీటిలో క్రమంగా మానవునిపాత్ర, విషయచింతన, క్షేత్ర క్షేత్రజ్ఞ గుణత్రయ పరిశీలన, కర్మయోగము, నిష్కామకర్మ, భక్త విరక్తులు, భక్తియోగము, రాజ యోగము, ఆత్మజ్ఞానము, మిథ్యామిథ్య వివరణ, వైరాగ్యము, జ్ఞానాధికారి, ప్రణవోపాసన, తత్వమసిచర్చ, జ్ఞానపరాకాష్ఠ అనే విషయాలను గురించి సంగ్రహరూపంగా అయినా వివరాలు ఉన్నవి విషయాలను సులభంగా చెప్పడమేకాకుండా, చెప్పిన విషయాలకు ప్రమాణకాలైన శ్లోకాలు కూడా ఇవ్వబడినవి సులభంగా అద్వైతమతాన్ని గురించి తెలుసుకొనగోరే వారికి ఈ గ్రంథం చాలా ఉపయోగకరమైనది

దీనికి పండిత శివచరణం గారి చక్కని ఉపోద్ఘాతమూ, శ్రీ రామకృష్ణానందస్వామివారి 'ఆత్మప్రసాదము' రచయిత కూర్చిన వినయపూర్వకమైన విజ్ఞప్తి, మెరుగులు కూర్చుతున్నాయి

రచయిత దీనిని తమగురుపాదులు శ్రీ రామకృష్ణానందస్వామివారికే కృతియివ్వడం ఎంతో ఉచితంగా ఉన్నది.

—అంగీరస

ఏకపద్యోపాఖ్యానము

రచయిత బోయి భీమన్న వెల రు 2—00. పేజీలు— 91 ప్రతులకు సులేఖానికేతన్, ఇంద్రం ప్రటిల్‌కాలనీ, హైదరాబాదు

ఇది పూర్తిగా వ్యంగ్యరచన

ఈ పుస్తకం ఏ కారణంగా రాయవలసివచ్చిందో అవతారికలో భీమన్నగారు రాశారు ఇంగ్లీషుపదాలు కూడా రాశారు— వాక్యాల్లో ఇమిడేటట్టుగా. ఈ పుస్తకం సామాన్యులు— అంటే కథలు కాలక్షేపానికి చదివేవాళ్లు— చదివి ఆనందించడం కష్టమే

"పాత శబ్దం ఎప్పుడూ పాచికంపు కొడుతూనే వుంటుంది" చక్కగా అన్నారు మహాకావ్య స్వరూపాన్ని, పాండిత్యాన్ని వ్యంగ్యంగాను అక్కడక్కడ వున్నది వున్నట్లుగాను చర్చించారు తెలుగు సామెతలు అక్కడక్కడ వెదజల్లారు.

క్లుప్తంగా ఈ ఒక్క పద్యంలోను మొత్తం సృష్టినే ఇమిడ్చి అనేకవిధాలుగా వ్యాఖ్యానంచేసి చూపుతున్నారు.

కాస్త సంస్కృత జ్ఞానం వుంటే పుస్తకం చదివి ఆనందించవచ్చు

అచ్చుతప్పులు జాస్తిగా వున్నవి. ఆ విషయాన్ని గురించి గూడా— హంసపాదమీద రెండు పేజీలు రాశారు

పుస్తకం "గెటప్పు" బాగుంది

—సాధారణ

గణపతి రూపకల్పన

విద్వాన్ శ్రీ చింతలపాటి వీరభద్రరావు 48 పేజీలు రు. 1. ప్రతులకు ఇతిహాస తరంగిణి గ్రంథమాల, కదిరి, అనంతపురంజిల్లా

శుభాశుభ కార్యాలన్నింటిలో మనం ఆరాధించే ఆదిదేవుడు గణపతి ఈ గాణాపత్యం అమెరికా, మంగోలియా, బాలీ, జపాన్ మొదలైన ఖండాంతరాలలోకూడా, అనాదిగా అంటే కొలంబస్ అమెరికాను కనిపెట్టడానికి ఎంతోపూర్వంనించీ స్థిరపడి వున్నట్లు అనేక ప్రమాణాలతో రుజువు చేశారు రచయిత. అంతేకాదు, ముఖ్యంగా—ఈ గణేశుడి రూపకల్పన: కంఠంవరకూ నర శరీరం, ఏనుగుతల, ఏకదంతం, లంబోదరం, మూషికవాహనం, సిద్ధి—బుద్ధి అనే భార్యలు— ఈ మొదలైన హంశాల్లో గల అంతర్యాలను పౌరాణికంగా, వైదికంగా, ఆధ్యాత్మికంగా, ఇతిహాసాలతో సహా వివరించారు.

మహానగరంలో స్త్రీ

రచన శ్రీమతి లత, 144 పేజీలు రు 2 ప్రచురణ: ఎం. శేషాచలం అండ్ కంపెనీ, మద్రాసు, మచిలీపట్నం, సికింద్రాబాదు

ఈ నవలకు 'త్రివేణి' పేరెట్టివుంటే బాగుండేది కారణం?— ఇందులో మూడు కొప్పులు కలిసి విడిపోయి మళ్లీ ఏకమవుతాయి సావిత్రి, చింతామణి, విపుల— ఈ ముగ్గురిమీద నడిచింది కథ. 'ఈ త్రివేణి' ముక్కాలిపీట తప్ప మరి నాలుగో కాలూ, సారుగూ లేదన్న సంగతి అలా ఉండగా— నాలుగో కాలు రంగంలో ప్రవేశిస్తే కథ ఎలా అడ్డం తిరుగుతుందో చక్కగా చిత్రించారు రచయిత్రి అటు రచయిత్రులను, ఇటు సినీకథాకారులనూ తలొక దులుపూ దులిపి దుళ్లగొట్టారు.

నేడు విరివిగా వెలువడుతున్న సెక్సు సాహిత్యం అలవాటు పడ్డవారికి కూడా ఈ నవల బాగా నచ్చుతుంది అటువంటి సంభాషణలూ సన్నివేశాలూ ఇందులో కోకొల్లలు ఈ ధోరణి చూచి ఇది సెక్సు పుస్తకం అనుకుంటే పొరపాటే ముఖ్యంగా సినిమా కథావస్తువు గల నవలకు ఇటువంటి వాతావరణం ఎంతయినా అగత్యం అవాలి.

—శివకుమారి

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

...తాలని నిర్ణయిస్తుంది పోటీలో పాల్గొనేవారందరూ ఆ నిర్ణయానికి బద్ధులై ఉండాలి ● ఈ సందర్భంగా ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు ● 1969 లో విడుదలైన తెలుగు చిత్రాలననుసరించి పోటీదారులు బాలట్ పత్రాలని సిరాతో రాసి నింపాలి (చిత్రాల జాబితాని 16-1-70 సంచికలో వేశాము) ● పోటీ ఫలితాలు 'ఆంధ్రసచిత్రవారపత్రిక ఉగాది ప్రత్యేకసంచిక'లో ప్రకటింపబడతాయి. ● బాలట్ పత్రాలను 'ఆంధ్రసచిత్రవారపత్రిక- సింథాల్ పోటీ', కేరాఫ్ ఆంధ్రసచిత్రవారపత్రిక, 7 తంబుచెట్టి వీధి, మద్రాసు-1కి పంపాలి. కవరు మీద "ఆంధ్రసచిత్రవారపత్రిక - సింథాల్ పోటీ" అని స్పష్టంగా రాయాలి

<u>గమనిక</u> : ఈ పోటీకి మావద్ద సరైన సమాధానం అనేది ఏదీ లేదు. పోటీదారులు బాలట్ పత్రాలలో యిచ్చిన ప్రాముఖ్యతనుబట్టి సరైన సమాధానాన్ని తయారుచేయడం జరుగుతుంది.

బాలట్ పత్రం

ఉత్తమ చిత్రం	ఉత్తమ దర్శకుడు	ఉత్తమ నటుడు	ఉత్తమ నటి

ఉత్తమ సహాయనటుడు	ఉత్తమ సహాయనటి	ఉత్తమ హాస్యనటుడు	ఉత్తమ సంగీతదర్శకుడు

ఆంధ్రసచిత్రవారపత్రిక అంటే నాకు ఎందుకు యిష్టం (6 మాటలకు మించకుండా) - - - - - - - - - -

- -

సింథాల్ సబ్బు అంటే నాకు ఎందుకు యిష్టం (6 మాటలకు మించకుండా) - - - - - - - - - -

- -

మీ నిబంధనలన్నింటికీ నేను బద్ధుడను/బద్ధురాలను పోటీదారుని సంతకం - - - - - - - - - -

పోటీదారుని పూర్తి పేరు -

పూర్తి చిరునామా -

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.